# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

OFFICIAL REPORT

శనివారం, డిసెంబర్ 3, 2011

13 వ శా. స. VIII సమావేశం, వాల్యూం -- V I I నంబరు -- 3

శక సంవత్సరం – 1933, అగ్రహాయణ్ –12

## SATURDAY, THE 3rd DECEMBER, 2011

**13 L.A. VIII SESSION, VOL— VII No. - 3**

**12 - Agrahayan , 1933 - S.E.**

#

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సూరజ్ బహదూర్<br>శ్రీ కె. రాజ్ కుమార్ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎస్. రామ నరసింహం |

------------

ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**

**(8వ సమావేశం : మూడవ రోజు)**

**శనివారం, డిసెంబర్ 3, 2011**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )**

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానముల అనుమతి గురించి

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానముల అనుమతి గురించి (కొనసాగింపు)

4. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధం-1)

5. సభలో ఉంచిన పత్రాలు

6. ప్రభుత్వ తీర్మానాలు

7. ప్రకటన

2011-2012 ప్రభుత్వ పద్దుల సమితి మరియు ప్రభుత్వ అంచనాల సమితుల ఎన్నికల గురించి

8. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానముల అనుమతి గురించి (కొనసాగింపు)

9. సంతాప తీర్మానాలు

10. ప్రకటన

ప్రభుత్వ బిల్లుల గురించి

11. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానముల అనుమతి గురించి (కొనసాగింపు)

12. ప్రకటన

గౌ. శాసన సభ్యులు శ్రీ అక్బరుద్దీన్ ఒవైసి పై జరిగిన దాడిని ఖండిస్తూ

13. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానముల అనుమతి గురించి (కొనసాగింపు)

14. మంత్రి వర్గంపై అవిశ్వాస తీర్మానంపై చర్చకు ఆమోదం గురించి

15. లఘుచర్చ

అనావృష్టి పరిస్థితి, రైతుల సమస్యలపై

16. ప్రభుత్వ బిల్లులు

1. 2011, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) బిల్లు

(2011, సం.పు ఎల్.ఎ. బిల్లు నెం.6 )

2. 2011, ఆంధ్రప్రదేశ్ భూమి హక్కులు, పట్టాదార్ పాసు పుస్తకాల (సవరణ) బిల్లు

(2011, సం.పు ఎల్.ఎ. బిల్లు నెం.5 )

3. 2011, ఆంధ్రప్రదేశ్ భూమి లైసెన్సు పొందిన వ్యవసాయదారుల బిల్లు

(2011, సం.పు ఎల్.ఎ. బిల్లు నెం.7)

4. 2011, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు

(2011, సం.పు ఎల్.ఎ. బిల్లు నెం.9)

5. 2011, ఆంధ్రప్రదేశ్ అద్దె నియంత్రణ బిల్లు

(2011, సం.పు ఎల్.ఎ. బిల్లు నెం.17)

6. 2011, ఆంధ్రప్రదేశ్ (తెలంగాణాప్రాంత) ఇనాముల రద్దు (సవరణ) బిల్లు

(2011, సం.పు ఎల్.ఎ. బిల్లు నెం.8)

7. 2011, ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు

(2011, సం.పు ఎల్.ఎ. బిల్లు నెం.15)

8. 2011, ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ల గుమస్తాల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు

(2011, సం.పు ఎల్.ఎ. బిల్లు నెం.16)

9. 2011, ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ (సవరణ) బిల్లు

(ఆమోదించబడినవి)

--------

ఉ.9.00

అంధ్రప్రదేశ్ శాసనసభ

శనివారం, డిసెంబర్ 3, 2011

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానముల అనుమతి గురించి

SRI P. ASHOK GAJAPATHI RAJU(Vizianagaram): Good Morning, Sir.

MR. SPEAKER: Good morning.

I am in receipt of adjournment motions.

1. The Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Garu and others regarding the law and order situation in the Twin Cities in the context of attacks on minority youth is disallowed.

2.The Adjournment Motion given notice of by Sri G. Mallesh garu and others regarding the need to discuss issues like drought etc ., is disallowed.

3.The Adjournment Motion given notice of by Sri E. Lakshminarayana garu regarding the need to adopt a resolution on Telangana is disallowed.

4. .The Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy garu regarding the need to purchase discoloured paddy at minimum support price is disallowed.

All the adjournment motions are disallowed. The Hon'ble Members can take up them in a different form. Now, we move to Question Hour.

Question No. 4410.

శ్రీ ఇ. రాజేందర్ (హుజూరాబాద్) (మైక్ లేకుండా) : సార్, మూడు రోజులుగా అడుగుతున్నాము. మా బాధ పట్టించుకోరా?

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన శాసన సభ్యులు తమ తమ సీట్లలో నిలబడి "అవిశ్వాస తీర్మానం అనుమతించాలి" అన్న ప్లకార్డులను ప్రదర్శించారు)

మిస్టర్ స్పీకర్ : అవునండీ. అవిశ్వాస తీర్మానం గురించి నేను స్పష్టంగా చెప్పాను. I am in receipt of your notice of no confidence motion. I will follow the rules of procedure.

There are well established practices which we have to follow. I will take it up. I will take it up. Please co-operate.

(Interruptions)

MR. SPEAKER: Please co-operate. We have already lost two valuable days. Please co-operate.

SRI K. TARAKA RAMA RAO (Sirisilla): Sir, give us a chance to take up the discussion.

మిస్టర్ స్పీకర్ : దయచేసి రైతుల సమస్యల పైన, కరవు పైన మనం చర్చించుకుంటే బాగుంటుంది.

శ్రీ కె. తారక రామారావు : కరవు పైన చర్చలు కాదు చర్యలు కోరుకుంటున్నారు.

(టి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన శాసన సభ్యులు "WE DEMAND TELANGANA STATE", "తెలంగాణాపై అసెంబ్లీ తీర్మానం ప్రవేశపెట్టాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ పోడియం వద్దకు వచ్చారు) (Some of the Hon'ble Members belonging to TDP were displaying the placards of ' We want to take up No Confidence Motion' in the Well of the House.)

MR. SPEAKER: Please co-operate. I do not understand as to why you are displaying the placards of no confidence motion. I will follow the procedure. Please resume your seats.

(Interruptions)

I have received your adjournment motions and I have disallowed them. I have acknowledged your feelings also. Please co-operate. Please co-operate. I request the Members to please co-operate.

(Interruptions)

అవిశ్వాస తీర్మానం పై నేను స్పష్టంగా మీకు చెప్పాను. Please co-operate. I request the Members to please co-operate.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Sir, the law and order situation ..

MR. SPEAKER: Owaisi Saheb, I will look into it. I request the Hon'ble Members to please co-operate.

( పోడియం వద్దనే ఉన్న టి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన శాసన సభ్యులు "జై తెలంగాణా, "జై, జై తెలంగాణా" అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు )

## నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

### కౌలు రైతులకు పంటరుణాలు

ప్రశ్న నెం.11 (4410)

Sarvasri D. Venkata Bala Vardhana Rao (Gannavaram), R. Prakash Reddy (Nasampet), S. Venkata Veeraiah(Sathupalli), V. Chander Rao (Kodada), K Sreedhar (Vardhannapet), J. Ranga Reddy (Miryalaguda) - Will the Deputy Chief Minister be pleased to state:

a) the district-wise details of tenant farmers registered during the current year in the State,
b) the district-wise details of cards issued and amount of crop loans distributed to tenant farmers in Kharif season, 2011; and
c) the steps taken by the Government to protect the interests of the said farmers?

DEPUTY CHIEF MINISTER (C. DAMODAR RAJA NARASIMHA):

a) & b):The district-wise details of tenant farmers registered during the current year and cards issued and amount of crop loans disbursed to tenant farmers in Kharif season, 2011 in the State are placed on the Table of the House in the form of Annexure.
C) Crop Insurance and input subsidy being paid to LEC card holders in situations of Natural Calamities.

- Pavala Vaddi is also available on par with other farmers.
- Interest free loans during Rabi 2011-12 will be provided to the LEC card holders.
- All the left over LEC holders will be sponsored for crop loans during Rabi 2011-12 season.

Statement showing the district-wise details of Tenant Farmers registered, Cards issued and amount of crop loans distributed to Tenant Farmers in Kharif Season 2011.

| S. No. | Name of the District | No. of Tenant Farmers Registered. | No. of cards issued | No. of LEC holders Sanctioned loans | Amount Sanctioned (Rs. in crores) |
|---|---|---|---|---|---|
| 1. | Srikakulam | 2392 | 2392 | 102 | 0.20 |
| 2. | Vizianagaram | 23623 | 23623 | 377 | 0.47 |
| 3. | Visakhapatnam | 15991 | 15991 | 2412 | 3.65 |
| 4. | East Godavari | 66791 | 66791 | 4874 | 12.05 |
| 5. | West Godavari | 85809 | 85809 | 42034 | 100.02 |
| 6. | Krishna | 65713 | 55997 | 6992 | 17.03 |
| 7. | Guntur | 40470 | 40470 | 22926 | 50.90 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 8. | Prakasam | 14381 | 14381 | 421 | 1.83 |
| 9. | Nellore | 30300 | 30300 | 2050 | 5.90 |
| 10. | Chittoor | 14400 | 14400 | 6552 | 8.10 |
| 11. | Kadapa | 9905 | 9905 | 2671 | 4.44 |
| 12. | Ananthapur | 5037 | 5037 | 518 | 1.52 |
| 13. | Kurnool | 48701 | 48701 | 22325 | 34.99 |
| 14. | Mahabubnagar | 25097 | 25097 | 912 | 1.95 |
| 15. | Medak | 6383 | 6383 | 1185 | 2.74 |
| 16. | Nizamabad | 8543 | 8543 | 518 | 2.53 |
| 17. | Adilbad | 6029 | 6029 | 241 | 0.31 |
| 18. | Karimnagar | 15857 | 15857 | 2166 | 5.23 |
| 19. | Waragal | 30801 | 30801 | 336 | 0.61 |
| 20. | Khammam | 31974 | 31974 | 8005 | 13.83 |
| 21. | Nalgonda | 31456 | 31365 | 1827 | 0.40 |
| 22. | Ranga Reddy | 6301 | 6301 | 689 | 1.50 |
| | Total: | 585954 | 576147 | 130133 | 270.20 |

---

(Interruptions)

మిస్టర్ స్పీకర్ : రైతుల సమస్యల పైన ఈ ప్రశ్న మీ సభ్యుడిదే. దయచేసి సహకరించండి. Please co-operate.

(INTERRUPTIONS)

Please co-operate. Please co-operate.

(INTERRUPTIONS FROM TDP MEMBERS)

I am unable to understand. మీ అవిశ్వాస తీర్మానం పై ఆల్‌రెడీ మీకు సమాధానం చెప్పాను కదా. Why are you protesting? అవిశ్వాస తీర్మానం గురించి ఆల్‌రెడీ సమాధానం చెప్పాను. మీరు దేనికోసం ప్రొటెస్ట్ చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు.

(INTERRUPTIONS)

It is very unfortunate. రైతుల సమస్యల పైన, కరవు పైన చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందండీ. మీరు సహకరించండి. This is not correct.

(Continued interruptions)

The House is adjourned for fifteen minutes.

(The House then adjourned at 9.06 AM)

ఉ.10.00

**(THE HOUSE RE-ASSEMBLED AT 10-08 AM)**
**(HON'BLE SPEAKER IN THE CHAIR)**

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానముల అనుమతి గురించి (కొనసాగింపు)

("తెలంగాణపై అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి", "తెలంగాణపై కాంగ్రెస్, టిడిపి సభ్యులు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి" అని తెరాస సభ్యులు స్పీకర్ పోడియంను చుట్టుముట్టి నినాదాలు చేయసాగారు)

(ఏఐఎంఐఎం సభ్యులు పోడియంను చుట్టుముట్టారు)

("జై తెలంగాణ, జై జై తెలంగాణ" అని తెరాస సభ్యులు నినాదాలు చేయసాగారు)

("అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టాలి", "అవిశ్వాస తీర్మానం అనుమతించాలి", "తెలంగాణ ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వంపై అవిశ్వాసానికి అనుమతించాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను చేబూని తమ తమ సీట్ల నుంచి ముందుకు వచ్చి తెలుగుదేశం సభ్యులు ప్రదర్శించసాగారు)

## నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధము –1)

MR. SPEAKER : All Questions deemed to have been answered.

## సభలో ఉంచిన పత్రాలు

A copy of the Report of the Committee on Rules, as required under Rule-271(1) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly.

MR. SPEAKER: All papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

1) A copy of the notification issued in GO MS No. 356, General Administration (GPM & AR) Department, dated 23-06-2011, as required under Section 29 (2) of the Right to Information Act, 2005.

2) A copy of the 34th Annual Report of the Andhra Pradesh State Seeds Development Corporation Limited for the year 2010-11, as required under Section 619-A (2) of the Companies Act, 1956.

3) A copy of the 23rd Annual Report of the Andhra Pradesh Technology Services Limited for the year 2008-2009, as required under Section 619-A (3) of the Companies Act, 1956.

4) A copy of the 39th annual Report of the Andhra Pradesh State Police Housing Corporation Limited for the year 2009-2010, as required under Section 619-A (3) of the Companies Act, 1956.

5) A copy of the 48th Annual Report of the Andhra Pradesh State Warehousing Corporation for the year 2005-2006, as required under Section 31 (11) of Warehousing Corporation Act, 1962.

6) A copy of the 47th annual Report of the Andhra Pradesh Industrial Development Corporation Limited for the year 2007-2008, as required under Section 619 (2) of the Companies Act, 1956.

## ప్రభుత్వ తీర్మానాలు

**All the Government Motions were deemed to have moved.**

**SRI N. KIRAN KUMR REDDY (LEADER OF THE HOUSE AND THE HON'BLE CHIEF MINISTER)**

1) "That the Members of this House do proceed to elect 15 Members from among its Members as Members of the Committee on Public Accounts for the year 2011-2012, in the manner required under Rule 250 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly."

2) "That the Members of this House do proceed to elect 15 Members from among its Members as Members of the Committee on Estimates for the year 2011-2012, in the manner required under Rule 252 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly."

3) "That the Members of this House do proceed to elect 15 Members from among its Members as Members of the Committee on Public Undertakings for the year 2011-2012, in the manner required under Rule 255 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly."

MR. SPEAKER: Now, I will announce the schedule for conducting elections.

## ప్రకటన

## 2011–2012 ప్రభుత్వ పద్దుల సమితి మరియు ప్రభుత్వ అంచనాల సమితుల ఎన్నికల గురించి

In accordance with the regulations made for conducting elections to the Committee on Public Accounts, Committee on Estimates and Committee on Public Undertakings for the year 2011-2012, according to the principle of proportional representation by means of single transferable vote, I fix the following programme.

| | | | |
|---|---|---|---|
| i) | Last date for filing of Nominations | … | Up to 5-00 PM on 3-12-2011 (Saturday) |
| ii) | Date of scrutiny of Nominations | … | At 11-00 AM on 4-12-2011 (Sunday) |
| iii) | Last date for withdrawal of Candidatures | … | Up to 5-00 PM on 4-12-2011 (Sunday) |
| iv) | Date on which a poll shall, if necessary, be held | … | Between : 9-00 AM and 4-00 PM 5-12-2011 (Monday) |

ఉ.**10.10**

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి (కొనసాగింపు)

(Interruptions)

MR.SPEAKER: Please sit down. I can only request all the Hon'ble Members to please co-operate. కరువుపైన, రైతు సమస్యలపైన మనం చర్చించుకోవాల్సిన ముఖ్యమైన అంశాలు చాలా వున్నాయండీ. దయచేసి మీరు చర్చల్లో పాల్గొనండి. Yes, Minister for Legislative Affairs.

(ఈ సందర్భంలో 'తెలంగాణా కాంగ్రెస్ మంత్రులారా... సహకరించండి', 'తెలంగాణాపై అసెంబ్లీలో తీర్మానాన్ని వెంటనే ప్రవేశపెట్టాలి', 'జై తెలంగాణా... జై జై తెలంగాణా' అంటూ తెలుగుదేశం మరియు టిఆర్ఎస్ పార్టీ సభ్యులు నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

శ్రీ డి. శ్రీధర్ బాబు (శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి): అధ్యక్షా, ఈ రోజు ప్రధానంగా రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న కరువు పరిస్థితులపైన చర్చించుకోవాలనే ఉద్దేశంతో వున్న తరుణంలో, నేను తెలుగుదేశం పార్టీకి సంబంధించిన గౌరవ సభ్యులను, టిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన గౌరవ సభ్యులందర్నీ కూడా కోరుతున్నాను.

ఈ ప్రధానమైన సమస్య చర్చకు రావాలని, వారిచ్చే మంచి ఆలోచనలు గాని, సజెషన్స్ గాని తీసుకుని ముందుకువెళ్లే తరుణంలో రైతులకు, రాష్ట్ర ప్రజలకు బాసటగా నిలబడాలనే ఉద్దేశంతోనే చర్చ జరగాలని కోరుకుంటున్నాము. అందుకు సహకరించమని కోరుతున్నాం. మీరు కూడా వారికి స్పష్టంగా చెప్పడం జరిగింది. రూల్స్ ప్రకారం అవిశ్వాస తీర్మానంపై ఒక నిర్ణయానికి వస్తామని మీరు చెప్పిన తరుణంలో, వారు సహకరించాల్సిన అవసరముంది, వారి పైన ఆ బాధ్యత వుంది.

ఈ రోజు రాష్ట్ర సమస్యలపైన, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన ప్రధానంగా చర్చించాల్సిన అవసరముంది. దాని విషయంలో వారందర్నీ సహకరించమని కోరుతున్నాను. గౌరవ ఎంఐఎం సభ్యులు కూడా వారిచ్చిన అంశంపై చర్చించుకోవడానికి కూడా మీరు అనుమతిస్తే, వారందరూ సహకరిస్తే చర్చకు కూడా తావిచ్చిన వారౌతారు గనుక అందర్నీ కూడా సహకరించమని కోరుతున్నాను. అవిశ్వాస తీర్మానం నోటీసు అందిందని మీరు చెప్పారు. దాని పైన రూల్స్ ప్రకారం నిర్ణయం తీసుకుంటామని మీరు తెలుగుదేశం పార్టీ వారికి చెప్పినప్పటికీ, అందుకు సహకరించాల్సిన బాధ్యత వారి పైన వుంది. మాక్కూడా అవిశ్వాస తీర్మానంపై చర్చ జరగాలని వుంది. దాని ప్రకారం ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అనేక కార్యక్రమాలు కూడా ప్రజలకు తెలియాల్సిన అవసరం వుందని భావించి, మా వరకు మేము ఆలోచన చేస్తున్న తరుణంలో అందరూ కూడా సహకరించాల్సిందిగా కోరుతున్నాం అధ్యక్షా.

(అప్పటికే సభాపతి గారి పోడియాన్ని చుట్టుముట్టిన తెలుగుదేశం, టీఆర్ఎస్, ఎంఐఎం పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కొనసాగింది.)

MR. SPEAKER: Now, it is very clear. We have to follow the rules and conventions of the House.

('తెలంగాణా మంత్రులూ.. స్పందించండి', అంటూ టిఆర్ఎస్ పార్టీ సభ్యులు, 'రైతుల కష్టాలకు కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వంపై వెంటనే అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి' అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు పదే పదే నినాదాలు చేస్తుడటంతో సభకు అంతరాయం)

Please co-operate. రైతుల సమస్యలపైన మాట్లాడటానికి వున్నటువంటి అవకాశాన్ని మనం ఉపయోగించుకోవాలి. It is not proper. Please co-operate. Please co-operate. రైతుల సమస్యను టేకప్ చేద్దాం.

(ఈ దశలో అప్పటికే గౌరవ సభాపతి స్థానం వద్ద నిలబడి వున్న టీఆర్ఎస్ పార్టీ సభ్యులు తమకు అవకాశమివ్వాలని గౌరవ సభాపతిని కోరసాగారు)

I can understand that. మీరు మాట్లాడండి. మీకు అవకాశం ఇచ్చినప్పుడు మీరు మాట్లాడండి. We can't violate our own rules. Please. మనకున్న రూల్స్, ప్రొసీజర్స్ మనం పాటించాలి. We must also follow the conventions. దయచేసి కో-ఆపరేట్ చేయండి.

(ఈ దశలో సభకు తీవ్ర అంతరాయం)

I request all the floor leaders to come to my Chambers for a meeting. Now, the House adjourned for half an hour.

**(The House then adjourned for half an hour at 10-14 AM)**

మ.12.30

(విరామం తర్వాత సభ తిరిగి మ.12.37 గంటలకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

(సభ ప్రారంభం కాగానే అప్పటికే పలువురు టీఆర్ఎస్ పక్షానికి చెందిన సభ్యులు స్పీకరు పోడియం వద్ద నిలబడి ఉన్నారు.)

## సంతాప తీర్మానాలు

MR.SPEAKER: Please take your seats. Let us take up Condolence Motions. Let me do this.

(INTERRUPTIONS)

Please co-operate. I will take up Condolence Motions. Please sit down. We will just take up Condolence Motions.

(ఈ సందర్భంలో స్పీకర్ పోడియం వద్ద నిలబడి ఉన్న టీఆర్ఎస్ పక్షానికి చెందిన సభ్యులు వారి వారి స్థానాలకు వెళ్లి కూర్చున్నారు.)

ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ వంగవీటి చలపతి రావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ వంగవీటి చలపతి రావు గారు 1989 నుంచి 1994 సంవత్సరాల కాలంలో కృష్ణాజిల్లా ఉయ్యూరు శాసనసభ నియోజక వర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక వర్గం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2011వ సంవత్సరం మే 12వ తేదిన మరణించారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ సతీష్ పాల్ రాజ్ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ సతీష్ పాల్ రాజ్ గారు 2004 నుంచి 2009 సంవత్సరాల కాలంలో గుంటూరు జిల్లా వేమూరు శాసన సభ నియోజక వర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక వర్గం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు ఖమ్మం జిల్లా భద్రాచలం ఏజన్సీ ప్రాంతంలో కూడా పాఠశాలలు కళాశాలలను స్థాపించి విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారు. వీరు 2011వ సంవత్సరం మే 23వ తేదిన మరణించారు.

మ.12.40

ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ తామర్భ చిట్టి నాయుడు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ చిట్టి నాయుడు గారు 1967 నుంచి 1972, 1972 నుంచి 1978 మరియు 1983 నుంచి 1984 సంవత్సర కాలంలో విశాఖపట్టణం జిల్లా పాడేరు శాసన సభ నియోజక వర్గం నుంచి ప్రాతినిధ్యం వహించారు. వీరు తన నియోజక వర్గం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2011 సంవత్సరం జూన్, 12వ తేదీన మరణించారు.

ఆంధ్రప్రదేశ్ శాసన సభ మరియు హైదరాబాదు శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఎ. గురువారెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ గురువా రెడ్డి గారు 1952 నుంచి 1954 సంవత్సర కాలంలో మెదక్ జిల్లా సిద్ధిపేట్ శాసన సభ నియోజక వర్గం నుంచి ప్రాతినిధ్యం వహించారు. 1940 వ దశకంలో జాతీయోద్యమం పట్ల ఆకర్షితులై వందేమాతరం ఉద్యమంలో కూడా ఆయన పాల్గొన్నారు. వీరు తన నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. 2011 సంవత్సరం జూన్ 13వ తేదీన మరణించారు.

ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ గంగినేని వెంకటేశ్వర రావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ వెంకటేశ్వర రావు గారు 1983 నుంచి 1984 మరియు 1985 నుంచి 1989 సంవత్సర కాలంలో గుంటూరు జిల్లా వినుకొండ శాసన సభ నియోజక వర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తన నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2011 సంవత్సరం జూన్ 30 వ తారీఖున మరణించారు.

ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కె. జయరాం గారి వృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ జయరాం గారు 1985 నుంచి 1989, 1994 నుంచి 1999 మరియు 1999 నుంచి 2003 సంవత్సరాల కాలంలో అనంతపురం జిల్లా సింగనమల శాసన సభ నియోజక వర్గం నుంచి ప్రాతినిధ్యం వహించారు. వీరు 1994 సంవత్సరంలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి మంత్రి వర్గంలో గృహ నిర్మాణ శాఖా మాత్యులుగా బాధ్యతలు నిర్వహించారు. వీరు తన నియోజక వర్గం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2011 సంవత్సరం జూలై 8 వ తారీఖున మరణించారు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కొద్ది సేపు మౌనం పాటిద్దాం.

(సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది)

మిస్టర్ స్పీకర్ః థ్యాంక్యూ. I have an announcement to make.

## ప్రకటన

## ప్రభుత్వ బిల్లుల గురించి

I am to announce to the House that the following Bills will be taken up by the Assembly in the evening sitting and the amendments to the Bills will be received upto 2.00 p.m. today.

1. The Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2011 (L.A.Bill No.6 of 2011).
2. The Andhra Pradesh Land Licensed Cultivators Bill, 2011 (L.A.Bill No.7 of 2011.)
3. The Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2011 ( L.A.Bill No.9 of 2011)
4. The Andhra Pradesh Rent Control Bill, 2011 (L.A.Bill No.17 of 2011)
5. The Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill,2011 (L.A.Bill No.5 of 2011)
6. The Andhra Pradesh (Telangana Area) Abolition of Inam (Amendment) Bill, 2011 (L.A.Bill No.8 of 2011)
7. The Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 2011 (L.A.Bill No.15 of 2011)
8. The Andhra Pradesh Advocates' Clerks Welfare Fund (Amendment) Bill, 2011 (L.A.Bill No.16 of 2011)

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానముల అనుమతి గురించి (కొనసాగింపు)

(టి.ఆర్.ఎస్ సభ్యులు "జై తెలంగాణ, జై జై తెలంగాణ" అనే నినాదాలు చేస్తూ పోడియం దగ్గరికి వచ్చారు)

MR.SPEAKER: Please co-operate. I will ask the Minister to respond. ప్రభుత్వం తరపు నుంచి మంత్రి గారు చెబుతారు. దయచేసి సహకరించండి. Please co-operate.

శ్రీ ధర్మాన ప్రసాదరావు (రోడ్లు, భవనాల శాఖ మంత్రి)ః అధ్యక్షా, శాసన సభ సమావేశాలు ప్రారంభమై ఇవ్వాల్టికి మూడవ రోజు. ప్రత్యేకంగా రాష్ట్రం నుంచి అన్ని పార్టీలకు చెందిన సభ్యులు వారి వారి ప్రాంతాలలో నెలకొన్న పరిస్థితులను శాసన సభలో చర్చించడం ద్వారా ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకురావచ్చు. వాటికి కొన్ని పరిష్కారాలను ఇక్కడ కనుక్కుందాం. మీ మీ ప్రాంతాలలోని సమస్యల పరిష్కారానికి మంచి కబురు తెస్తామని చెప్పొచ్చిన వారందరూ ఇక్కడ ఉన్నారు. ఇప్పటికే ప్రభుత్వం 865 మండలాలను ప్రత్యేకమైన పరిస్థితులు ఉన్న మండలాలుగా ప్రకటించడం జరిగింది. అంటే 1075 మండలాలలో ఇటువంటి పరిస్థితులు నెలకొన్నాయి. బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో అన్ని పార్టీలు యునానిమస్‌గా కరవుపై చర్చించాలి, ప్రభుత్వానికి తగిన సూచనలు చేయాలని చాలా ఆవేదనగా చెప్పడం జరిగింది. ప్రభుత్వం కూడా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన సభ్యుల నుంచి వారి వారి ప్రాంతాలలో నెలకొన్న ప్రత్యేకమైన పరిస్థితులను తెలుసుకోవాలని కోరుకుంటున్నది. ఈ శాసన సభలో వారు చెప్పిన విషయాల మీద తగిన విధంగా ప్రభుత్వం స్పందించాలని చూస్తున్నది. ఎవరైనా సభను అడ్డుకుంటే వారి వారి ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి ఒక అవరోధం కల్గించిన వారుగానే ముద్ర పడతారే తప్ప మంచి పనిగా ప్రభుత్వం భావించడం లేదని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

టి.ఆర్.ఎస్ సభ్యులు ప్రత్యేకంగా ఒక తీర్మానం కావాలని నోటీసు ఇవ్వడం జరిగింది. నేను వారికి కూడా విజ్ఞప్తి చేసేదేమిటంటే ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో కూడా కరవు ప్రాంతాలు నెలకొని ఉన్నాయి. నోటిఫై చేసిన మండలాల సంఖ్య కూడా చాలా ఎక్కువగా ఉన్నాయి. నేను వారిని కోరేదేమిటంటే ఇక్కడ

తీర్మానం, ఇతరత్రా వ్యవహారాలు పెట్టుకున్నట్లైతే, ఈ విషయం మీద కేంద్ర నాయకత్వంతో ఇప్పటికే అనేక సార్లు చర్చించడం జరిగింది. దీన్ని గురించి అన్ని రాజకీయ పార్టీలను మరలా కన్‌సల్టేషన్ చేయాల్సిన అవసరమున్నదని కేంద్ర ప్రభుత్వం, కేంద్ర నాయకత్వం పదే పదే చెబుతున్నది. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో తీర్మానం అనే దాని గురించి అంత పట్టు పట్టకుంటే బాగుంటుందని, దాని కోసమని సభా సమాయాన్నంతా వృథా చేయడం కరెక్ట్ కాదని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉండే అంశం గురించి ఇక్కడ నిర్ణయం చేయాలని అడగడం వల్ల పెద్ద ప్రయోజనం ఉండదనేది నా అభిప్రాయం. తెలంగాణ అంశం కేంద్ర ప్రభుత్వం పరిధిలోనిదని టి.ఆర్.ఎస్ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం ఈ అంశం మీద ఒక కమిటీని వేస్తే దాని మీద నివేదిక కూడా ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత అన్ని రాజకీయ పార్టీలతో చర్చించడం కూడా జరిగింది. సంబంధిత ఇష్యూ మీద ఇంకా కన్‌సల్టేషన్ అవసరమని కేంద్ర నాయకత్వం చెబుతున్నది. ఈ నేపథ్యంలో శాసన సభా సమావేశాలు జరగకుండా నిలుపుదల చేసే పద్ధతిని ప్రజలు ఆమోదించరని నేను భావిస్తున్నాను. ఇక్కడ ఇతరత్రా నెలకొన్న పరిస్థితులను చర్చించడానికి మనకున్న కొద్ది సమయాన్ని వినియోగించుకొని మీ మీ ప్రాంతాలలోని ప్రజల ప్రయోజనం కోసం అన్ని రాజకీయ పార్టీలు పని చేయాల్సిన అవసరమున్నది. దయచేసి మీ ద్వారా టి.ఆర్.ఎస్ సభ్యులను, తెలుగు దేశం పార్టీ సభ్యులను, ఎం.ఐ.ఎమ్ సభ్యులను, ఇతర ఇండిపెండెంట్ సభ్యులను, ఇతర రాజకీయ పార్టీలకు చెందిన సభ్యులను విజ్ఞప్తి చేసేదేమిటంటే శాసన సభా సమావేశాలు మొదలై ఇవ్వాల్టికి మూడవ రోజు కనుక శాసన సభా సమావేశాలు ఈ రోజైనా సజావుగా జరగనిచ్చి శాసన సభ పట్ల గౌరవం పెంచే విధంగా చూడాలి. మనకున్న సమయాన్ని సద్వినియోగం చేసుకొని వివిధ ప్రాంతాలలోని పరిస్థితులను ప్రభుత్వానికి తెలియజేయడానికి ఇదొక అవకాశంగా వినియోగించి, తగిన చర్యలు తీసుకొనేలా ప్రభుత్వాన్ని కోరమని నేను ఈ సందర్భంగా కోరుతున్నాను.

(టి.డి.పి సభ్యులు "అవిశ్వాస తీర్మానం వెంటనే ప్రవేశపెట్టాలి" అనే నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు అదే తీసుకుంటున్నామండీ. ఆ అంశం మీదనే మనం ఇప్పుడు మాట్లాడుకుందాం. దయచేసి మీరు మీ స్థానాలకు వెళ్లండి. Please go back to your seats.

(టి.ఆర్.ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

SRI K.TARAKA RAMA RAO: We have been named by the Minister. Please give us a chance to respond.

MR.SPEAKER: As agreed in the Floor Leaders Meeting, this House will unanimously move a Statement on the attack on Mr.Akbaruddin Owaisi and then move on to No Confidence Motion.

(INTERRUPTIONS)

The Government has assured you and has explained its stand very categorically. Now, let us leave it at that. As agreed to in the Floor Leaders' Meeting, I will read a Statement on Mr.Owaisi. Then we will move on to No Confidence Motion. Now, please sit down.

(INTERRUPTIONS CONTINUED)

MR.SPEAKER: This House unanimously condemns in unequivocal terms the attack on Mr. Akbaruddin Owaisi….

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO AIMIM PARTY)

Let me first read a Statement on the attack on Mr.Akbaruddin Owaisi. Please co-operate.

SRI K.TARAKA RAMA RAO: Please give us a chance to respond.

(INTERRUPTIONS)

మిస్టర్ స్పీకర్ః కరవుపై మనం చర్చించుకుంటే రైతాంగానికి మనం అండగా నిలుస్తాం. దయచేసి మీరు సహకరించండి.

మ. 12.50

With all your cooperation, we have come this far. Now when the House is being restored to order, you must co-operate.

శ్రీ కె.తారక రామారావు : (మైక్ లేకుండా) నిరసన చెప్పుకోవడానికి కూడా అవకాశం ఇవ్వకుంటే ఎట్లా?

(తెలంగాణ రాష్ట్ర సమితి సభాపక్ష నేత శ్రీ ఈటల రాజేందర్ గారు మరియు సభ్యులు, సర్వ శ్రీ కావేటి సమ్మయ్య, కె.తారక రామారావు, నల్లాల ఓదేలు, కె.ఈశ్వర్, ఇ. రవిందర్ రెడ్డి, డి. వినయ భాస్కర్ మరియు సోమారపు సత్యనారాయణ తదితరులు, తెలంగాణ అంశంపై ఇచ్చిన అవిశ్వాస తీర్మానం నోటీస్‌ను చర్చకు తీసుకోనందుకు నిరసనగా సభ నుండి వాకౌట్ చేస్తున్నట్టు నినాదాలు చేస్తు బయటకు వెళ్లారు).

MR.SPEAKER: Please leave it at that. I will just read a Statement on Mr.Akbaruddin Owaisi and then let us take up the Business.

## ప్రకటన

## గౌ. శాసన సభ్యులు శ్రీ అక్బరుద్దీన్ ఒవైసి పై జరిగిన దాడిని ఖండిస్తూ

This House unanimously condemns in unequivocal terms the brutal and dastardly attack on our Hon'ble Member Sri Akbaruddin Owaisi. Ours is the largest Democracy in the world striving towards the goal of establishing a peaceful and egalitarian society. Violence is an enigma to the ethos and culture of this great country. Differences of any kind have to be sorted out in a democratic manner through discussions and debate. Recourse to violence of any kind needs to be condemned in most strongest of terms. Let us all wish him a very speedy recovery and hope to see him soon participate actively in the Debates of the House.

We sincerely wish and pray that Mr.Owaisi recovers quickly and joins us in part of debates in this House.

I have received two notices of Motion expressing 'No Confidence in the Council of Ministers. The first notice is from Sri Nara Chandrababu Naidu Garu and others and the second one is from Sri Etala Rajender Garu and others. I will now take up the notice given by Sri Nara Chandrababu Naidu and others. I request Sri Nara Chandrababu Naidu to move the motion to take leave.

SRI NARA CHANDRABABU NAIDU(Kuppam): Sir,

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO AIMIM PARTY)

جناب محمد معظم خان (Sri Mohd.Moazam Khan): اسپیکر صاحب! سب پارٹی والوں کو پانچ پانچ منٹ بولنے کی اجازت دیجئے۔

جناب اسپیکر صاحب (Mr.Speaker): آپ لوگ بیٹھئے۔ میں نے سارے ممبروں کی طرف سے آپ کو پڑھ کر سنا دیا ہے۔

MR.SPEAKER: The House unanimously expresses its opinion. We are all upset over the attack on Mr.Akbaruddin Owaisi and we wish and pray for his speedy recovery.

(INTERRUPTIONS CONTINUED)

Let us follow the procedures. You please be seated.

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి (కొనసాగింపు)

(మైక్ లేకుండా సభ్యులు శ్రీ జి.మల్లేష్ మాట్లాడేందుకు ప్రయత్నించారు).

మిస్టర్ స్పీకర్: మల్లేష్ గారు, దయచేసి కూర్చోండి.

శ్రీ జి. మల్లేష్ (బెల్లంపల్లి):(మైక్ లేకుండా) సార్, నాలుగున్నర కోట్ల మంది ప్రజలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కావాలని ఆందోళన చేస్తున్నారు కాబట్టి ఆ సమస్యను సభలో చర్చించనందుకు నిరసనగా నేను సభ నుండి వాకౌట్ చేస్తున్నాను. (సభ నుండి వాకవుట్ చేశారు).

MR.SPEAKER: I have expressed opinion on behalf of all the Members of the House. You please be seated. You must respect the sentiment. The sentiment of the House is equal.

SRI MOHD.VIRASAT RASOOL KHAN: Sir, our Floor Leader had been brutally attacked. What was his fault?

MR.SPEAKER: I have expressed the opinion of the entire House. Please sit down. The House unanimously condemns the attack. I have said it. Please sit down.

(INTERRUPTIONS)

We will leave it at that. Please sit down. Let us take up the 'No Confidence Motion'. Please understand. I cannot deviate now. Let me take the leave of the House.

(INTERRUPTIONS CONTINUED)

SRI MOHD.VIRASAT RASOOL KHAN (Nampally): Sir, today our Floor Leader has been attacked. Tomorrow I and you can also be attacked. Anyone can be attacked. Sir, the law and order situation in the city is becoming worst.

MR.SPEAKER: We have represented the feelings of the entire House. When the Chair says something, it reflects the feelings of the entire House.

SRI MOHD.VIRASAT RASOOL KHAN: Sir, let the Home Minister give a written statement.

MR.SPEAKER: On the Adjournment Motion, the Government has already agreed and they will give a written Statement.

శ్రీ ఇ.లక్ష్మీనారాయణ: (మైక్ లేకుండా) తెలంగాణ అంశంపై మాట్లాడే అవకాశం ఇవ్వనందుకు నిరసన వ్యక్తం చేస్తూ సభ నుండి వాకౌట్ చేస్తున్నాను. (సభ నుండి వాకవుట్ చేశారు).

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO AIMIM PARTY)

MR. SPEAKER: Yes. Minister for Legislative Affairs.

శ్రీ డి.శ్రీధర్‌బాబు: Hon'ble Speaker Sir, గౌరవ ఎం.ఐ.ఎం. పార్టీకి చెందిన సభ్యులు అడిగిన అంశంపై మీరు ఫ్లోర్ లీడర్స్ మీటింగ్‌లో కూడా చెప్పడం జరిగింది. ప్రత్యేకించి ఆ సంబంధించిన సమాచారం గానీ, ఏ పరిస్థితుల్లో జరిగింది అనే విషయంపై గానీ పూర్తి స్థాయిలో వివరణతో పాటు వారికి ప్రత్యేకంగా ఒక నివేదికను ఇవ్వడం జరుగుతుందని కూడా మీరు గౌరవ సభ్యులకు చెప్పడం జరిగింది. అందుకు వారు ఒప్పుకోవడం కూడా జరిగింది. Irrespective of the party ideology, we strongly condemn the act and the incident in the manner in which it has happened. I request all the MIM Party Members to please co-operate with the Chair so that the business of the House goes on. Now, I request Sri Nara Chandrababu Naidu to take leave of the House.

## మంత్రి వర్గంపై అవిశ్వాస తీర్మానంపై చర్చకు ఆమోదం గురించి

SRI NARA CHANDRABABU NAIDU: Mr.Speaker Sir, I move under Rule 75(1)(a) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly:

"That leave be granted to move the motion of No Confidence in the Council of Ministers."

MR.SPEAKER: Now I request all the Members who are in favour of leave to stand in their seats. We have to do a count. All those who are in favour of the leave, please rise in your seats.

(In response, the Members favouring the motion stood at their respective seats enabling the physical count. Then, a physical count was taken by the officers of Legislature Secretariat and after completion, the figure arrived at was informed to the Hon'ble Speaker by the Secretary, Legislature Secretariat.)

మ.1.00

MR.SPEAKER: I request the Members to please resume your seats. Please sit down. Please resume your seats.

(గౌరవ టి.ఆర్.ఎస్, బి.జె.పి. సభ్యులు, సభలోకి ప్రవేశించి తమ తమ స్థానాలలో నిలబడి ''మేము లేము కదా'' అని అన సాగారు )

శ్రీ పి. కేశవ్ ః సార్, బెల్ కొట్టాలి, ప్రొసీజర్ ప్రకారంగా చేయాలి. There is a procedure.

MR.SPEAKER: Not necessary for this . Not necessary when leave is being taken.

శ్రీ ఈటెల రాజేందర్ ః మేము లేము కదా?

MR.SPEAKER: I have mentioned about you.

(Interruptions).

Since 76 Members are in favour of grant in leave, which is more than 1/10th of the total strength of the House, leave is granted. The time and discussion and date of discussion will be fixed in consultation with the Business Advisory Committee immediately after the adjournment of this House.

( గౌరవ తెలుగుదేశం పార్టీ నుండి కొందరు శాసన సభ్యులు మొత్తం 79 మంది అని అనసాగారు )

MR. SPEAKER: Let us move with the short discussion on the drought situation and problems of farmers. Yes, Minister for Revenue.

శ్రీ ఈటెల రాజేందర్ ః మేము ఉన్నాము, మేము కూడా ఇచ్చి ఉన్నాము. మమ్ములను కూడా లెక్కలోకి తీసుకోవాలి.

MR.SPEAKER: Rajender Garu ,I have acknowledged your 'No Confidence Motion'. Please sit down. Now, Short discussion on the drought, Raghuveera Reddy Garu

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః నేను రాష్ట్రంలోని కరువు పరిస్థితిపై స్టేట్‌మెంట్‌ని ఇవ్వడం జరిగింది. చర్చ జరిగిన తరువాత నేను వివరిస్తాను.

MR.SPEAKER: Do you like to read the statement. Please read the statement.

శ్రీ జి. కిషన్ రెడ్డిః చెప్పకుండా ఎలా చేశారు?

శ్రీ ఈటెల రాజేందర్ ః మేము ఉన్నాము, మేము కూడా ఇంతకుముందే ఇచ్చి ఉన్నాము.

MR.SPEAKER: I have acknowledged your 'No Confidence Motion'. You were not in the seat at that time. Please sit down.

## లఘుచర్చ

## అనావృష్టి పరిస్థితి, రైతుల సమస్యలపై

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః అధ్యక్షా, ఈ సంవత్సరం రాష్ట్రంలో నైరుతీ రుతు పవనాల కాలంలో 15 శాతం వర్షపాతం తక్కువగా నమోదు అయింది. అయితే ఈశాన్య రుతుపవనాల కాలంలో 50 శాతం తక్కువగా వర్షపాతం నమోదయింది. మొత్తం మీద రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయి. జిల్లా కలెక్టర్ల నుండి ఇంతవరకూ వచ్చిన నివేదికల ప్రకారంగా, 865 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి ఉన్నాము.

( ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టికి చెందిన కొందరు గౌరవ శాసన సభ్యులు పోడియం వద్దకు చేరుకొని నో కాన్ఫిడెన్స్ మోషన్‌ని టేకప్ చేయమని కోర సాగారు )

నిన్ననే మరొక 11 మండలాలను గుర్తించాము. విజయనగరం జిల్లా నుండి 5 మండలాలను , నిజామాబాద్ జిల్లా నుండి 6 మండలాలను కూడా చేర్చడం జరుగుతుంది. కలెక్టర్ల నుండి కూడా నివేదిక వచ్చింది.

( పోడియం వద్ద ఉన్న సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః డిబేట్ ఎలా వస్తుంది. ఇప్పుడు బిఏసి సమావేశం జరిగిన తరువాత తెలుస్తుంది. మీ మీ సీట్లలోకి వెళ్లి కూర్చోండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః నిన్ననే రిపోర్ట్స్ వచ్చాయి. బహుశా ఈ రోజు లేకుంటే సోమవారానికి అవి కూడా కరువు మండలాలుగా డిక్లేర్ అవుతాయి. మొత్తం 870 మండలాలు.

( పోడియం వద్ద ఉన్న గౌరవ తెలుగు దేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలకు చేరుకున్నారు )

ఈ కరువు పరిస్థితులను పర్యవేక్షించడానికి అన్ని జిల్లాలలో స్పెషల్ ఆఫీసర్స్‌ని నియమించడం జరిగింది. స్పెషల్ ఆఫీసర్స్ అన్ని జిల్లాలకు వెళ్లి వచ్చారు. ప్రభుత్వానికి నివేదిక కూడా ఇచ్చారు. వారు మళ్లీ రాబోయే రోజులలో కూడా పర్యవేక్షిస్తారు. గతంలో కలెక్టర్లుగా పని చేసిన వారినే ఈ విధంగా నియమించడం జరిగింది.

ఎప్పటికప్పుడు భవిష్యత్తులో కూడా కరువు పరిస్థితులను పర్యవేక్షిస్తుంటారు. అన్ని జిల్లాల్లో కరువు కంట్రోల్ రూం (డ్రౌట్ కంట్రోల్ రూం)లను ప్రారంభించారు.

( అంతరాయం )

ముఖ్యమంత్రి గారి స్థాయిలో, నా స్థాయిలో అనేకసార్లు ఈ విషయంలో రెవ్యూ చేయడం జరిగింది. ఎప్పటికప్పుడు రెవ్యూ చేస్తున్నాము. సంబంధించిన శాఖలకు, అధికారులకు ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది. పంట బాగా నష్టపోయింది. ఎన్యుమరేషన్ బాగా జరుగుతోంది. 11 జిల్లాల్లో ఎన్యుమరేషన్ పూర్తి అయింది. ఏ రైతు నుండి ఏ పంట అనేది 11 జిల్లాల్లో పూర్తి అయింది. మరొక 11 జిల్లాల్లో ఈ మొదటి వారానికి పూర్తి చేయమని జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేస్తున్నాము.

మ.1.10

అధ్యక్షా, 'సకల జనుల సమ్మె' వల్ల ఇది ఆలస్యం జరిగింది. అధికారులు క్షేత్ర స్థాయిలోకి వెళ్లి ఎన్యుమరేషన్ చేయలేకపోయారు. 'Crop cutting experiment' కూడా కొంత ఆలస్యమవడంతో ఎన్యుమరేషన్‌ని త్వరితగతిన పూర్తి చేయలేకపోయిన విషయం గౌరవ సభ్యులకు కూడా తెలుసు. మొదటి వారంలోనే త్వరితగతిన పూర్తి చేయాలని మేము ఆదేశాలు ఇచ్చాం. First fortnight కల్లా ఈ మొత్తం మెమోరండాన్ని కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుంది. ఇప్పటి వరకు ఉన్న వివరాల ప్రకారం, దాదాపు 23 లక్షల హెక్టార్స్‌లో పంట నష్టపోయాం. Even it may go up. 24 వేల హెక్టార్స్‌లో హార్టీకల్చర్ క్రాప్‌కి సంబంధించిన పంట దెబ్బ తిన్నది. ప్రస్తుతం పశు సంవర్ధకానికి సంబంధించి ఇబ్బందైతే ఏమీ లేదు. కానీ, వచ్చే మే, జూన్ మాసాల్లో పశు గ్రాసానికి సంబంధించిన కొరత వచ్చే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. దీన్ని అధిగమించేందుకు ఆరు వేల మెట్రిక్ టన్నుల పశుగ్రాస విత్తనాలను (fodder seed) 75 శాతం సబ్సిడీతో ఇవ్వాలని నిర్ణయం తీసుకొన్నాం. ఇప్పటికే 2542 మెట్రిక్ టన్నుల పశుగ్రాస విత్తనాలను రైతులకు అందజేయడం జరిగింది. బావులు, బోర్లు తదితర చోట్ల, నీరు లభించే అవకాశం ఉన్న చోట, చెరువుల్లో మాయిశ్చర్ ఉన్న చోట కూడా గడ్డి పెంచడానికి అవకాశం ఉంది. కరువు రావడం వల్ల వలసలు జరగకుండా చూడ్డానికి, ఊళ్లల్లో ఉన్న కూలీలందరికి పనిని ఎక్కడ కావాలంటే అక్కడ కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఉన్నాం. కేంద్ర ప్రభుత్వం 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' ద్వారా ఇప్పటికే రూ.8200 కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఏడువేల కోట్ల రూపాయల విలువ గల వివిధ పనులకు 54.00 కోట్ల పనిదినాలు సరిపోతాయి. ఆ పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయి. కార్మికుల నిస్పృహను, వలసలను నివారించడానికి అన్ని చర్యలు తీసుకొంటున్నాం. ఈ దుర్భిక్ష పరిస్థితుల్లో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. ఇప్పటికే నీటిమట్టం నికరంగా 1.57 మీటర్లకు పడిపోయింది. రంగారెడ్డి, జిల్లాలో నీటిమట్టం 4.38 మీటర్లకు పడిపోయింది. ప్రకాశం, కరీంనగర్ తదితర జిల్లాల్లో భూగర్భ జలాలు పెద్దఎత్తున పడిపోతున్నాయి. ఈ నేపథ్యంలో త్రాగునీటి కోసం జిల్లాలకు దాదాపు రూ.51.42 కోట్ల మొత్తాన్ని విడుదల చేశాం. అందులో నేటికి దాదాపు రూ.14 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. నీటి రవాణా, మరమ్మతులు మొదలైన అత్యవసర అవసరాలను తీర్చడానికి జిల్లాల్లో సరిపడ నిధులు ఉన్నాయి. గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో డబ్బు ఇవ్వడం జరుగుతుంది.

త్రాగు నీటి సరఫరాకు సంబంధించి పట్టణ ప్రాంతాల్లో ఎక్కడైనా ఇబ్బంది ఉంటే, కంటింజెంట్ ప్లాన్ క్రింద నిధులు తెప్పించుకొని విడుదల చేయడం జరుగుతుంది. అనంతపూర్, చిత్తూరు జిల్లాల్లో కరవు పరిస్థితులను తమరు స్వయంగా చూశారు. ఈ శాసన సభలో చర్చల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సహాయం విషయమై సమీక్షించడానికి ప్రయత్నం జరుగుతోంది. 'రచ్చబండ' కార్యక్రమానికి రాష్ట్రంలో ఉన్న ఎమ్.ఎల్.ఏ.లు, ఎమ్.ఎల్.సి.లు, ఎం.పి.లు, మంత్రులు క్షేత్ర స్థాయిలోకి వెళ్లి జిల్లాల్లోని కూలీల పరిస్థితిని, త్రాగునీటి పరిస్థితిని, రైతుల, పంటల పరిస్థితిని, పశుగ్రాసానికి సంబంధించిన పరిస్థితులన చూశారు. రాబోయే మాసాలు మాత్రం చాలా క్లిష్టమైనవని తెలియజేస్తున్నాను. ఈ సభలో మనందరం నిర్మాణాత్మకమైన చర్చలు జరిపి, రాబోయే రోజుల్లో రైతులకి ధైర్యం ఇవ్వాలి. పంట వేసి నష్టపోయిన ప్రతి రైతుకి అటు ఇన్స్యూరెన్స్ ద్వారా గానీ, లేక బాగా పెంచినటువంటి ఇన్‌పుట్ సబ్సిడీ (ఎకరానికి రూ.2400 వరకు) ఇచ్చి విధంగా చర్యలు గైకొని, వారిని ఆదుకోడానికి ప్రభుత్వం ఓపెన్‌మైండ్‌తో ఉందని ఈ సందర్భంగా చెపుతున్నాను. మిగిలిన వివరాలన్నీ స్టేట్‌మెంట్ రూపంలో ఇచ్చాను. నేను గౌరవ సభ్యులను కోరేదేమంటే, మీరు క్షేత్ర స్థాయిలో చూసిన విషయాలు ప్రస్తావించి, ప్రభుత్వం నుండి మరింత సహాయం అందేవిధంగా నిర్మాణాత్మకమైన సూచనలు చేసినట్లైతే వాటిపై ప్రభుత్వం స్పందిస్తుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి): అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలోని రైతాంగం అత్యంత దయనీయమైన పరిస్థితుల్లో ఉంది. ప్రకృతి శాపం వల్ల, ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల, రైతులు దుర్భరమైన జీవితాన్ని గడిపే దుస్థితిలో ఉన్నారు. ఈ నోట్‌ని ప్రభుత్వం క్యాలస్ ఆటిట్యూడ్‌తో ఇచ్చినట్లుగా ఉంది. నిర్దిష్టమైన చర్యలు తీసుకొంటున్నట్లు ఎక్కడా చెప్పలేదు. న్యూస్ పేపర్స్ నుండి రిపోర్ట్ తీసుకొని వ్రాసి ఇచ్చినట్లుగా ఉంది. ప్రభుత్వం యంత్రాంగాన్ని జిల్లాలకు పంపి, వాస్తవాలను అర్థం చేసుకొని, వాటిని సభ ముందు పెడితే బాగుండేది. 865 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించినట్లు చెప్పారు. వీటిని కూడా విడతల వారీగా, దశల వారీగా ప్రకటించారు. మేము ఇక్కడ గౌరవ సభాపతి గారి పేరును ఇక్కడ ప్రసావించరాదని అనుకొన్నాం. కానీ, గౌరవ మంత్రి గారు మాట్లాడుతూ, స్పీకర్ గారు కూడా కరవు పరిస్థితులను చూశారని చెప్పారు. మీరు ఒక్కరే కరవు పరిస్థితులను చూశారు తప్ప, ప్రభుత్వంలో ఉన్న ఏ ఒక్కరూ కరవు పరిస్థితులను గమనించడానికి ఏ ఒక్క గ్రామానికీ రాలేదని చెపుతున్నాను. వాస్తవానికి మిమ్మల్ని ఈ వివాదంలోకి లాగరాదు. స్పీకర్ గారి పేరుని తీసుకురారాదని, వివాదాస్పదం చేయరాదని ఉంది. కానీ మంత్రి గారు మీ పేరుని ప్రస్తావించేలా నన్ను బలవంతం చేశారు.

MR.SPEAKER: Leave it at that.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి : మంచి చేసిన మీ పేరుని తీసుకోకపోతే నేను ఎందుకు సార్. మీరంటే నాకు ఎంతో గౌరవం ఉంది. రాష్ట్రంలో పూర్తి స్థాయిలో వ్యవసాయం నిమిత్తం పనిచేసే మంత్రే కరవు. విద్యుచ్ఛక్తి విషయంలో పూర్తి స్థాయిలో పనిచేసే మంత్రి కరువు. ఈ ప్రభుత్వంలో చేతలు కరువూ, ప్రజలకు సహాయ కార్యక్రమాలు కరవు. అందుకనే, ఈ చర్చ ఇక్కడ ప్రస్తావించడానికి కూడా ఇంత కష్టపడాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం చెప్పిన లెక్కలు ప్రకారం, 55 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని చెపుతున్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల, భూగర్భ జలాల వల్ల కొంత వరకు పంటలు ఎండి పోయిన మాట కొంతవరకు వాస్తవమే అయినా, నిర్ధాక్షిణ్యంగా విద్యుచ్ఛక్తి సరఫరాలో ప్రభుత్వం కోత విధించడం వల్లే, చేతికి వచ్చిన పంట ఎండిపోయింది. దీనికి ప్రభుత్వమే కారణమని తెలియజేస్తున్నాను. ఉద్దేశ్యపూర్వకంగానే ప్రభుత్వం నష్టం చేసిందనే అభిప్రాయం రైతాంగం మనుస్సుల్లో ఉంది. ఈ విషయాన్ని గ్రామాల్లో చర్చించుకొంటున్నారు.

(అంతరాయం)

ప్రాజెక్టుల నిండా నీరు ఉందని మంత్రులు జల పూజలు చేశారు. ప్రాజెక్టుల నిండా నీరున్నా రైతాంగానికి కరెంటు మాత్రం ఇవ్వలేకపోయారు. టెయిల్ ఎండ్ ప్రాంతాల్లోని పంటలు ఎండిపోయాయి. ఖమ్మం జిల్లాలోని డిప్యూటీ స్పీకర్ నియోజకవర్గంలోని ఒక మండలాన్ని నేను స్వయంగా వెళ్లి చూసి వచ్చాను. జిల్లాల్లోని వాస్తవ పరిస్థితులను పరిశీలించి, రైతాంగానికి ధైర్యం చెప్పమని ప్రతిపక్ష నాయకులుగా ఉన్న మా నాయకుడు, మమ్ములందర్ని జిల్లాలకు పంపించారు. కానీ, ప్రభుత్వంలో ఉన్న వారు ఆఫీసు గదులను దాటి బయటకు రాలేని దుస్థితి నేడు రాష్ట్రంలో ఉంది. ప్రతిపక్షనాయకులు మమ్మల్ని పంపించడమే కాకుండా వారు కూడా 'రైతు పోరుబాట' కార్యక్రమాన్ని నిర్వహించి ఒక్కో జిల్లాలో 15,20 కి.మీ.ల మేర రైతాంగం మధ్యన తిరిగి, వారికి ధైర్యం చెప్పే ప్రయత్నం చేశారు. ఈ ప్రభుత్వం కాగితంపైనే ఉందే కానీ చేతల్లో ఎక్కడా కనిపించడం లేదు.

మ.1.20

నేను ఇంతకు ముందే చెప్పాను సార్. రైతాంగానికి ఇవ్వాళ పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి రాని పరిస్థితులను మనం చూస్తున్నాంసార్. ఏనీ క్రాప్ సార్. ఏ క్రాప్ అయినా సరే సార్ టోటల్‌గా పోయింది సార్. వరి, ప్రత్తి, వేరు సెనగ, పసుపు, మొక్కజొన్న , ఏ పంటలు వేసినా కూడా సార్ పెట్టిన పెట్టుబడి చేతికి తిరిగి వచ్చే పరిస్థితులు లేవు సార్. ఇంతకు ముందున్న వ్యవసాయ పెట్టుబడులతో మనం కంపేర్ చేసినట్లైతే ప్రస్తుతం విపరీతంగా పెట్టుబడి వ్యయం పెరిగింది సార్. విత్తనం కొరకు లైన్లలో నిలబడాలి. ఫర్టిలైజర్ కొరకు పోలీస్ స్టేషన్ ముందు క్యూలో నిలబడాలి. ఫర్టిలైజర్ బ్లాక్‌లో కొనుక్కోవాలి. సర్కారు వారు కొడితే లాఠీ దెబ్బలు తిని రావలసిన పరిస్థితులు ఈ రాష్ట్రంలో వున్నాయి సార్. రైతాంగానికి ఎరువులు దొరకలేదు. రాష్ట్రంలో ఎరువుల కొరత వచ్చింది, సకాలంలో వర్షాలు కురవ లేదు. రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వుంది సార్. ఎక్కడా కూడా రైతులకు సహాయంచేసే వైఖరే ప్రభుత్వంలో లేదు సార్. ఏమైనా అంటే ఎప్పుడూ నివేదికలూ,నివేదికలూ,వీడియో కాన్ఫెరెన్సులూ, మీటింగులూ, ఈటింగులూ తప్ప,ప్రభుత్వం ఎక్కడా రైతులకు సహాయం చేసిన పరిస్థితులు లేవు సార్. రైతాంగం పట్ల నిర్దిష్టమైన చర్యలు తీసుకోవడం, సహాయ కార్యక్రమాలను చేపట్టడం అన్నది ఎక్కడా కూడా ఈ ప్రభుత్వం చేపట్టలేదు సార్.

( అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం )

సార్ నేను ఒప్పుకుంటున్నాను సార్. రాష్ట్రంలో కోట్లాది రూపాయలు చేతులు మారుతున్నాయి. నేను కాదనడం లేదు. కాని రైతాంగానికి ఏమందుతున్నాయని నేనడుగుతున్నాను సార్. దానిని పరిశీలించాలి కదండీ? ఇన్ పుట్ సబ్సిడీ, క్రాప్ ఇన్సూ్యరెన్స్ రైతులకు ఎంతవరకూ వచ్చిందో, తమరు ఏ మేరకు యిచ్చారో సభ ముందు వుంచండి సార్. 2008 సంవత్సరానికి యివ్వాల్సినవి యింకా బకాయిలున్నాయి సార్. 2009 సంవత్సరంలో కూడా రైతులకు యివ్వాల్సిన బకాయిలు యింకా వున్నాయి సార్. ఈ విషయాన్ని తమరు ఒకసారి పరిశీలించండి. క్రాప్ ఇన్సూ్యరెన్స్ టోటల్‌గా కొలాప్స్ అయింది సార్. దానిని గురించి అసలు పట్టించుకోవడం లేదు సార్. మానిటరింగ్ చేయడం లేదు.

మీరు ఎన్నికల ముందు రైతుల ఆత్మహత్యలకు సంబంధించి ఏం చెప్పారు సార్? మా ప్రభుత్వం వస్తే ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకోడు అన్నారు. అదేదో మీకు చెప్పి రైతు ఆత్మహత్య చేసుకుంటాడు అన్నట్లుగా. వాగ్దానం చేశారు సార్. ఈ రోజు మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎన్ని వందల మంది రైతులు చనిపోయారో చూడండి. దీనికి సంబంధించి మీరు ఒక నిర్దిష్టమైన ,స్థిరమైన చర్యలు తీసుకోలేదు.

మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతమంది ? ఎన్ని వేల మంది, వందల మంది రైతులు ఆత్మ హత్యలు చేసుకున్నారో సభ ముందు నివేదిక పెడతారా? లేక మమ్మల్ని పెట్టమంటారా అని అడుగుతున్నాను సార్. దేశంలో మన రాష్ట్రం ప్రక్కనున్న రాష్ట్రం మహారాష్ట్రలో రైతుల పరిస్థితి చాలా దయనీయంగా వుంది. దీన్ని గురించి పార్లమెంట్‌లో మహాను భావులు కళావతి అని ఒక పేరు చెప్పారండీ. ఆమె కుటుంబంలో రైతులు నలుగురు ఆత్మహత్యలు చేసుకున్నారండీ. ఈ రోజు రైతాంగం దిక్కుతోచని పరిస్థితిలోవుంది. దేశంలో రైతుల పరిస్థితి చాలా దయనీయంగా వుంది. ఈ ప్రభుత్వం రైతులకు సంబంధించి వారికి సహాయం చేయడానికి సంబంధించి నిర్దిష్టమైన చర్యలు తీసుకోక పోవడమే కారణమని నా భావన సార్.

ఇక మనం జిల్లాలను తీసుకున్నట్లైతే దాదాపు 12 జిల్లాలు పూర్తి కరువు మండలాలుగా ప్రకటించారు. మేం గ్రామీణ ప్రాంతాలలో కరువు మండలాలుగా ప్రకటించారంటే మేం రైతులకు చాలా సహాయం అందుతుంది అనుకున్నాం. కానీ మీరిచ్చిన నోట్ చూసినట్లైతే, అందులో డిసెంబర్ మొదటి పక్షంలో నివేదికలు వస్తాయట, వాటిని మీరు చదువుతారట, తర్వాత వాటిని తీసుకుని ఢిల్లీకి వెళతారట. ఈ మధ్య ఢిల్లీలో మీ పరపతి సరిగా లేనట్లుంది. ఎందుకంటే ఒక్కటంటే ఒక్క కార్యక్రమం కూడా మీకు ఢిల్లీ నుంచి వస్తున్నట్లు లేదు. ఉదాహరణ తీసుకుంటాను సార్.

( అధికార పక్షం నుంచి అంతరాయం)

సార్, వారికి అవకాశంయిచ్చినట్లైతే వారిని మాట్లాడమనండి. నేను తప్పకుండా కూర్చుంటాను. ఇంతకు ముందు కూడా నేను సహాయక చర్యలు జరగడం లేదని స్పెసిఫిక్‌గా చెప్పాను. రాష్ట్రంలో ఎక్స్‌టెన్షన్ యాక్టివిటీ ఒక్కటంటే ఒక్కటి ి కూడా ప్రభుత్వ పరంగా జరగడం లేదు సార్. ఎందుకంటే , భిన్నమైన కార్యక్రమాలకు డైవర్ట్ చేస్తున్నారు. జిల్లా యంత్రాంగాన్ని మీరు యిచ్చేటువంటి అస్పష్టమైన విధానాలూ, సూచనలతో నిర్వీర్యం చేస్తున్నారు. మమ్మల్ని అక్కడ ఏం జరుగుతోందని, ఏమి చేస్తారని రైతులు కూడా అడుగుతున్నారండీ. వారికి మేం ఏమీ చెప్పలేక పోతున్నాం. ఎందుకంటే నిర్దిష్టమైన విధానం లేకపోవడం మూలంగా యంత్రాంగం ఏమీ చేయలేక పోతోంది. మేం కూడా అడుగుతున్న వారికి నిర్దిష్టంగా ఏమీ చెప్పలేకపోతున్నాం. అందుకే ప్రభుత్వానికి ఒక కంటిన్‌జెన్సీ ప్లాన్ వుండాలి. త్రాగు నీటికి, పశు గ్రాసానికి , విత్తనాలు కోల్పోయిన వారికి ఒక ప్లాన్ వుండాలి. క్రాప్ హాలిడే ప్రకటించిన వారికి ఒక కార్యక్రమం వుండాలి.

ఇక్కడ ఇంట్రెస్టింగా వున్నదేమంటే, రైతులు క్రాప్ హాలిడే ప్రకటిస్తే, ఈ ప్రభుత్వం హాలిడేస్‌లో కూడా మేం పని చేస్తామని అంటున్నారు. ఆది వారం కూడా మేం శాసన సభ పెట్టుకుంటాం అన్నారు. వర్కింగ్ డేలలో ఈ ప్రభుత్వం ఏనాడు పని చేసిందని నేను ఈ సందర్భంగా అడుగుతున్నాను. పని దినాలలో పని చేసి వుంటే హాలిడేస్‌లో పనిచేయాల్సిన అవసరం లేదు కదా? ఇప్పుడు యిక్కడేదో గొప్పగా అద్భుతాలు జరిగిపోతాయని కాదు.

మిస్టర్ స్పీకర్ : యు అప్రిషియేట్.

శ్రీ రావుల చంద్ర శేఖర్ రెడ్డి : నేను డెఫినెట్‌గా ఎప్రిషియేట్ చేస్తాను . కనీసం స్పీకరుగా మీరు ఆది వారం నాడు పని చేయమని చెప్పినందుకు. పని దినాలలో పని చేయమని వారికి ఆదేశాలు యివ్వండి సార్. వర్కింగ్ డేస్‌లో ఇండ్లలో కూర్చుని హాలిడేస్‌లో పనిచేయడం ఏమిటి సార్? దురదృష్టమో అదృష్టమోగాని ఈ సారి మనం శాసన సభ సమావేశ పని దినాలను చూస్తే 1999 సంవత్సరం ఎన్నికల సంవత్సరంలో కూడా 39 రోజుల శాసన సభ జరిగింది కాని, యిప్పుడు మీరు స్పీకరుగా వున్న మీ నాయకత్వంలో ......... శాసన సభకు స్పీకరు నాయకత్వం వహిస్తారు. అది మీరు తెలుసుకోవాలి. అంటే శాసన సభ పెట్టడానికి కూడా ముందుకు రాని పరిస్థితి వుంది. నేను ఏం కోరుతున్నానంటే, మీరు ఒక్కటంటే నేను రెండంటాను. మళ్లా బాధపడతారు.

( అధికార పక్షం నుంచి అంతరాయం )

సార్, ఇక్కడ గవర్నమెంట్ ఆంధ్ర ప్రదేశ్ స్కేల్ ఆఫ్ అసిస్టెన్స్ ఏమిస్తుంది? గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్కేల్ ఆఫ్ అసిస్టెన్స్ ఏమిస్తుంది అన్న కంపేరిజన్ ప్రభుత్వ పరంగా ఇచ్చారు.

దీనిలో ప్యాడీ, గ్రౌండ్‌నట్, కాటన్, షుగర్‌కేన్, చిల్లీ, ఆనియన్, ఫ్లవర్స్, వెజిటబుల్స్, ఫ్లవర్స్, పప్పాయా, వాటర్ మిలన్ వంటి వాటికి హెక్టారుకి రూ. 6000 యిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. కాని కేంద్ర ప్రభుత్వం రూ. 2 వేలు యిస్తానని చెప్పింది. సార్, నేను అడుగుతున్నది మీకు యిందులో శాస్త్రీయత ఏదైనా వుందాని? మీరు యిస్తున్న విత్తనాల ధరలు ఒక్క సంవత్సరంలోనే రెట్టింపు అయిపోయాయి. అసలు కాంప్లెక్స్ ఎరువులు దొరికాయా? యూరియా దొరికిందా? ఏ రేటుకు అవి దొరికాయి? రైతులు ఏ ధరలకు కొన్నారు? మీరు కాలం చెల్లిన రేట్లు, విధానాలూ పెడుతూ ప్రజలను మభ్యపెడుతూ వుంటే, వారు రకరకాలుగా సమ్మెలు చేస్తున్నారు. నిజంగా రైతు సమ్మెచేసి పంటలు పండించకపోతే మనకు తిండిగింజలు వుంటాయాని నేను ప్రశ్నిస్తున్నాను? రైతులు పంటలు వేసుకోలేక క్రాప్ హాలిడే తీసుకున్నారు. రైతులను క్రాప్ హాలిడే వైపు నెట్టిన ప్రభుత్వమని ఈ ప్రభుత్వమని చరిత్రలో మిగిలి పోతుందని నేను తెలియజేస్తున్నాను.

మ.1.30

ఒక్కటంటే ఒక్క కార్యక్రమం కూడా జరగడం లేదు. ఈ దేశ ప్రధాన మంత్రి గారిని, యుపిఏ ఛైర్‌పర్సన్‌గా వున్న వ్యక్తిని ..... సార్, ఇటీవల ఈ దేశ వ్యవసాయ శాఖా మంత్రి గారి మీద దాడి జరగడం దురదృష్టకరం . మేము అందుకు బాధ పడుతున్నాం, ఖండిస్తున్నాం . దాడి జరగకూడదు. కానీ మనం కూడా ఆ పరిస్థితులను తెచ్చుకోకూడదు సార్. ఈ రోజు రైతాంగానికి అన్ని రకాలుగా ఇబ్బందులు రావడానికి కేంద్ర విధానాలు ఒక కారణమైతే, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం తోడు కావడం వల్లనే ఈ రోజు రైతులు వ్యవసాయం చేయడానికి భయపడిపోతున్నారు. నేను ఇంతకు ముందు కూడా ఒకసారి చెప్పాను. వ్యవసాయం అంటేనే వ్యయం చేయడం తప్ప సాయం దొరకని పరిస్థితి అని. ఈ రోజు వ్యవసాయ కుటుంబాలు ఇబ్బందుల్లో

ఉండడం వల్లే వ్యవసాయ భూముల విస్తీర్ణం తగ్గిపోతోంది, అగ్రికల్చరల్ ల్యాండ్ shrink అవుతోంది. వ్యవసాయ భూములను నిరర్ధకంగా వదలేసే పరిస్థితులను ఈ రోజు రాష్ట్రంలో చూస్తున్నాం . పెట్టిన పెట్టుబడులు తిరిగి రాక, తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించలేక... ఒకసారి జాతీయ స్థాయిలో చూస్తే – అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతు కుటుంబాలు 48.5 శాతమైతే, మన రాష్ట్రంలో 82 శాతం రైతు కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయనే విషయాన్ని నేను చెప్పడం కాదు, అధికారికంగా చెప్పిన గణాంకాలలోనే ఇది వుంది. రాష్ట్రానికి సంబంధించి అక్షర క్రమంలో మనం ముందున్నామని రకరకాల ఉపన్యాసాలు ఇచ్చాం . అప్పుల ఊబిలో రైతులు కూరుకుపోయారు. మీరు ఈ రోజు కౌలు రైతులకు కూడా అప్పులు ఇస్తామన్నారు. ఎంత మంది సన్న, చిన్నకారు, దళిత, గిరిజన కుటుంబాల రైతులను ఈ క్రెడిట్ నెట్ లోకి తీసుకొచ్చారో చెప్పమని మేము గతంలోనే అడిగాం . కానీ ప్రభుత్వం ఒక్కసారి కూడా చెప్పదు. టోటల్ బల్క్ ఎమౌంటు చెబుతున్నారు గానీ ఎంత మంది కొత్త రైతులను ఈ నెట్ లోకి తీసుకరాగలిగారో ప్రభుత్వం చెప్పలేక పోతోంది.

వ్యవసాయానికి సంబంధించి రాష్ట్రంలో లోపభూయిష్టమైన విధానాలు అవలంబిస్తున్నారని నేను ఇంతకు ముందే చెప్పాను. పంట నష్టపోయిన రైతుల పేర్లు రాసే కార్యక్రమాన్ని మీరు ఆదర్శ రైతులకు అప్పజెపితే ఎలా? వారేమి ఆదర్శ రైతులు? నేతి బీరకాయలో నెయ్యి ఉన్నట్లు గానే ఈ ఆదర్శ రైతుల్లో ఆదర్శం అంత ఉంటుంది. వీళ్లంతా కాంగ్రెస్ కార్యకర్తలే, నెలవారీ పే రోల్స్‌లో పెట్టుకోవడానికి పెట్టిన వ్యవస్థ ఇది, ప్రభుత్వం రైతుల నెత్తిన మీద శాపంగా మార్చింది ఈ ఆదర్శ రైతుల వ్యవస్థను. దాన్ని తక్షణమే రద్దు చేయవలసిన అవసరం వుంది. సార్, రఘువీరారెడ్డి గారంటే నాకు వ్యక్తిగతంగా ఎటువంటి ఇబ్బంది లేదు. ఆయన ఎప్పుడు మాట్లాడినా తెలుగుదేశం పార్టీని తిడతారు. ఆయనకు ఇటీవల ఒక యూనివర్శిటీ డాక్టరేటు బిరుదును ప్రదానం చేసింది. మామూలుగా డాక్టరంటే ప్రాణాలు పోసేవాడు, డాక్టరేటంటే రీసెర్చ్ చేసిన వాళ్లు లేదా నైపుణ్యం ఉన్న వాళ్లని అంటారు. ఈయనను చివరికి డాక్టర్ రఘువీరారెడ్డి గారని అంటారు. మనుష్యుల ప్రాణాలు తీసినందుకు ఈయనకు డాక్టరేటు వచ్చిందేమోనని రైతులు అనుకుంటున్నారు సార్. ఎంత మంది రైతులు రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకున్నారు సార్? ఈ డాక్టరేటు ఆయనకు సంబంధిత మంత్రి పదవి పోయిన తర్వాత, రోశయ్య గారు తమిళనాడు గవర్నర్‌గా పోయిన తర్వాత కోయంబత్తూరులో వచ్చింది. అప్పటి వరకు ఎవ్వరూ ఏమీ ఇవ్వలేదు.

MR.SPEAKER: Chandrasekhar Reddy garu, you are unnecessarily diverting and inviting an unnecessary interest. We must acknowledge that one of our Hon'ble Members has been given Doctorate. Leave it at that.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః సార్, నేను ఈ అంశాన్ని ఉద్దేశపూర్వకంగా ఆపాదించడానికి చెప్పడం లేదు. ఆయనను undermine చేయడానికి నేను చెప్పడం లేదు. రైతులు దిక్కు తోచక ఆత్మహత్యలు చేసుకుంటుంటే, లాఠీ దెబ్బలు తింటుంటే, ఈ రోజు రైతు కుటుంబాలు వీధిన పడుతుంటే, పుండు మీద కారం చల్లినట్లుగా మంత్రి గారికి డాక్టరేటు ఇస్తే రైతులు బాధ పడరా సార్? మాకు ఇలా చేసిన వ్యక్తికి డాక్టరేటు ఇవ్వడమేమిటి? ఇదేమి వ్యవస్థ అని రైతులు బాధ పడతారు సార్.

సార్, ఈ రోజు రైతులు క్రాప్ హాలిడే ప్రకటిస్తున్నారు. క్రాప్ హాలిడే ప్రకటించిన రైతుల దగ్గరకు ప్రభుత్వం పోవడం లేదు. అధికారులను పంపిస్తున్నారు. అగ్రికల్చర్ కమిషనర్‌ను అక్కడికి పంపిస్తారు. వాళ్ల

బాధలను చెబితే వాటిని పరిష్కారం చేయడానికి ఆమెకు నిర్దిష్టమైన సూచనలను ప్రభుత్వం నుంచి నీళ్లు ఇవ్వలేక పోయారు. క్రాప్ హాలిడే ప్రకటించిన రైతుల దగ్గరకు ప్రభుత్వం పోవాలి. ఓట్ల సమయంలో ఇంటింటికీ, గడప గడపనూ తొక్కాం మనం. ఈ రోజు రైతు కుటుంబాల వాళ్లు చనిపోతుంటే ఆ గడపలకు పోవడానికి మీకు మనసొప్పడం లేదా? ఆ రైతుల దగ్గరకు పోవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని అడుగుతున్నాను. క్రాప్ హాలిడే ప్రకటిస్తున్న రైతు కుటుంబాల దగ్గరకు ప్రభుత్వం నేరుగా పోవలసిన అవసరం వుంది. ప్రజాప్రతినిధులకు నిర్దిష్టమైన సూచనలు ఇచ్చి పంపించవలసిన అవసరం వుంది. రైతులలో మనోధైర్యం నింపడానికి – ఇదిగో, ప్రభుత్వం తరపున ఈ విధంగా నిర్దిష్టమైన చర్యలు తీసుకున్నామని చెప్పడానికి మీదగ్గర ఏమైనా వుందా? Contingency plan will be settled at a later stage... ఏమిటి సార్ ఈ పదజాలం? Contingency plan అన్నది అంతా అయిపోయిన తర్వాత కాదు, ముందే ఊహించి చేసుకోవలసిన దాన్ని కంటిన్‌జెన్సీ అంటారు నాకున్న ఇంగ్లీష్ పరిజ్ఞానం ప్రకారం. దురదృష్టమేమంటే చనిపోయిన తర్వాత పోస్ట్‌మార్టంకు పోలీసోళ్లు వచ్చినట్లుంది ఈ ప్రభుత్వ వ్యవస్థ. ముందు ప్రివెన్షన్ చేయాలి, వారికి మనోధైర్యం నింపాలి. ఒకవేళ పంట వేసుకోలేకపోతే, రైతులు ఏ కారణాల చేత పంట వేసుకోలేక పోయారో తెలుసుకోవడానికి మీకు ఒక నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళిక వుందా? మోహన్ కందా కమిటీని మీరు ఏర్పాటు చేశారు, ఆయన ఇచ్చిన సూచనల్లో ఎన్ని ఆమోదించారు? దాని కంటె మీరు ఎన్నో కమిటీలు వేశారు మీరు . మేము ప్రభుత్వంలో ఉన్నపుడు ఏవో ఘోరాలు జరిగిపోయాయని రామచెన్నారెడ్డి కమిషన్‌ను వేశారు. జయతీ ఘోష్ కమిషన్ వేశారు. ఢిల్లీలో స్వామినాథన్ కమిటీ తన రిపోర్టు నిచ్చింది. హర్యానా ముఖ్యమంత్రి హుడా కమిటీ రిపోర్టు కూడా వచ్చింది. ఆయన మీ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి. ఎన్ని రిపోర్టులు కావాలి మీకు? రిపోర్టుల మీద రిపోర్టులు, వాటిని స్టడీ చేయడానికి ఒక కమిటీ. ఆ కమిటీ రిపోర్టును స్టడీ చేయడానికి మరొక కమిటీ. రిపోర్టులతో కాలయాపన చేయడం భావ్యం కాదు, మంచి పద్ధతి కాదు సార్. మేము ప్రభుత్వాన్ని నిర్ధిష్టంగా కోరుతున్నాం, మీరు క్రాప్ హాలిడే కు సంబంధించి ఏమి చేయబోతున్నారు? ఆ రైతులను ఎలా ఆదుకుంటారు? పంట నష్టపోయిన రైతులకు హెక్టారుకు రూ.6వేలు ఇస్తామన్నారు. ఇది రైతులను అవహాస్యం చేసినట్లుగా ఉంది, ఇది నిక్కముగా పరిహాసమే గానీ పరిహారం క్రింద రానే రాదు . ఈ రోజు పెట్టుబడి ఎకరాకు రూ.20వేలు అవుతుంటే మీరు ఇస్తున్న సహాయం ఏమిటి? రూ.2వేలు ఇస్తారా? రైతాంగం దాన్ని తీసుకోవాలా? దానికి ఆదర్శ రైతు ఇంటి ముందు క్యూలో నిలబడాలా? ఎందుకు సార్ ఈ ప్రభుత్వం రైతులను ఇన్ని కష్టాలపాలు చేస్తోంది? మీరు వ్యవసాయ బడ్జెటును తగ్గించారు, మీకు వ్యవసాయం పట్ల శ్రద్ధ తగ్గిపోతోంది. వ్యవసాయానికి సంబంధించి క్రింద వుండే అనర్హులకు బాధ్యతలు అప్పగించారు. నిర్ధిష్టమైన ప్రణాళిక లేదు, పర్యవేక్షణ లేదు, పరిశీలన లేదు, సహాయం లేదు. ఫలితం – ఈ రోజు రైతులు వీధిన పడే పరిస్థితి వచ్చింది. రకరకాల కార్యక్రమాలు చేపట్టారు, ఇదే హౌస్‌లో విన్నాం మేము. అయిపోయింది ఇక, నీళ్లు పారుతాయి కాల్వల్లో, అసలు అసెంబ్లీలోకే నీళ్లు పారుతాయి అని ఈ ప్రభుత్వం గొప్ప పిక్చర్ ఇచ్చింది సాగునీటికి సంబంధించి. మరి ఎక్కడ నీళ్లు పారాయో ఎవ్వరికీ తెలియడం లేదు. కాల్వల్లో చెట్లు మొలిచాయి. ఒక లక్ష కోట్ల రూపాయలు ఖర్చయ్యాయని మీరు లెక్కలు చెబుతున్నారు, కనీసం లక్ష ఎకరాలకైనా ఎక్కడైనా నీళ్లు వచ్చాయా? ఈ రోజు మీరు రైతాంగానికి అస్యూర్డ్ వాటర్‌ను కూడా ఇవ్వలేక పోయారు. రిజర్వాయర్లలో ఉన్న నీళ్లు ఎక్కడికి పోయాయో తెలియడం లేదు. వాటరంతా డిప్లీట్ అయిపోయింది. మేము ప్రభుత్వాన్ని అడుగుతున్నాం, అస్యూర్డ్ వాటర్ వున్న చోట మీరు ఏమి చేశారు? మాన్‌సూన్ ఫెయిల్ అయి, డ్రై స్పెల్స్ ఎక్కువ కావడం మూలంగా రైతులు పంటలు నష్టపోయారు, అటువంటి రైతులకు మీరు ఏమి ఇచ్చారు? ఏ ఒక్క సహాయం కూడా లేకుండా, న్యూస్‌పేపర్స్‌లో వచ్చిన క్లిప్పింగ్స్‌ను వేసి

ఇందులో పెట్టినట్లుగా వుందే తప్ప ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన కార్యాచరణను ప్రకటించడంలో వైఫల్యం చెందిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

సార్, నేను ఇంతకు ముందే చెప్పినట్లు వరద బీభత్సం నుంచి రైతులు కోలుకోక ముందే కరువు వచ్చి మీద పడింది. మీరేమో హెల్ప్ లైన్లు పెట్టామని అంటున్నారు. ఇబ్బందుల్లో వున్న రైతులకు మండల స్థాయిలో సూచనలు చేయడానికి అక్కడ మీకు నెట్‌వర్క్ వుందా? కలెక్టర్ల నుంచి, జెడిఏ ల నుంచి మీకు ఎన్ని సూచనలు వచ్చాయి? ప్రభుత్వ నుంచి సభ ముందు ఒక వైట్ పేపర్ పెట్టండి. యాక్చువల్‌గా ఈ ఫెయిల్యూర్స్ అన్నింటినీ దృష్టిలో పెట్టుకునే మేము అవిశ్వాస తీర్మానం పెట్టాం . అయితే ఈ అవిశ్వాస తీర్మానం కంటె ముందే మీరు కరువుపై చర్చ చేపట్టారు. దాంట్లో అనేక విషయాలు వస్తాయి కాబట్టి డూప్లికేషన్ అవుతుందని నేను మెన్షన్ చేయడం లేదు ఇప్పుడు. ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని మేము అడుగుతున్నాం – ప్రభుత్వ తప్పిదం వల్ల అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు, ఈ విధంగా ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ప్రభుత్వం నుంచి ఏమి సహాయం అందింది? ఎంత మందికి సంబంధించి మీదగ్గర లెక్కలు వున్నాయి? దానికి సంబంధించి ప్రభుత్వ రికార్డును మెయిన్‌టెయిన్ చేశారా? మేము పోలీసు స్టేషన్‌లో అడిగితే – సార్, ఇదేదో చెబుతున్నారు, మామూలుగా ఆత్మహత్య అంటున్నారు, రైతు అంటున్నారు, ప్రభుత్వం నుంచి ఏమీ ఇన్‌స్ట్రక్షన్స్ లేవు కాబట్టి రికార్డు చేయలేదని అంటున్నారు. మీ లెక్కల ప్రకారమే – దేశ వ్యాప్తంగా 1.35 లక్షల మంది రైతులు చనిపోతే మన రాష్ట్రంలో గత రెండు మూడేళ్లలో, ఈ గవర్నమెంటు వచ్చిన తర్వాతే 17500 మంది రైతులు చనిపోయినట్లుగా అధికారిక లెక్కలున్నాయి. ఎవరు దీనికి బాధ్యులు?

(అధికార పక్షం నుంచి అంతరాయం)

మీ దగ్గర వుండే లెక్కలే పెట్టండి. మీకు చేతకాకపోతే మేము పేర్లు, అడ్రసులతో సహా వివరాలు ఇస్తాం . ఈ ప్రభుత్వ నిర్వాకం వల్ల, ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల చనిపోయిన రైతు కుటుంబాలకు సంబంధించిన వివరాలతో ఒక బుక్‌లెట్‌ను ప్రింట్ చేసి ఢిల్లీలో పార్లమెంటులో సైతం మేము పంపిణీ చేశాం . మీరు contradict చేయండి, ఫలానా ఆయన కాదని చెప్పండి. బాధలతో ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను అపహాస్యం చేసే విధంగా దయచేసి మాట్లాడకండని మిమ్ములను కోరుతున్నాను.

ఈ రోజు రాష్ట్రానికి సంబంధించిన వ్యవసాయ పంపుసెట్లను తీసుకుంటే – highest agricultural connections ప్రత్యేకంగా తెలంగాణాలోనే వున్నాయి. మహబూబ్‌నగర్, ఏ జిల్లా తీసుకున్నా అత్యధికంగా తెలంగాణా జిల్లాల్లోనే వ్యవసాయ కనెక్షన్స్ వున్నాయి . వ్యవసాయ పంపుసెట్ల మీద ఆధారపడే మేము వ్యవసాయం చేస్తున్నాం . పంట చేతికి వచ్చే దశలో చెప్పా పెట్టకుండా కరెంటు కోతను విధిస్తారా? మాట్లాడితే సమ్మె మీద నెపం నెడుతున్నారు. సమ్మెకు – కరెంటు కోతకు సంబంధం లేదు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే పంటలు ఎండగొడుతోందని నేను చెబుతున్నాను. ప్రభుత్వానికి 45 రోజుల ముందే నోటీసు ఇస్తే దానికి తగినట్లుగా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోక పోవడం వల్లే ఇదంతా జరిగింది. బొగ్గు కొరత ఏర్పడడం వల్ల విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయిందని అంటున్నారు, ప్రభుత్వానికి ముందు చూపు ఉండదా? విద్యుత్‌కు సంబంధించి పక్క రాష్ట్రాలతో కోఆర్డినేట్ చేసుకోరా? ఎండిపోయిన పంటను చూసి రైతు గుండె పగిలిపోతోంది సార్! మీ నిర్లక్ష్యం వల్లే పంటలు ఎండిపోయాయని గ్రామీణ ప్రాంతాలలో రైతులు నిర్ధిష్టంగా

మీమీద ఆరోపణలు చేస్తున్నారు. మేము కూడా దాన్ని నిర్ధారిస్తున్నాం . వ్యవసాయం చేయడం కష్టమైపోతే, అతనే సొంతగా బోర్ వేసుకుని, మోటర్ పెట్టుకుని ఆ భూగర్భ జలాల మీద ఆధారపడి పంట వేసుకుంటే మన నిర్వాకం వల్ల, ఉచిత కరెంటని చెప్పి ఉత్తుత్తి కరెంటు ఇచ్చినట్లుగా రైతులు ఈ రోజు నిండా మునిగిపోయే పరిస్థితి తెచ్చారు మీరు. మీరు మొన్న ఎన్నికల ముందు రెండే రెండు వాగ్దానాలు చేశారు. అందులో ఒకటి – 9 గంటల పాటు కరెంటు ఇస్తామని మీ మేనిఫెస్టోలో పెట్టారు. రెండున్నర ఏళ్లు అయిపోయింది, దాని ఊసే మాట్లాడరు.

మ.1.40

రైతులకు ఇస్తున్న ఏడు గంటల కరెంటును కూడా తీసివేశారు. కొన్ని రోజులు ఐదు గంటలు, కొన్ని రోజులు నాలుగు గంటలు, కొన్ని రోజులు మూడు గంటలు మాత్రమే తమ ఇష్టం వచ్చినట్లు కరెంటు ఇస్తున్నారు. ఈ ప్రభుత్వానికి జవాబుదారీతనం ఉందా? ఎవరికి బాధ్యత వహిస్తుంది? కనీసం శాసన సభలో అయినా వాస్తవాలు వివరించి, కరెంటు వల్ల ఎండిపోయిన పంటలను ఆదుకోవడానికి ఏమి చేయాలని ఆలోచించాలి. క్రాప్ హాలిడే ప్రకటించిన వారు, టెయిల్ ఎండ్ ఏరియాలో పంటలు వేసిన వారు, వర్షాలు కురవక పోతే అన్నిటికీ ఒకటే మందులాగా జిందాతిలిస్మాత్‌లాగా కేంద్రానికి పంపాము, వస్తే ఇస్తామంటే ఎలా? దానికి మీరెందుకు సార్? అంటే మీరు పోస్ట్‌మెన్ డ్యూటీ చేస్తున్నారా? మీ దగ్గర డబ్బు లేదా? రోజూ కొత్త కొత్త ప్రకటనలు చేస్తున్నారు. ఎన్ని ప్రకటనలు చేసినా మాకు బాధ లేదు, అభ్యంతరం లేదు. ఉన్న కార్యక్రమాలను సరిగా అమలు చేయండి. రైతాంగాన్ని ఆదుకోవడంలో విఫలం చెందిందని చెప్పవలసిన అవసరం ఉంది. అందుకే మీ దృష్టికి తెస్తున్నాను.

ఈ రోజు ఎరువుల ధరలు పెరిగాయి. ప్రక్క రాష్ట్రాలలో రైతాంగాన్ని ఆదుకోవడానికి ఆ ప్రభుత్వాలు ప్రత్యేక ప్యాకేజీలతో ముందుకు వచ్చాయి. ఇక్కడ కూడా రకరకాల ప్యాకేజీలు వచ్చాయి. ఓటు వేస్తే ప్యాకేజి, ఓటు వేయకపోతే ప్యాకేజి, ఆబ్సెంట్ అయితే ప్యాకేజి, అవ్వకపోతే ప్యాకేజి ఇలా రకరకాల ప్యాకేజీలున్నాయి. నేను రైతుల ప్యాకేజి గురించి అడుగుతున్నాను. మా మిత్రులు అంటున్నారు, బయటకు వెళితే ఒక ప్యాకేజి, లోపలికి వస్తే ఒక ప్యాకేజి, మీటింగుకు వెళితే ఒక ప్యాకేజి, మీటింగుకు రాకపోతే ఒక ప్యాకేజి. జ్ర రైతుల గురించి కూడా ఒక ప్యాకేజి పెట్టండి సర్. ప్రభుత్వంలో ఉన్న వారికంటే, మీరు (గౌరవ స్పీకర్‌ను ఉద్దేశించి) కూడా రెండు జిల్లాలు తిరిగి వచ్చారు. గ్రౌండ్ రియాలిటీ తెలిసింది. మీరు(స్పీకర్‌గారు) అధ్యక్ష స్థానం నుండి ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వవచ్చు. చనిపోయిన రైతు కుటుంబాలవన్నీ ఆత్మహత్యలైతే ప్రభుత్వమే హంతకులని చెప్పాలి. ఆ హత్యకు దారితీసిన పరిస్థితులు కల్పించింది ప్రభుత్వమే కాబట్టి ప్రభుత్వమే దానికి కారణం. తెలుగుదేశం ప్రభుత్వంలో ఉన్నప్పుడు రైతుల ఆత్మహత్యలు జరిగాయి, ఎవరూ కాదనడం లేదు. అప్పుడున్న పరిస్థితులు, అప్పుడున్న ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం సహాయం చేసే ప్రయత్నం చేసింది. దానిని మీరు భూతద్దంలో చూపించి ఢిల్లీకి వెళ్లి పెద్దలను తీసుకువచ్చి, మాగ్నిఫై చేసి, గ్లోరిఫై చేసి ప్రపంచవ్యాప్తంగా దుష్ప్రచారం చేసి మీరు అధికారంలోకి వచ్చారు. మేము అన్నీ బాగా చేస్తాం, బ్రహ్మాండంగా చేస్తాము అని చెప్పారు. మీరు ఆ కార్యక్రమాన్ని తీసుకువచ్చారా? ఏడున్నర సంవత్సరాలలో ఇన్ని వేల మంది చనిపోతే ప్రభుత్వం వారి దగ్గరకు వెళ్లిందా? చెప్పండి.

(కాంగ్రెసు సభ్యుల నుండి అంతరాయం)

కనీసం ఢిల్లీకి  అఖిల పక్షాన్ని తీసుకు వెళ్లవచ్చు కదా.  మీరు అనేకసార్లు ఢిల్లీ వెళుతున్నారు.  మీరు వెళ్లాలి ఎందుకంటే మీ హైకమాండ్ ఢిల్లీలో ఉంది, కాబట్టి మీరు వెళ్లాలి.  మా హై కమాండ్ గ్రామాలలో ఉంది. మీరు ఢిల్లీకి వెళితే మాకు అభ్యంతరం లేదు.  రైతుల గురించి రెండు మాటలు చెప్పి  రాష్ట్రానికి రు.10లు తీసుకురావచ్చు కదా.  ఇప్పటి వరకు రైతాంగం ఆత్మహత్యల గురించి ప్రధానమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లారా? కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఎంత ఇచ్చింది?  ఈ సభలో చెప్పండి.  రుణాలు తీసుకున్నారు.  కేంద్ర ప్రభుత్వం రుణ మాఫీ ప్రకటించింది.  అది మన డబ్బు కాదు, ప్రజల డబ్బు.  ప్రజల వద్ద నుండి వసూలు చేసిన డబ్బును ట్రస్టీలుగా ఖర్చు పెడతాము.  మీ జేబులలో వేసుకోవడం తగ్గిస్తే  ఇప్పటికి కూడా ఇవ్వవచ్చు అనేది మా వాదన. ఎకరం వరి పంటకు రు.10 వేలు ఇస్తేనే వరి పంట వేస్తారు.  కాంప్లెక్సు ఎరువులు రెట్టింపు ధరలైతే ప్రభుత్వం సబ్సిడీని నేరుగా రైతులకు అందిస్తే బాగుంటుంది.  కాని నేరుగా కంపెనీలకు ఇస్తున్నారు, రైతుకు అందడం లేదు.  ఒక రైతుకు ఫోన్ చేసి ఎక్కడున్నావని అడిగితే పోలీస్ స్టేషన్ దగ్గర ఉన్నానని చెప్పాడు.  అక్కడికి ఎందుకు వెళ్లావని అడిగితే, ఎరువుల బస్తాలిస్తున్నారని, అందుకే పోలీస్ స్టేషన్‌కు వెళ్లానని చెప్పాడు.   ఇటువంటి పరిస్థితులు ఎప్పుడైనా విన్నామా?  పోలీసుల పహారాలో మంత్రుల పర్యటనలు  అంటే అర్థం చేసుకుంటాము కాని ఫెర్టిలైజర్స్ ఏమిటి?

రచ్చబండ గురించి మంత్రి గారు చెప్పారు.  రచ్చబండలో ఏదైనా ఒక గ్రామానికి మంత్రిగారు రాగలిగారా?  మండల కేంద్రంలో కూడా పోలీసుల వలయంలో రచ్చబండ కార్యక్రమం రచ్చరచ్చగా చేసి, బ్రహ్మాండంగా చేశామని చెబితే ఎలా?  వరి పంటకు ఎకరాకు రు.10 వేలు ఇవ్వాలి.  ఏ పంట వేస్తే ఎంత ఖర్చు అవుతుందనేది శాస్త్రీయ పద్ధతిలో అధ్యయనం చేసి కంపెన్సేషన్ ఇవ్వాలి.  క్రాప్ ఇన్స్యూరెన్స్ లోపభూయిష్టంగా ఉందని అనేకసార్లు చెప్పాము.  మీకు కమిటీలు వేసే అలవాటుంది కాబట్టి దీనికి కూడా ఒక కమిటీ వేయండి. ఆ కమిటీ రిపోర్టు ఇస్తే, ఎవరైనా అది అమలు చేసే ప్రయత్నం చేస్తారు.  కేంద్ర ప్రభుత్వం వద్దకు వెళ్లడానికి ఎందుకు మొహమాటం?  తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఉత్తర భారతదేశానికి నిధులు ఇస్తున్నారు.  కాని మన రాష్ట్రానికి చెందిన వారు 33 మంది ఎమ్.పి.లున్నా మన రాష్ట్రానికి నిధులు రాకపోతే  మన అసమర్థత కాదా? 33 మంది ఎమ్.పి.లు ఢిల్లీలో ఏమి చేస్తున్నారో తెలియదు. మన రాష్ట్రానికి చెందిన మంత్రులు  మన రాష్ట్రానికి పనికి రాని మంత్రులుగా మారారు.  నేను వాళ్లను అనడం లేదు.

(కాంగ్రెసు సభ్యుల నుండి అంతరాయం)

రాష్ట్రానికి పనికి రాని మంత్రులని అంటున్నాను.  వాళ్లు పనికి రాని మంత్రులని కాదు.  వారు రాష్ట్రానికి నిర్దిష్టమైన కార్యక్రమాలు తీసుకురావడం లేదు. Are you faithfully following up? రాష్ట్ర రైతాంగం ఈ రోజు ఈ పరిస్థితులలో ఉంటే, వాళ్ల  పిల్లలను బడికి పంపించి  చదివించే పరిస్థితులలో  లేరు.  ఈ సందర్భంగా .......

(కాంగ్రెసు సభ్యుల నుండి అంతరాయం)

MR. SPEAKER: What are your suggestions? You tell how to overcome this crisis.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి (సభ్యులవైపు చూస్తూ): రాష్ట్రానికి పనికి రాని మంత్రులని అన్నాను బ్రదర్.

MR. SPEAKER: Leave it at that. It is not proper. It is not proper. Leave it at that. I expect some good suggestions from you.

SRI RAVULA CHANDRASEKHAR REDDY: I charge on the Government that they have miserably failed in getting funds from the Government of India. This is my charge on the Government, Sir.

MR. SPEAKER: Please leave it at that.

(Interruptions)

MR. SPEAKER: You are unnecessarily diverting from the issue.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః మా జిల్లాకు చెందిన ఎమ్‌పి ఒకరు కేంద్రంలో మంత్రిగా ఉన్నారు. మమ్ములను కూడా క్రింది వారు అంటున్నారు. ఎమ్.ఎల్.ఎ. అయ్యాక ఏమీ పనికి రాలేదని అంటే వాళ్లకు పనికి రాలేదని అర్థం చేసుకోవాలి. మా దగ్గర అలాగే అంటారు. తెలంగాణా ప్రాంతంలో అలాగే అంటాము. ఐ లీవ్ ఇట్ దట్ సర్. రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను నిర్దిష్టంగా డిమాండ్ చేస్తున్నాను. మీరు పెట్టిన హెల్ప్‌లైన్స్ పని చేయడం లేదు. మీరు పంపిస్తున్న అధికారులు నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలంటే నిధులు వారికి అందుబాటులో ఉండాలి.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (ఆర్థిక శాఖ మంత్రి)ః గౌరవ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రభుత్వానికి చాలా నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తారని అనుకున్నాము. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి కరవు పరిస్థితులలో ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వ విధానాలను మరింత మేలైన కార్యక్రమాలను అమలు చేయడానికి వారి సలహాలు, సూచనలుంటాయని మేమందరం భావించాము. ఆయన ఎంతో అనుభవజ్ఞులు, వారు మాట్లాడుతూ ఈ సభలో లేని వారి గురించి, ఈ రాష్ట్రంలో ఒకప్పుడు ఆర్థిక మంత్రిగా, ముఖ్యమంత్రిగా పని చేసి, మరొక రాష్ట్రంలో ఒక ఉన్నతమైన స్థానంలో ఉన్న వారి గురించి, పార్లమెంట్ సభ్యుల గురించి తక్కువ చేసి మాట్లాడడం హుందాతనం కాదు, గౌరవప్రదం కాదు. ఆయన చాలా సీనియర్ శాసన సభ్యులు . సభలో లేని వ్యక్తుల పైన చేసిన ఆరోపణలను, ఆ పదజాలాన్ని వారే స్వయంగా విత్‌డ్రా చేసుకొని, తన ప్రసంగాన్ని కొనసాగిస్తే బాగుంటుంది. ఈ రోజు ఉన్న కరవు పరిస్థితుల గురించి, గ్రామీణ ప్రాంతాలలోని రైతాంగానికి, పేద వర్గాల ప్రజలను ఆదుకునే విధంగా వారి సలహా, సూచనలను స్వాగతిస్తున్నాను. ఆ విధంగా వారు మాట్లాడితే బాగుంటుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

మ.1.50

అధ్యక్షా, నేను, రాష్ట్రంలోని రైతాంగం యొక్క దయనీయ స్థితి దృష్టిలో పెట్టుకొని బాధతో మాట్లాడాను, నేను బాధ్యతతోనే మాట్లాడాను. నేను వాడిన పదాలలో అన్‌పార్లమెంటరీ పదాలు లేవు. ఇతరుల పేర్లను నేను ఎక్కడైనా ప్రస్తావిస్తే, అన్‌పార్లమెంటరీ అని భావిస్తే మీరు విత్‌డ్రా చేయండి. I am also prepared to withdraw. But, I stand by the words. నేను ఎక్కడా అన్‌పార్లమెంటరీగా మాట్లాడ లేదు.

MR. SEPAKER: Please leave it at that.

శ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి : సార్, ఇప్పటికి కూడా బాధ్యతలు నెరవేర్చకపోతే బాధపడతారు. నేను మీకు అదే బాధతో చెబుతున్నాను. నేను రాష్ట్రప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మంత్రి గారికి ఇష్టమైన మేఘ మథనం ఇప్పుడు ఎందుకు పెట్టడం లేదు, శాఖ మారినందుకా? దీనికి సంబంధించిన అపోహలు, నిజాల జోలికి వెళ్లను. వర్షం కురవలేదు కాని కనకవర్షం కురిసింది. మేఘమథనం ఎందుకు ఆగిపోయింది? నిజంగా మేఘమథనం సక్సెస్ అయ్యిందా? రాష్ట్రప్రభుత్వం అనుభవం ఏమిటి? అప్పుడప్పుడు అడ్వర్టేజ్‌మెంట్స్‌లో ఇన్ని మిల్లీ మీటర్ల వర్షం కురిసింది, ఇన్ని సెంటీమీటర్ల వర్షం కురిసింది అని చూసేవాళ్లము. అప్పట్లో కూడా సభలో చెప్పిన సందర్భాలున్నాయి. ఎందుకు సార్ ఇప్పుడు కురిపించలేదు, రైతులకు అవసరం లేదా, నిధులు లేవా, మేఘమథనం అవసరం లేదా అని అడుగుతున్నాను. ఒక మంచి కార్యక్రమమని వాళ్లు భావించారు. మేము దీంట్లో లోపాలున్నాయని అప్పుడు చెప్పాము. ఇవ్వాళ అవసరం ఉంది కదా, అది కనుక సక్సెస్ అయి ఉంటే ఇప్పుడు ఎందుకు వాడడం లేదని అడుగుతున్నాను. ఎందుకు మేఘమథనాన్ని మీరు చేయలేకపోతు న్నారో ఈ సభ ద్వారా ప్రజానీకానికి తెలపవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ప్రభుత్వ ఎక్స్‌చెకర్ నుండి డబ్బులు ఖర్చుపెట్టాము. ఇప్పుడు ఎందుకు వర్షం కురవడం లేదు. రాడార్ అన్నారు, ఇంకేదో అన్నారు, చాలా టెక్నికల్ పదాలు వాడారు. నాకు అంత తెలియదు. నేను రూరల్ ఏరియా నుండి వచ్చాను. I am a layman. నాకు అంత అనుభవం లేదు. మేఘమథనం సక్సెస్ అయి ఉంటే వివరాలను ఈ సభ ముందు పెట్టమంటున్నాను. ఇప్పుడు చేయలేకపోతున్నందుకు కారణాలు చెప్పమంటున్నాను. ఇంతకు ముందు ఇదే సభలో, మేము ప్రభుత్వంలో ఉన్నప్పుడు, మీరు వచ్చిన తరువాత, రైతాంగానికి సంబంధించి అనేక సార్లు చర్చ జరిగిప్పుడు ప్రభుత్వ పరంగా కొన్ని చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. అప్పుడు కౌలురైతుల గురించి చెప్పారు. బ్యాంకుకు వెళ్లగానే డబ్బులిస్తామన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి గారు లక్ష రూపాయల వరకూ వడ్డీ లేని రుణాలు ఇస్తామని చెప్పారు.

(ట్రెజరీ బెంచీల నుండి చప్పట్లు )

అది అమలయ్యాకా చప్పట్లు కొడితే బాగుంటుంది. సార్, ఇక్కడ పంట వేస్తేనే పంట రుణాలిస్తారు. లక్ష రూపాయలిస్తామంటున్నారు, వడ్డీ పోతుంది. పంటలే వేయడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో మీరు చెప్పాలి కదా. ఇంతకు ముందు రైతులకు పావలా వడ్డీ కింద మనం ఈ రాష్ట్రంలో ఎంత డబ్బు విడుదల చేసాము, రైతులకు ఎంత మేరకు ముట్టింది? సార్, నేను బాధతో ఎందుకు చెబుతున్నానంటే, కరవు మీద చర్చ అనగానే బయట జనం ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. అత్యున్నత స్థానంలో ఉన్న మీరు స్వయంగా జిల్లాలకు వెళ్లారు. జనంలో డెఫినెట్‌గా ఎక్స్‌పెక్టేషన్ పెరిగింది. దానికి తగినట్లు ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకోకపోతే ఎట్లా? కొండను తవ్వి ఎలుకను కూడా పట్టడం లేదు. సిస్టమ్ అపహాస్యం అవుతుంది. మేఘ మథనంలో, కౌలురైతుల విషయంలో ఏ విధమైన చర్యలు తీసుకున్నారో చెప్పండి. ఆదర్శ రైతుల వ్యవస్థ అనర్థ దాయకంగా కొనసాగుతుంది. పవర్ ఫెయిల్యూర్ అయి ఎండిపోయిన పంటలకు ఏ విధంగా మీరు సహాయం అందిస్తారు? క్రాప్ హాలీడే పరిస్థితి ఏమిటి? టె యిలెండ్ ప్రాబ్లమ్ వచ్చింది. నీళ్లు కనిపిస్తున్నాయి, పొలాలలోకి నీళ్లు వెళ్లడం లేదు. మన పరిపాలనా సామర్థ్యం లోపం వల్ల పంటలు ఎండిపోయాయని రైతులు అంటున్నారు. నేను స్వయంగా ఉపసభాపతి గారి నియోజకవర్గానికి వెళ్లాను. బోనకల్లు మండలం అన్న నియో జకవర్గం కిందకే వస్తుంది. టెయిలెండ్ ప్రాబ్లమ్ వల్ల, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పంటలు ఎండిపోయాయి. మా దగ్గర డాటా ఉంది. టెయిలెండ్ ప్రాబ్లమ్ వల్ల ఎండిపోయిన పంటల విస్తీర్ణం ఎంత, దానికి మీరు ఏ రకంగా

నష్టపరిహారం అందించబోతున్నారు. స్వామినాధన్ కమిటీ రిపోర్ట్ ఉంది. అందులో అనేక సూచనలున్నాయి. నేను వివరాలలోకి వెళ్లను. మా సార్ మాట్లాడేటప్పుడు చెబుతారు. పంటలు ఎండిపోతే ఏ రకంగా సహాయం చేయాలి అనేటువంటి సూచనలున్నాయి. మీ ప్రభుత్వం వచ్చిన తరువాత వేసిన కమిటీలపైన అయినా దృష్టి సారించండి.

చివరిగా, ఈ సభ ద్వారా బయట జనానికి పంపించవలసిన మెసేజ్ ఏమిటంటే, మీరు ఎవ్వరూ కూడా అధైర్య పడడానికి వీలు లేదు, మేము ఎకరానికి పది వేల రూపాయల ఇవ్వబోతున్నామని చెప్పండి. సిసిఐ ని ఇప్పటి దాకా అనుమతించలేదు. ఐ.కె.పి వాళ్లకు కొనుగోలు కేంద్రాలు పెట్టించారు. నేను చాలా ఊళ్లకు వెళ్లి కొనుగోలు కేంద్రాలు పెట్టించారు కదా అంటే ఈసారి ఏమి కొంటామబ్బా అంటున్నారు. ఎక్కడో లోపం ఉంది. వీటి మీద మనసు పెట్టి, వివరాలను తీసుకొని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లండి. వీలైతే అఖిలపక్షాన్ని తీసుకెళ్లండి. మేమే సాధిస్తాము, రాష్ట్రానికి ఎందుకు నిధులివ్వరని కేంద్రప్రభుత్వాన్ని ఒప్పిస్తామంటే సరే. మీరు ఈ హౌస్‌లో హామీ ఇవ్వండి. 856 మండలాలలో ఉన్న రైతాంగానికి మనోధైర్యాన్ని నింపి, నిర్దిష్టమైన కార్యాచరణను ప్రకటించకపోతే రైతాంగం disappoint అవుతుంది. క్రాప్ ఇన్సూరెన్స్‌కి సంబంధించి మండలం వైజ్‌గా కాకుండా, విలేజ్‌ని ఒక యాజ్ ఎ యూనిట్‌గా తీసుకొని చేయండి. కొన్ని రకాల క్రాప్స్‌కి మాత్రమే అని చెబుతున్నారు, స్పెసిఫికేషన్స్ చెబుతున్నారు. సర్వే నెంబర్ వారీగా మనం తీసుకున్నట్లయితే రైతులకు ప్రయోజనం అవుతుంది. ఇన్సూరెన్స్ మనం కడుతున్నాము. ఇన్ రిటన్ మనకు చాలా తక్కువగా వస్తుంది. ఆ గణాంకాలను కూడా సభ ముందు పెట్టండి. రాష్ట్రప్రభుత్వం నుండి ప్రీమియం క్రింద చెల్లించింది ఎంత, అది లోన్ ఇన్సూరెన్స్ క్రింద వస్తుంది కాని క్రాప్ ఇన్సూరెన్స్ క్రింద రావడం లేదు. లోన్స్ తీసుకోకుండా రైతులకు ఇన్సూరెన్స్ చేసిన ఎకరేజ్ ఎంత ఉంది? ఇది లెబోరియస్ జాబ్ అని మీరు భావించినా తప్పనిసరిగా ప్రభుత్వం చేయవలసిన విధి అని మనవిచేస్తూ, ఈ నిర్దిష్టమైన ప్రణాళిక ద్వారా రైతాంగానికి మనోధైర్యం కల్పించే కార్యక్రమం మీరు చేయకపోతే కష్టమని, అందుకే మీరు అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొంటున్నారని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: The House is adjourned to meet again at 4.30 PM today.
(The House then adjourned at 1.57 PM)

**సా.4.30**

(THE HOUSE RE-ASSEMBLED AT 4-30 PM)
(HON'BLE SPEAKER IN THE CHAIR)

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2011, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) బిల్లు

**(2011, సం.పు ఎల్.ఎ. బిల్లు నెం.6 ) (ఆమోదించబడినది)**

MR. SPEAKER: Now, we are taking up bills. The first bill to be taken up is LA Bill No.6 of 2011, namely, the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2011. Now, the Minister for Roads and Buildings will move the bill for the Consideration of the House.

SRI DHARMANA PRASADA RAO (MINSITER FOR ROADS AND BUILDINGS - ON BEHALF OF THE CHIEF MINSITER): Sir, on behalf of the Chief Minister, I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2011, be taken into Consideration."

MR. SPEAKER: Motion moved. Now, I would request the minister to explain the salient features of the bill.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, ఈ బిల్లు వ్యాట్ చట్టంలోని వివిధ అంశాలలో చోటుచేసుకున్న సందిగ్ధతలను తొలగించడానికి, పన్ను చెల్లింపులో తలెత్తే న్యాయపరమైన చిక్కులను తొలగించడానికి, పన్ను చెల్లింపుదారులు అవలింబించే పన్ను చెల్లింపు విధానంలో సరళీకరణ తీసుకురావడానికి ప్రవేశపెట్టడం జరిగింది. అసెసింగ్ అథారిటీ వంటి పదాల నిర్వచనాల్లో స్పష్టత తీసుకురావడానికి, వర్క్స్ కాంట్రాక్టర్లు, అపార్ట్‌మెంట్ బిల్డర్స్, రైతుల పక్షాన అమ్మకం చేసే ఏజెంట్లు, ప్రింటర్లు, కార్లు, ట్యాంకర్లు, క్రేన్లు ఇతర వస్తువులను లీజుపై ఇతరులకు సరఫరా చేసేవారు మొదలైన వ్యాపారులు సరళ విధానంలో పన్ను చెల్లించడానికి వీలు కల్పిస్తూ కంపోజిషన్ విధానాలను ఈ బిల్లు ద్వారా అమలులోకి తీసుకురావడం జరుగుతుంది. అలాగే చట్టం అమలులో ఆదాయానికి నష్టం వాటిల్లే ప్రొసీజర్లను తగిన విధంగా మార్చి, ఇటు ప్రభుత్వానికి, అటు వ్యాపారులకు సమన్వయపరచే విధంగా మార్పులు తీసుకురావడం కూడా ఈ బిల్లు ఉద్దేశం. వడ్డీ రేటును ప్రస్తుతమున్న నెలకు 1 శాతం నుంచి 1.25 శాతానికి పెంచుతూ సవరణలు ప్రతిపాదించడం జరిగింది. దీనికి కారణం వడ్డీ రేటు మార్కెట్ కంటె తక్కువగా ఉండడమే.

సా.4.40

శ్రీ ధర్మాన ప్రసాదరావుః మోటార్లలో వాడే వైండింగ్ వైర్, సున్నపురాయి, వాటి తాలూకు ఉత్పత్తులు, పెద్ద ప్యాకేజీల్లో అమ్మబడే పరిశుద్ధమైన నీరు, కొన్ని ఇండస్ట్రియల్ ఇన్‌పుట్స్ వంటి వస్తువుల పన్ను రేటును 4 శాతానికి తగ్గిస్తూ ప్రతిపాదించడమైనది. ఈ బిల్లు సరళీకృత ఆర్థిక విధానాలకు అగ్రస్థానం ఇస్తుంది కాబట్టి గౌరవ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించి, పన్నుల సంస్కరణల పట్ల తమ అభీష్టాన్ని తెలియజేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఇదేమీ పన్ను విధించేది కాదు. ఈ చట్టం అమలుచేస్తున్నప్పుడు అధికారులకు, వ్యాపారులకు అనేకమైనటువంటి అయోమయ పరిస్థితులు ఏర్పడినప్పుడు, ఆంబిగ్విటీ వున్నప్పుడు, ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వారి కోరిక మేరకు తీసుకువచ్చినటువంటి అమెండ్‌మెంట్స్. ఎందుకంటే ఈ చట్టం చాలా విస్తృతమైనది. ఈ చట్టాన్ని అమలుచేస్తున్నప్పుడు ప్రాక్టికల్‌గా ఎదురైన సమస్యల్ని, ముఖ్యంగా వ్యాపారుల నుండి వచ్చిన విజ్ఞాపనల్ని దృష్టిలో పెట్టుకుని చేసిన మార్పులివి. ప్రొసీజర్స్‌లో చేంజెస్, సింప్లిఫై చేయడం వంటివి వున్నాయి. కనుక ప్రభుత్వాన్ని విమర్శించడానికో, లేకపోతే ఈ ప్రతిపాదనలపై చర్చించడానికో ఇందులో పెద్దగా అవకాశం లేదు. ఇది Traders friendly Amendment గనుక యథాతథంగా కూడా దీన్ని ఆమోదించవచ్చు. దయచేసి పరిశీలించాలని తమరి ద్వారా గౌరవ సభ్యులందర్నీ కోరుతున్నాను.

MR. SPEAKER: Now, Mr. Praveen Reddy garu.

శ్రీ ఏ.ప్రవీణ్ రెడ్డి (హుస్నాబాద్)ః అధ్యక్షా, వేల్యూ యాడెడ్ ట్యాక్స్ అమెండ్‌మెంట్ ఏదైతే ప్రభుత్వం ప్రవేశపెడుతుందో దీనికి మద్దతు తెలుపుతూ, ప్రభుత్వం చిన్న వ్యాపారస్తులకు చేస్తున్న దాన్ని పరిగణనలోకి తీసుకుని, వారికి అనుకూలంగా ఈ వేల్యూ యాడెడ్ ట్యాక్స్ చట్టాన్ని ప్రవేశపెట్టడం జరుగుతుంది కాబట్టి, దీన్ని సపోర్ట్ చేస్తూ అందరూ ఆమోదించాలని కోరడం జరుగుతుంది.

శ్రీ టి. హరీష్‌రావు (సిద్ధిపేట)ః అధ్యక్షా, ఇది కొన్ని వ్యత్యాసాలను సరిదిద్దే విధంగా, కొన్ని కొన్ని డిపార్టుమెంట్లలో రెండు, రెండు సార్లు ట్యాక్సులు కట్టే విధానానికి స్వస్తి చెబుతూ దీన్ని సరళీకరణ చేయడం జరిగింది కాబట్టి దీన్ని స్వాగతిస్తున్నాం. అయితే సార్, ఈ ఐటీ కంపెనీలు, ఇతర కంపెనీల్లో అద్దె వాహనాలు ఉపయోగించినప్పుడు నాలుగు శాతం ట్యాక్సు విధిస్తూ ఒక మ్యూచువల్ అగ్రిమెంట్ జరిగింది. కానీ, దీన్ని ఏం చేశారంటే, 01.04.2005 వ తేదీ నుండి కట్టాలంటున్నారు. మనం ఈ రోజు 2011 లో వున్నాం. ఇప్పుడు ఆపరేటర్లు 2005 నుండి కట్టాలంటే, ఒక్కొక్క ఆపరేటరు 6 సంవత్సరాల నుండి ట్యాక్సు కట్టాలి, అది ప్రాక్టికల్‌గా సాధ్యం కాదు. 2006, 2007 సంవత్సరాల్లో ఏ ఐటీ కంపెనీకి ఆయన ట్యాక్సు కట్టాడో వాటికి బిల్లయిపోయింది, అంతా అయిపోయింది. ఇప్పుడు 4 శాతం ట్యాక్సు కట్టాలంటే ఐటీ కంపెనీ కట్టాలా, లేక ఓనరు కట్టాలా? బస్సు ఓనరో, లేక ట్యాక్సీ ఓనరో కట్టాలంటే ఆ బస్సు అమ్మితే కూడా అన్ని డబ్బులు రానటువంటి పరిస్థితి. దీనికి సంబంధించి సంబంధిత పోర్ట్‌ఫోలియో ముఖ్యమంత్రి గారి దగ్గర వుంది గనుక, ఆపరేటర్లంతా కలిసి వారికి ఒక రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ రోజు నుండి మేము ట్యాక్సు కట్టడానికి సిద్ధంగా వున్నాం గాని, 2005 నుండి ఈ 4 శాతం ట్యాక్సు కట్టాలంటే మేం కట్టలేం అని అంటున్నారు. 6 సంవత్సరాల నుండి ట్యాక్సు కట్టాలంటే ఎవరూ కట్టలేరు. అంటే 5 సంవత్సరాల క్రింద, 4 సంవత్సరాల క్రింద ఆ ట్యాక్సీని ఏ కంపెనీకి పెట్టారో వాళ్లకి గుర్తు కూడా లేదు. వాళ్లు పేమెంట్స్ చేశారు, ఇష్యూ సెటిలైపోయింది. ఇప్పుడు నాలుగు శాతం ట్యాక్సు కట్టాలంటే అది ఎవరు కట్టాలి? ఆ రోజు నుంచి ఈ రోజు వరకు కట్టాలంటే, వారు వాహనం అమ్ముకున్నా కూడా కట్టుకునేటటువంటి పరిస్థితి లేదు. అందువల్ల నేను మంత్రి గారిని కోరేదేమంటే వాళ్లు చాలా సందర్భాల్లో అన్ని ప్రతిపక్షాలకు రిప్రజెంట్ చేయడం జరిగింది, ప్రభుత్వానికి కూడా రిప్రజెంట్ చేయడం జరిగింది. 2005 నుండి కాకుండా, ప్రస్తుతం 2011 నుండి కట్టే విధంగా, ముఖ్యమంత్రి గారే సంబంధిత శాఖామంత్రి గారు కాబట్టి వారే చెప్పాలని కోరుతూ, ఆ సవరణ కూడా ఈ బిల్లులో ప్రవేశపెట్టి దీన్ని ఆమోదించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, I am unable to understand the Bill fully. It contravenes the Minister's version. Sir, this Government is always telling that they are totally in favour of farming community, but, here, in this bill they have imposed taxes on the winding of motors, which in fact will be used by farming community. So, it hurts the farming community. Again, they have imposed tax on taxi operators. Sir, it is a very unusual form of bill. I never came across such a bill so far. If the Minister clarifies our doubts, then we think about supporting the bill. But, as of now, we are opposing the bill in its present form.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ఇది వ్యాపారస్తుల మధ్య, గవర్నమెంట్ మధ్య కొద్దిగా సమన్వయం చేయడం కొరకు, వారి విజ్ఞప్తి మేరకే ఈ బిల్లును తీసుకునిరావడం జరుగుతున్నదని, దీని వల్ల ఎవరి మీదా భారమేమీ పడేది లేదని అంటున్నారు. కానీ, 4 శాతం నుండి 5 శాతం అదనంగా పన్నుల భారం పడే అవకాశం వున్నది సార్. దీన్ని మొత్తం పరిశీలించినట్లయితే, కొంత అదనంగా ఇంతకు ముందు గౌరవ శాసన సభ్యులు హరీష్‌రావు గారు చెప్పినట్లు కొన్ని వ్యత్యాసాలున్నాయి. తరువాత అదనంగా 4 శాతం నుండి 5 శాతం వరకు పన్నుల భారం పడే అవకాశం వుంది కాబట్టి, దాన్ని కూడా పరిశీలించి, దాన్ని సరిదిద్ది తమరు అన్నట్లుగా పన్నుల భారం అదనంగా ఎవరి మీదా పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని, ఆ రకమైన సవరణలు చేస్తే అభ్యంతరం లేదు. కానీ, నాలుగు నుండి ఐదు శాతం అదనపు పన్నుల భారం వ్యాపారులపై పడే అవకాశం వుంది కాబట్టి దాన్ని పరిశీలించమని చెప్పి తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట)ః అధ్యక్షా, ఈ బిల్లు విషయంలో హరీష్‌రావు గారు చెప్పినట్లు 2011 నుండి అని యాడ్ చేస్తే బాగుంటుంది. లేకపోతే చాలా రకాల వేధింపులు, ఇతరత్రా సమస్యలు వస్తాయి. ట్యాక్సీ డ్రైవర్లు, నిరుద్యోగ యువకులు ఎవరైతే ఎంప్లాయిమెంట్ జనరేషన్ కోసం ట్యాక్సీలు పెట్టుకుని పనిచేస్తున్నారో, వాళ్లను ఇప్పుడు ఆ బిల్సు పెట్టుకుని ట్యాక్సు కట్టమంటే చాలా కష్టమౌతుంది కాబట్టి, ప్రభుత్వం పునః పరిశీలన చేసి ఇందులో అమెండ్‌మెంట్స్ తీసుకురావాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కూనంనేని సాంబశివరావు (కొత్తగూడెం)ః అధ్యక్షా, వ్యాట్‌కు సంబంధించిన ఈ బిల్లును పోయినసారి ఆమోదించలేదు కాబట్టి, తిరిగి ఆమోదించడం కొరకు ఇవాళ సభలో ప్రవేశ పెట్టినట్లు నాకు అర్థమౌతుంది. దానితోబాటు ఒక ఆర్డినెన్స్‌ను కూడా ఇష్యూ చేశారు. మంత్రి గారు చెప్పిందేమంటే, with mutual understanding between the Government and Traders ఈ బిల్లు తీసుకువచ్చామని చెబుతున్నారు. నేను దీన్ని పూర్తిగా అధ్యయనం చేయలేదు గానీ, నాకు అర్థమైనంతవరకు ఇది పూర్తిగా అవాస్తవమని నేను భావిస్తున్నాను. కారణమేమంటే, ఇంతకుముందు రోశయ్య గారు ముఖ్యమంత్రిగా వుండగా ఈ బిల్లును అప్పుడు ఇంట్రడ్యూస్ చేశారు. అది నాకు గుర్తుంది. దానికి అప్పుడు ఆమోదం జరగలేదు. ఆ సందర్భంగానే అన్ని వర్గాల నుంచి కూడా ఈ వ్యాట్ పేరుతో అదనపు పన్నులు వసూలు చేసే పద్ధతికి శ్రీకారం చుట్టినట్లుగా అప్పుడే అందరం అభ్యంతరం తెలియజేశాం. ఇవాళ ఇంకొక ఆర్డినెన్స్ కూడా ఇష్యూ చేస్తున్నారు. ఆ ఆర్డినెన్స్ ప్రకారంగా 4 శాతం నుంచి 5 శాతం పన్నులు పెంచడానికి అంటే, ఈ బిల్లు ఆమోదం అయిన వెంటనే ఆర్డినెన్స్ కూడా ఈ బిల్లు ఆఖరున వుంది. వాస్తవానికి మనం బజారులోకి వెళితే వస్త్ర వ్యాపారులు పెద్ద

ఎత్తున ఆందోళన చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో వస్త్రవ్యాపారులపైన గాని, పంచదార లాంటి వాటిపైన ట్యాక్సు లేదు. మన రాష్ట్రం వరకు వస్త్ర వ్యాపారస్తులు, పంచదార లాంటి వస్తువులపైన వ్యాట్ వేశారు. అదే విధంగా కొన్ని రాష్ట్రాల్లో వ్యాట్ తక్కువగా వున్నప్పటికీ కూడా ఇక్కడ కనీసం 4 శాతం నుండి 14.5 శాతం వరకు మ్యాగ్జిమం వ్యాట్ టాక్సు వేయడం జరిగింది. ఆ తరువాత ఇప్పుడు 4 శాతం వున్న దాన్ని 5 శాతానికి మారుస్తున్నారు. ఈ విధంగా మంత్రి గారు పన్నులేమీ పెంచడం లేదని చెప్పడంలో వాస్తవం లేదని నేను భావిస్తున్నాను. తీవ్రమైనటువంటి, తీరనటువంటి భారాలని ప్రజలపై మోపడానికి ఈ వ్యాట్‌ని పరోక్షంగా ఉపయోగించుకుంటున్నారని నేను మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

సా.4.50

అందు వలన ఈ వ్యాట్‌కి సంబంధించిన దీనిని సెలక్టివ్ కమిటీకి రెఫర్ చేస్తే బాగుంటుంది. ఎందుకంటే, వారు చెప్పినట్లుగా వస్త్ర వ్యాపారస్తుల దగ్గర నుండి చిన్న చిన్న చేతి పనులు చేసుకునే వారి వరకు అందరి పైనా విపరీతమైన ట్యాక్సు పడే ప్రమాదం కనబడుతుంది. ఇప్పటికే ఈ రాష్ట్రంలో వాణిజ్య పన్నుల ద్వారా దాదాపు రూ.40 వేల కోట్లను వసూలు చేస్తున్నారు. ఇప్పుడు చేసే ఈ మార్పు ద్వారా మరో మూడు వేల కోట్ల రూపాయల అదనపు భారం ఈ రాష్ట్ర ప్రజల పైన పడే ప్రమాదం కనబడుతుంది. కనుక, మంత్రి గారు దయచేసి వాస్తవ పరిస్థితులను మాకు అర్థమయ్యేలా చెప్పాలి. ఏదో పై పైన విషయాలను చెప్పి, దాటవేసే ధోరణితో పరోక్షంగా రాష్ట్ర ప్రజలపైన మోయలేని భారాన్ని మోపడం వలన ఈ రోజు మనం ఎదుర్కొంటున్న అధిక ధరలు, తద్వారా ఈ భారాలన్నీ తిరిగి సామాన్యుడి మీద పడుతున్నాయి. కాబట్టి, ఈ బిల్లుని సెలక్టివ్ కమిటీకి రెఫర్ చేయాల్సిందిగా నేను మా పార్టీ తరఫున కోరుతున్నాను.

SRI P.AHSOK GAJAPATHI RAJU: I would like to make a small mention. I will read only one line at Page 14: “126. Purified Packaged drinking water in bulk containers/Cans and sachets but excluding aerated, mineral, distilled, medicinal, ionic, battery and demineralized water.” in order to provide protected water in rural areas at reasonable prices.” Are we going to charge reasonable price? The Minister can enlighten on this aspect.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, సభ్యులందరినీ నేను ఎందుకు కోరానంటే.. పన్నును పెంచే ప్రతిపాదన ఏదీ ఈ బిల్లులో లేదు. అందుకోసం దయచేసి ఆ దృష్టితో దీనిని చూడవద్దని నేను మనవి చేస్తున్నాను. ఇక పన్ను పెంచే దాని గురించి ఆ బిల్లు వచ్చినప్పుడు అందుకు గల కారణాలను ఎలాబరేట్‌గా వివరిస్తాను. అప్పుడు చర్చించవచ్చు. గౌరవ సభ్యుల అభిప్రాయాలను కూడా తీసుకుంటాం. అందుచేత, పన్ను పెంచే ప్రతిపాదన ఈ బిల్లులో ఏమీ లేదు. రోజు పన్నును వసూలు చేస్తున్నప్పుడు అనేక అంశాల మీద డిపార్ట్‌మెంటుకు వ్యాపారస్తులకు ఇబ్బందులు వచ్చిన నేపథ్యంలో మరింత సులభతరం చేయడానికి సంబంధించిన అన్ని ప్రతిపాదనలు ఈ బిల్లులో వచ్చాయి.

(అంతరాయం)

అలాగే, రైతులకు ఏమిటి సంబంధం అన్నారు. మోటర్లలో ఉపయోగించే ఒక వైండింగ్ వైరు ఉంది. ఇంతకు ముందు దాని మీద 14 శాతం ఛార్జ్ చేస్తున్నారు. దానిని 4 శాతానికి తీసుకు రావడం జరిగింది. మోటార్లను ఉపయోగించే రైతులకు అది ప్రయోజనకరమే కదా! ఒక దగ్గర రేటు తగ్గితే దాని ప్రభావం చివరి

వినియోగదారుడి వరకు ఉంటుంది. అందుచేత అది రైతులకు సంబంధించినదని నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అలాగే, అది ఎప్పటి నుండి కలెక్ట్ చేస్తారని గౌరవ సభ్యులు హరీష్ రావు గారు అడిగారు. ఇంతకు ముందు ఇలాంటి వాహన యజమానుల సంఘానికి సంబంధించిన వారు కొందరు వచ్చి గౌరవ ముఖ్యమంత్రి గారిని కలిసి ఒక విజ్ఞాపన చేశారు. దానిని వేవ్ చేస్తూ, వారికి ఎగ్జంషన్ ఇవ్వడం జరిగింది. అందుచేత నవంబర్ నుంచి మాత్రమే ఇది వసూలు చేస్తారు. అందుకోసం వారెవరికీ ఆ భయం అవసరం లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అలాగే, సాధికార కమిటీ గురించి ఈ బిల్లులో అవసరం లేదు. అది తరువాత చూస్తాం. పెంపు ప్రతిపాదన గురించి సాంబశివరావు గారు మాట్లాడారు. పెంపు ప్రతిపాదన ఎందుకు వచ్చిందనే దాని మీద, రేపు ఒక ప్రశ్న కూడా ఉంది. ఆ ప్రశ్నకు సమాధానమిస్తున్నప్పుడు ఆ వివరాలన్నీ చెబుతాను. అది సంబంధించినది కాదు. ఇందులో ఆ ప్రతిపాదన ఏదీ లేదు. ఆ ప్రతిపాదనకు సంబంధించిన వేరే బిల్లు ఒకటి వస్తుంది. ఆ బిల్లు వచ్చినప్పుడు ఒక ప్రశ్న వస్తుంది. దానికి సంబంధించిన వివరాలన్నీ అప్పుడు సభ్యులందరికీ తెలియజేస్తాను.

అలాగే, ఆ బిల్లు వచ్చే దానికి సహేతుకమైన కారణాలేమిటీ? అది న్యాయమైనదా కాదా? దేశ వ్యాప్తంగా ఉందా? కేంద్ర ప్రభుత్వం ఏమి చెప్పింది? దేశ వ్యాప్తంగా ఉండే అనేక రాజకీయ పార్టీల ప్రభుత్వాలలో ఉండే ట్యాక్సుకు సంబంధించిన మంత్రులందరు ఎలాంటి అభిప్రాయానికి వచ్చారు? ఇలాంటి అంశాలన్నీ ఉన్నాయి. వాటన్నింటినీ ఇప్పుడు మనం పరిగణనలోకి తీసుకోలేము. దేశం ఒకవైపు మనం ఒకవైపు వెళ్లలేము కదా! ఆ విషయాలన్నీ ఆ సందర్భం వచ్చినప్పుడు చర్చిద్దాం.

శ్రీ కె.సాంబశివరావు : మంత్రిగారూ ఒక నిమిషం సార్. ఇది అల్‌రెడీ ఫోర్స్‌లో ఉంది, కలెక్ట్ చేస్తున్నారు. కలెక్ట్ చేసే దానిని ఎటువంటి భారాలు లేవని మీరు చెబుతున్నారు. అల్‌రెడీ బిల్లుకు ముందే ఆర్డినెన్స్ ద్వారా ఫోర్స్‌లో ఉంది. ఇప్పుడు క్రొత్తగా కడుతున్నది కాదు. ఆల్‌రెడీ గత సంవత్సరం నుండి వసూలు చేస్తున్నారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అందుకే ఆ పన్నులు వసూలు చేస్తున్నప్పుడు ఎదురైన ప్రాక్టికల్ ఇబ్బందులను అధిగమించడానికి, ట్రేడర్స్ నుంచి వచ్చిన విజ్ఞాపనలన్నీ ఈ ఒక్క బిల్లులో తీసుకురావడం జరిగింది. అందుచేత, పన్నులు పెంచే ప్రతిపాదన ఈ బిల్లులో ఏమి లేదు. సులభతరం చేసేటువంటి పద్ధతులన్నీ ఈ బిల్లులో ఉన్నాయి. అందుకోసం ఈ బిల్లును ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

(ఈ సందర్భంలో తనకు అవకాశమివ్వాల్సిందిగా సభ్యులు శ్రీ కె.సాంబశివరావు గౌరవ సభాపతిని అభ్యర్థించసాగారు)

శ్రీ టి.హరీష్ రావు : అధ్యక్షా, ఇప్పుడు మంత్రి గారు మాట్లాడుతూ.. నవంబర్ మాసం నుంచి కట్టాలన్నారు. ఆ విషయంలో కొంచెం క్లారిటీ లేదు. ఎందుకంటే, వాళ్లంతా కూడా ప్రభుత్వ నిర్ణయం మీద హైకోర్టుకు వెళ్లారు. ఆ మేటరు కోర్టులో పెండింగులో ఉంది. ప్రభుత్వం దీని మీద ఏవైనా ఉత్తర్వులు జారీ చేసిందా? జారీ చేసినట్లయితే ఆ ఉత్తర్వులకు సంబంధించిన నకలును ఈ రోజు గానీ రేపు గానీ ఈ సభ ముందు ఉంచాల్సిందిగా కోరుతున్నాను. అలాగే, పాత బకాయిలన్నీ మాఫీ చేయడం జరిగిందా? నవంబర్ మాసం నుండే కట్టవలసి ఉంటుందా? ఆ విషయంలో మరింత స్పష్టతనివ్వాలి. ఎందుకంటే, ఇది లక్షలాది

మంది ట్యాక్సీ డ్రైవర్లకు, నిరుద్యోగ యువకులకు  సంబంధించిన సమస్య. వాళ్లు వారి వాహనాలను అమ్ముకున్నా గానీ ఈ ఆరు సంవత్సరాల ట్యాక్స్‌ను కట్టే పరిస్థితిలో లేరు.  ఈ బిల్లులో మాత్రం చాలా స్పష్టంగా రాసారు.  01.04.2005 తేదీ నుండి గత కాలిక ప్రభావంతో ఈ పద్ధతిని అమలు చేయాలని భావించినందున అని.  ఈ అమెండ్‌మెంటు రావాలి.  మేము పాత బకాయిలన్నీ  మాఫీ చేశాము,  నవంబర్ నుంచే ఇది వసూలు చేయడం జరుగుతుందనే ఒక స్పష్టతను ప్రభుత్వం ఇచ్చినట్లయితే వారు కోర్టులో కూడా కేసును విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉంటుంది.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (గౌ. ముఖ్యమంత్రి)ః అధ్యక్షా, కోర్టు ప్రభుత్వానికి ఫేవర్‌బుల్‌గా ఆదేశాలిచ్చింది. Inspite of that prospective గా పెట్టాము.  ప్రభుత్వానికి అనుకూలంగా కోర్టు ఆదేశాలిచ్చింది.  ఆదేశాలిచ్చినా కూడా వారందరికీ ఇబ్బందవుతుందని ప్రాస్పెక్టివ్‌గా పెట్టడం జరిగింది.

శ్రీ కె.సాంబశివరావు ః అధ్యక్షా, మంత్రి గారు చెప్పే దానితో నేను ఏకీభవిస్తూనే..  వారు క్రొత్తగా ఏమి ట్యాక్సును పెంచడం లేదని చెబుతున్నారు.  వాస్తవంగా ఈ వసూలు చేస్తున్న ట్యాక్సుకు కూడా మన సభ అప్రూవల్ లేదు.  ఆర్డినెన్స్ ద్వారా మాత్రమే వసూలు చేస్తున్నారని నేను చెబుతున్నాను. కాబట్టి, ఈ బిల్లును క్రొత్తగా ఇప్పుడు ప్రతిపాదనకు పెట్టి వసూలు చేయడానికో లేక ట్రేడర్స్‌కు ఇబ్బంది లేకుండా చేయడానికో జరుగుతున్న బిల్లు కాదని నా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాను. అది మిస్‌లీడ్ అవుతుంది, సభను మిస్‌లీడ్ చేస్తున్నారని నేను చెబుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః అధ్యక్షా, డ్రింకింగ్ వాటర్ మీద 14.5 శాతం ట్యాక్స్ ఉండేది.  ప్యాకేజ్డ్ వాటర్‌లో ఈ ప్రాబ్లం వస్తుంది గనుక దానిని తగ్గించాలనే ఉద్దేశంతో, వెసులుబాటును కలిగించాలనే ఉద్దేశంతో 4 శాతానికి తీసుకురావడం జరిగింది. అది గౌరవ సభ్యులను గమనించమని కోరుతున్నాను. అది మరింత తగ్గి మరింత వెసులుబాటు వచ్చింది తప్ప, దానివల్ల ఏ విధమైన  ఇబ్బందులు కలిగే  అవకాశం లేదు.

SRI P.ASHOK GAJAPATHI RAJU:  Here it is mentioned, “in order to provide protected water in rural areas at reasonable price”  What is the price at which one gets?

MR. SPEAKER: You look at the whole paragraph.

SRI P.ASHOK GAJAPATHI RAJU: In the FINANCIAL MEMORANDUM it is stated that the loss of revenue is likely to Rs. 8.00 crores per annum.  It is very confusing for a person like me.

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః అధ్యక్షా, ఈ వాటర్ మీద ఏదో మన ఒక్క రాష్ట్రంలో వేసింది కాదు.  అన్ని రాష్ట్రాలలో ఉంది.  మధ్యప్రదేశ్‌లో, ఉత్తరప్రదేశ్‌లో 4 శాతం నుండి 5 శాతం వరకు ఉంది.  మహారాష్ట్రా, కర్నాటక, గుజరాత్, ఢిల్లీ, పంజాబ్, హరియానా అన్ని రాష్ట్రాలలో ఇది 4 శాతం ఉంది. గుజరాత్, కర్నాటక, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో 12.5 శాతం నుండి 14.5 శాతం ఉంది.  మనం ఇంకా తక్కువ స్లాబ్‌లోకి దీనిని తీసుకొచ్చాం.  బల్క్ ప్యాకేజ్డ్ వాటర్‌ని మరింత అందుబాటులోకి తీసుకురాదలచాం తప్ప, దీనివల్ల ఏ విధమైన నష్టం లేదు.

సా.5.00

MR.SPEAKER: The question is:

“That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2011 (L.A.Bill No. 6 of 2011) be taken into consideration.”

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR.SPEAKER: I shall now put the clauses to vote.

The Amendments are deemed to have been moved.

There are no Amendments to Clauses 2 to 10.

The question is:

"That Clauses 2 to 10 do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 - 10 were added to the Bill.

MR.SPEAKER: There is one official amendment to Clause 11.

SRI DHARMANA PRASADA RAO (MINISTER FOR ROADS & BUILDINGS): Sir, I beg to move on behalf of the Hon’ble Chief Minister:

"That sub clause (5) renumbered as sub clause (3)
Sub clause (3) renumbered as sub clause (4)
Sub clause (4) renumbered as sub clause (5)”

MR.SPEAKER: Motion moved.

The question is:

"That sub clause (5) renumbered as sub clause (3)
Sub clause (3) renumbered as sub clause (4)
Sub clause (4) renumbered as sub clause (5)”

(PAUSE)

The Motion was carried and the Amendment was added to the Bill.

The Motion was adopted and the Amendment was carried.

MR.SPEAKER: The question is:

"That Clause 11 as amended does stand part of the Bill"

(PAUSE)

The Motion was adopted and Clause 11 as amended was added to the Bill.

MR.SPEAKER: There is one official amendment to Clause 1.

SRI DHARMANA PRASADA RAO (MINISTER FOR ROADS & BUILDINGS): Sir, I beg to move on behalf of the Hon'ble Chief Minister:

"That in sub clause (2) (vi) of Clause 1 substitute 01.09.2005 with 01.04.2005.

In sub clause (2) (viii) of Clause 1 substitute 02.08.2010 with 01.09.2005.

In sub clause (2) (viii) of Clause 1 substitute 01.04.2005 with 02.08.2010.

In sub clause (2) of Clause 1 for the words "and the remaining provisions shall come into force on such date the Government may by notification appoint" substitute with "(ix) the remaining sections shall be deemed to have come into force on15.09.2011."

MR.SPEAKER: Motion moved.

The question is:

"That in sub clause (2) (vi) of Clause 1 substitute 01.09.2005 with 01.04.2005.

In sub clause (2) (viii) of Clause 1 substitute 02.08.2010 with 01.09.2005.

In sub clause (2) (viii) of Clause 1 substitute 01.04.2005 with 02.08.2010.

In sub clause (2) of Clause 1 for the words "and the remaining provisions shall come into force on such date the Government may by notification appoint" substitute with "(ix) the remaining sections shall be deemed to have come into force on15.09.2011."

(PAUSE)

The Motion was carried and the Amendment was added to the Bill.

MR.SPEAKER: The question is:

"That Clause 1 as amended does stand part of the Bill"

(PAUSE)

The Motion was adopted and Clause 1 as amended was added to the Bill.

MR.SPEAKER: There are no amendments to Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Enacting Formula and Long Title were added to the Bill.

SRI DHARMANA PRASADA RAO (MINISTER FOR ROADS & BUILDINGS): Sir, I beg to move on behalf of the Hon'ble Chief Minister:

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2011 (LA.Bill No. 6 of 2011) be passed."

MR.SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2011 (LA.Bill No. 6 of 2011) be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

## 2. 2011, ఆంధ్రప్రదేశ్ భూమి హక్కులు, పట్టాదార్ పాసు పుస్తకాల (సవరణ) బిల్లు

**(2011, సం.పు ఎల్.ఎ. బిల్లు నెం.5 ) (ఆమోదించబడినది)**

SRI N. RAGHUVEERA REDDY (MINISTER FOR REVENUE, RELIEF, REHABILITATION AND URBAN LAND CEILING): Sir, I beg to move:

"That the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2011 be taken into consideration."

MR. SPEAKER: Motion moved.

Now discussion on the Bill.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః అధ్యక్షా, పట్టేదారు పాస్ పుస్తకాలు ఇచ్చినప్పుడు కొన్ని చోట్ల ఇర్రెగ్యులారిటీస్, రాంగ్ ఎంట్రీస్ జరగడం వలన బీదవారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం రివిజన్ పిటిషన్ వేసుకునే అధికారాన్ని చట్టంలో సెక్షన్ - 9 కింద కలెక్టర్ గార్కి ఉన్నది. అర ఎకరం, ఎకరం భూమి ఉన్న బీదవారు జిల్లా కేంద్రానికి వెళ్లి రివిజన్ పిటిషన్ వేయాలన్నా లేదంటే కలెక్టర్ గార్కి ఉండే పనుల ఒత్తిడులు, జిల్లాకు సంబంధించిన మొత్తం కేసులు చూడాలంటే వారికి ఇబ్బంది అవుతున్నదని ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అదే విధంగా, కోనేరు రంగారావు కమిటీ రెకమండేషన్‌లో చాలా స్పష్టంగా పేర్కొంటూ, దీనిని ఆర్డీఓ స్థాయిలో రివిజన్ పవర్స్ ఇస్తే బాగుంటుందనే సలహా వారిచ్చారు, దీనిని క్యాబినెట్ కూడా ఆమోదించింది. సెక్షన్ - 9 లో అమెండ్‌మెంట్ తీసుకురావలసిన అవసరమున్నది కాబట్టి సెక్షన్ - 5(b) లో suo-motu గా వారు రిప్రజెంట్ చేశాకే ఆర్డీఓ గార్కి ఈ అధికారాలివ్వడం జరిగింది. ఒకవేళ ఆర్డీఓ గారి దగ్గర కూడా న్యాయం జరగకపోతే మళ్లీ అప్పీల్ వెళ్లే అధికారం కలెక్టర్ గార్కి కూడా ఉంచడం జరిగింది. బీద వారికి న్యాయం జరిగేందుకు ఈ బిల్లు తీసుకురావడం జరిగింది కనుక గౌరవ సభ్యులందరూ ఏకగ్రీవంగా దీనిని ఆమోదించమని కోరుతున్నాను.

SRI PALLE RAGHUNATHA REDDY: Speaker Sir, L.A.Bill No.5 of 2011 – it is a Bill to amend the rights in Land and Pattadar Pass Books - గౌరవ రెవెన్యూ శాఖా మాత్యులు ప్రవేశ పెట్టిన బిల్లును సమర్థిస్తూనే యాక్ట్ 1971 ప్రకారం మంత్రి గారు చెప్పినట్లు అప్పీలింగ్ అథారిటీ కలెక్టర్ గార్కి ఉండేది, వారికి వ్యయ ప్రయాసలు ఎక్కువగా ఉండటం వలన యాక్ట్ 1989 ప్రకారం ఆర్డీఓ గార్కి ఇచ్చారు. దాంట్లో కూడా ఒక క్లాజ్ పెట్టి ఒక సమస్య వరకు పరిమితం ఉంటేనే ఆర్డీఓ గార్కి అప్పీల్ చేసుకోవచ్చు, తర్వాత కలెక్టర్ దగ్గరకి వెళ్లాల్సిన అవసరముండేది. ఇప్పుడు చేసిన అమెండ్‌మెంట్ వల్ల డైరెక్ట్‌గా ఆర్డీఓ కి చేయొచ్చు, అవసరమనుకుంటే కలెక్టర్ చేయవచ్చని మంత్రి గారు చెప్పారు. అది పేద ప్రజలకు మేలు జరుగుతుందని భావిస్తూనే పట్టాదారు పాస్ పుస్తకాలకు సంబంధించి కొన్ని సూచనలను ప్రభుత్వానికివ్వాలనుకుంటున్నాను.

(1) ఇన్ని సంవత్సరాలు గడుస్తున్నా, ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎవరైతే నిజంగా వ్యవసాయం చేసుకుంటున్నారో అటువంటి వారు పట్టాదారు పాస్ పుస్తకాల కోసం ఎమ్మార్వో ఆఫీసు చుట్టూ అనేక పర్యాయాలు తిరిగినప్పటికీ ఇప్పటికి కూడా ఇవ్వలేకపోతున్నారు. అంటే అసైన్‌మెంట్ భూములున్నాయి, అదే విధంగా స్క్రూటినీ భూములున్నాయి, గ్రేజింగ్ ఫీల్డ్స్ ఉన్నాయి, ఇరవై సంవత్సరాల నుండి గిరిజనులు సాగు చేసుకుంటున్న అటవీ భూములున్నాయి. వీటన్నింటికి ప్రభుత్వం ఇప్పటి నుంచైనా యుద్ధ ప్రాతిపదికన అసైన్‌మెంట్ కమిటీలను ఏర్పాటు చేసి అతి తొందరగా పట్టాలిచ్చే ఏర్పాటు ప్రభుత్వం చేయాలని ఒక సూచన చేస్తున్నాను.

(2) నాకు అర్థమైంది ఏమిటంటే ఎన్ని సార్లు మనం ఎమ్మార్వోలకి, తహశీల్దార్లకి చెప్పినప్పటికీ పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వలేకపోవడానికి కారణమేమంటే చాలా చోట్ల సర్వేయర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ మధ్య కాలంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక లక్షా పదహారు వేల ఉద్యోగాలిస్తామని చెబుతున్నారు, చాలా సంతోషం. కానీ వాటిలో సర్వేయర్ పోస్టులున్నాయో లేదో తెలియడం లేదు. సర్వేయర్ పోస్టులను కూడా భర్తీ చేస్తే, వారు తొందరగా స్క్రూటినీ చేసి లబ్దిదారులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలివ్వడానికి అవకాశముంటుంది. లేని పక్షంలో కనీసం ప్రైవేట్ సర్వేయర్లను తీసుకున్నా కూడా కొంత వరకు బాగుంటుంది కనుక ప్రభుత్వం దీన్ని గురించి ఆలోచించాలని ఒక సూచన చేస్తున్నాను.

(3) చాలా విచిత్రమైన కేసు ఏమిటంటే రెవెన్యూ రికార్డ్స్‌లో, తహశీల్దార్ ఆఫీసుల్లో పట్టా ల్యాండ్ అని ఉంటుంది కానీ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో మాత్రం గవర్నమెంట్ ల్యాండ్ అని ఉంటుంది. కాబట్టి రెండు ఆఫీసులకు సంబంధించిన కంప్యూటర్లను అనుసంధానం చేసి సాఫ్ట్‌వేర్ డెవలప్ చేయాలి. ఎప్పుడైతే రెవెన్యూ ఆఫీసులో పట్టాదారు పాస్ పుస్తకాలిస్తారో, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో కూడా అది ఎంటర్ చేసినట్లైతే ఇటువంటి తారతమ్యాలు, తేడాలు లేకుండా ఉండటానికి అవకాశముంటుంది.

(4) ఫేక్ పట్టాదారు పాస్ పుస్తకాలు ఇంకా చాలా చోట్ల ఉన్నాయి. వీటన్నింటిని నిర్మూలించి 100% యూనిక్ నెంబర్లు ఇచ్చే ఆలోచన ప్రభుత్వం చేసిందా? ఇంకా ప్రభుత్వం ఆలోచన చేయాల్సిన అవసరమున్నదా? వీటి మీద ప్రభుత్వం స్పందించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావుః అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ప్రతిపాదించిన బిల్లును సమర్థిస్తూనే రెండు, మూడు సూచనలు మంత్రి గార్కి మీ ద్వారా చేయదల్చుకున్నాను. మొదటిది ఈ రోజు అప్పీల్ విషయంలో కలెక్టర్ గార్కి కాకుండా ఆర్డీఓ గార్కి చేస్తే ప్రజలకు చాలా సులువుగా ఉంటుందని చెప్పారు, చాలా సంతోషం. పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసేటప్పుడు గతంలో ఎమ్మార్వోలు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేశారు. కానీ, దాని మీద రెవెన్యూ డిపార్ట్‌మెంట్ అధికారి సంతకం కూడా అవసరం ఉండేది అంటే పట్టాదారు పాస్ పుస్తకం మీద ఆర్డీఓ గారి సంతకం కూడా అవసరముండేది. గతంలో ఆర్డీఓలు సంతకాలు పెట్టకుండానే ఎమ్మార్వోలు పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు ఇవ్వడం జరిగింది. బ్యాంకులకు క్రాప్ లోన్ గురించి వెళ్లినప్పుడు దీని మీద ఆర్డీఓ గారి సంతకం లేదని బ్యాంకర్స్ క్రాప్ లోన్ ఇవ్వకుండా తిరిగి పంపిస్తే ఆర్డీఓ గారి సంతకం కోసం రైతులు ఆర్డీఓ గారి ఆఫీసు చుట్టూ తిరగాల్సి వస్తున్నది. ఎలాగైతే కలెక్టర్ గారి నుంచి అప్పీల్‌కు ఆర్డీఓకు కుదించడం జరిగిందో ఈ పట్టాదారు పాస్ పుస్తకాల జారీ విషయంలో కూడా ఆర్డీఓ గారి సంతకంతో సంబంధం లేకుండా ఎమ్మార్వో గారే పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసినట్లైతే రైతులకు ఇబ్బందులు కొంత వరకు తగ్గే అవకాశమున్నది. టైటిల్ డీడ్ విషయంలో ఆర్డీఓ గారి దగ్గరికి వెళ్లి సంతకాలు పెట్టించుకోవడం అదొక పెద్ద ప్రొసీజరై రైతులకు కొంత ఇబ్బంది జరుగుతున్నది. వీలైతే దానిని ఆర్డీఓ గారి నుంచి రెవెన్యూ అధికారైన ఎమ్మార్వో గార్కి కుదించే అవకాశమేదైనా ఉంటే పరిశీలించాలని కోరుతున్నాను.

రెండవది, ముఖ్యంగా అర్బన్ మండలాలలో రైతులకు చాలా ఇబ్బంది అవుతున్నది. పెద్ద మండలాలంటే ఉదాహరణకు సిద్దిపేట వంటి మున్సిపాలిటీ ఉండే అర్బన్ మండలంలో ముప్పై గ్రామాలున్నాయి, మునిసిపాలిటీ ఉన్నది. ఇన్‌కమ్ సర్టిఫికేట్‌లు, క్యాస్టు సర్టిఫికేట్‌లు జారీ చేయడంలోనే రెవెన్యూ అధికారులు బిజీగా ఉంటున్నారు. ధర్మాన ప్రాదరావు గారు రెవెన్యూ మినిస్టర్‌గా ఉన్నప్పటి నుంచి కూడా వంద అర్బన్ మండలాలను ఈ రాష్ట్రంలో ఏర్పాటు చేయబోతున్నామని చెబుతున్నారు కానీ అర్బన్ మండలాల ఏర్పాటు ఆలస్యం జరిగి ముఖ్యంగా రైతులకు చాలా ఇబ్బంది జరుగుతున్నది. వాళ్ల పనుల కోసం రోజులు, నెలల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులున్నాయి కనుక అర్బన్ మండలాల ఏర్పాటు వేగవంతం చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

సా. 5.10

శ్రీ టి. హరీష్ రావు: మూడవ విషయమేమిటంటే, ప్రభుత్వానికి ఇచ్చే సూచనలో భాగంగా చెప్పేదేమిటంటే, ప్రభుత్వ ఆలోచన మంచిదే, ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే ఇన్ని సంవత్సరాల తరువాత కూడా ఇప్పటికీ కూడా గ్రామాలకు వెళ్లి చూస్తే దాదాపు 25% రకరకాల సమస్యలు పట్టాదారు పాసు పుస్తకాల్లో గానీ, పహాణీల్లో గానీ ఉన్నాయి. ఆ సమస్యలు రెవెన్యూ రికార్డులను పరిశీలిస్తున్నప్పుడు బయటపడుతున్నాయి. ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, గ్రామ స్థాయిలో రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి, రెవెన్యూ డివిజినల్ అధికారి గారు, మండల రెవెన్యూ అధికారి గారు మరియు గ్రామ రెవెన్యూ అధికారి గారు ముగ్గురు కలిసి వారానికి ఒక గ్రామానికి వెళ్లి, ఆ గ్రామంలో రచ్చబండ ఏర్పాటు చేసి అక్కడికక్కడే అన్ని రికార్డులనన్నింటిని కూడా తీసుకుపోవాలి. ఇప్పుడు ఏమౌతుందంటే, రైతు మొదట వి.ఆర్వో. దగ్గరకు వెళ్లాలి, తరువాత ఎమ్మార్వో ఆ తరువాత ఆర్డీవో దగ్గరకు వెళ్లితే కూడా సమస్య పరిష్కారం కావడం లేదు. మొత్తానికి మొత్తం ఎమ్మార్వో గారు, ఆర్డీవో గారు మరియు వి.ఆర్వో గారు ముగ్గురు కలిసి వారానికి ఒక రోజు ఒక మండలంలోని ఒక గ్రామానికి వెళ్లి, ఆ గ్రామంలో రెవెన్యూకు సంబంధించిన సమస్యలను అక్కడికక్కడే

పరిష్కారం చేసినట్లైతే ప్రజలకు కొంత రిలీఫ్ వచ్చే అవకాశం ఉంటుంది. ప్రజలు అధికారుల దగ్గరకు వచ్చే బదులుగా అధికారులే ప్రజల దగ్గరకు వెళ్లినట్లైతే సమస్యల పరిష్కారానికి మార్గాన్ని సుగమం అవుతుంది. ఈ యొక్క మూడు సూచనలను ప్రభుత్వం మరియు మంత్రి గారు గమనించి, అవకాశముంటే ఈ అంశాలను కూడా బిల్లులో చేర్చాలని నేను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. కన్నబాబు (కాకినాడ): అధ్యక్షా, ఈ సవరణ ఏదైతే తీసుకువస్తున్నారో, ఇది చాలా ఉపయోగకరమైన సవరణ అని చెప్పి నేను భావిస్తున్నాను. కలెక్టర్లకు సమయం ఉండకపోవడం అంతేగాకుండా కలెక్టర్లు అడిగినప్పుడు ఇన్‌టైమ్‌లో ఇన్ఫర్మేషన్‌ను క్రింది స్థాయి అధికారులు పంపించకపోవడం వల్ల సమస్యలు వస్తున్నట్టుగా క్షేత్ర స్థాయిలో మాకు ఉన్న సమాచారం మరియు అనుభవం. ఆర్డీవో స్థాయికి దీన్ని మార్చినప్పటికీ పట్టాదారు పాసుపుస్తకాలకు సంబంధించి ఇంకా కొన్ని కీలకమైన అంశాలను మనం దృష్టిలో ఉంచుకోవాలి. ఖచ్చితంగా రైతులు పట్టాదారు పాస్ పుస్తకం కొరకు దరఖాస్తు చేసుకున్నప్పుడు, తగిన టైమ్ షెడ్యూల్లో పాస్ పుస్తకాన్ని ఇస్తామని, ఒకవేళ ఇవ్వలేని పక్షంలో ఎందుకు ఇవ్వడం లేదనే విషయమై, తగు వివరాలనైనా సరే రైతులకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికీ కూడా చాలా గ్రామాల్లో పట్టాదారు పాస్ పుస్తకం కొరకు దరఖాస్తు చేసుకుంటే, కనీసం నాలుగైదు మాసాలైనా వాటి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉంది. అంతేగాకుండా సర్వేయర్ల కొరత రెవెన్యూ డిపార్టుమెంట్‌లో కనబడుతోంది. ఒక మండలానికి ఒకరో, ఇద్దరో మండల సర్వేయర్లు మాత్రమే ఉంటున్నారు. వారు కూడా వాళ్లకున్న ప్రయారిటీస్ తప్ప పేద ప్రజల ప్రయారిటీస్ గురించి పట్టించుకోవడం లేదు. ఎవరైనా ఇన్‌ఫ్లూయన్స్ చేసుకోవడం వల్లనో, మరొక రకంగానో ఉంటే, వాటికిచ్చిన ప్రయారిటీస్ వీటికి ఇవ్వక పోవడం వల్ల నిజమైన హక్కులు పొందాలనుకున్నప్పుడు ఈ చిన్న, పేద రైతులు నష్టపోతున్నారనేది ఒక ముఖ్యమైన అంశంగా గుర్తించాలని మీ ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

అంతేగాకుండా వి.ఆర్వో స్థాయిలో కూడా ఇప్పటికీ రైతులకు పాస్ పుస్తకాలను ఇచ్చే విషయంలో చాలా వరకు నిర్లక్ష్యం మరియు అవినీతి కనిపిస్తోంది. దీనికి సంబంధించి ఇంతకు ముందు సభ్యులు, సోదరులు హరీష్ రావు గారు సూచించినట్టుగా రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసినట్లైతే బాగుంటుందనేది ఆయన సూచించారు. ఈ మధ్య కాలంలో మన రెవెన్యూ మంత్రివర్యులైన, డా. ఎస్.రఘువీరారెడ్డి గారితో మాట్లాడినప్పుడు కూడా, వారు ఈ అంశం గురించి ఆలోచన చేస్తున్నట్టుగా చెప్పారు. రెవెన్యూ సదస్సులు గతంలో కూడా ఏర్పాటు చేసినప్పటికీ, ఒక టైమ్ బౌండ్‌లో ప్రోగ్రామ్‌ను ముందుంచుకొని, రెవెన్యూ సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసువాల్సిన అవసరముందని నేను సూచిస్తూ, ఈ బిల్లు చాలా మంచిది, చాలా అవసరమైన బిల్లు అని చెబుతూ, నేను మద్దతును తెలియజేస్తున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, ఈ బిల్లును మేము సంపూర్ణంగా బలపరుస్తున్నాం. ముఖ్యంగా మన కౌలు రైతులకు సంబంధించి, సుమారు నలభై లక్షల మంది మన రాష్ట్రంలో కౌలు రైతులు ఉన్నారని, ఇరవై ఆరు లక్షల మందికి కార్డులు ఇస్తామని ప్రభుత్వం చెప్పింది.

(మధ్యలో రెవెన్యూ మంత్రి, డా. ఎస్. రఘువీరారెడ్డి గారు మాట్లాడుతూ, ఇది వేరే బిల్లు అని, మీరు ప్రస్తావించేది వేరొకటని మైక్ లేకుండా చెప్పారు).

శ్రీ జూలకంటి రంగారెడ్డి: సరే సార్, ముఖ్యంగా ఆర్డీవో గారికి అధికారం ఇవ్వడమనేది చాలా సులభతరమవుతుంది. ముఖ్యంగా రైతులను కలిసి వారి సమస్యలను పరిష్కరించడానికి  అవకాశం ఉంటుంది. ఇంతకు ముందు మిత్రులు,  హరీష్ రావు గారు చెప్పినట్టుగా, టైటిల్ డీడ్స్ విషయంలో  ఆర్డీవో పరిధిలో అనేక మండలాలు ఉంటాయి,  రైతులు ఆర్డీవో వద్దకు వెళ్లాలంటే, కనీసం 50, 60, 70 కిలోమీటర్ల దూరం వరకు కూడా  వెళ్లాల్సి వస్తుంది కాబట్టి, ఎమ్మార్వో పరిధిలోకి తీసుకువచ్చినట్లైతే రైతులకు అందుబాటులో ఉండడానికి అవకాశం ఉంటుంది. కావున టైటిల్ డీడ్‌ను ఆర్డీవో పరిధిలో గాకుండా ఎమ్మార్వో పరిధి క్రిందకు తీసుకురావడానికి ఒక ప్రయత్నాన్ని ప్రభుత్వం చేయాలనేది ఒక సూచనగా నేను చెబుతున్నాను.

అట్లాగే, పట్టాదారు పాస్ పుస్తకాలు కూడా అందుబాటులో ఉండడం లేదు. అనేక మంది రైతులు పాస్ పుస్తకం కొరకు దరఖాస్తు చేస్తున్నప్పటికీ కూడా రెవెన్యూ డిపార్టుమెంట్ అధికారులు పాస్ పుస్తకాలు లేవని చెబుతున్నారు. రైతులు కూడా ఆ విషయంలో మండల రెవెన్యూ అధికారి కార్యాలయాల  చుట్టు తిరగడం జరుగుతోంది. కాబట్టి పట్టాదారు పాస్ పుస్తకాలను కూడా అందుబాటులోకి తీసుకురావాలి. రైతులు ఎప్పుడు దరఖాస్తు చేసుకున్నా  సత్వరమే వాటిని ఇచ్చే విధంగా ఏర్పాట్లను ప్రభుత్వం చేయాలని నేను కోరుతున్నాను. ఈ బిల్లును నేను బలపరుస్తున్నాను.

శ్రీ కె.సాంబశివరావు: సార్, పట్టాదారు పాస్ పుస్తకాలకు సంబంధించి  ఎన్ని సంస్కరణలను ప్రభుత్వం తీసుకువచ్చినప్పటికీ కూడా అదంతా రైతులకు ఉపయోగపడే విధంగా ఆ సంస్కరణలు ఉంటే,  దాన్ని మేము హర్షిస్తాం.  పట్టాదారు పాస్ పుస్తకాలకు సంబంధించి ఇప్పటికీ కూడా ఏ గ్రామానికి వెళ్లినా సరే, అనేక లిటిగేషన్స్ ఉన్నాయి. ఒకరి భూమికి సంబంధించిన పట్టా, మరొకరి పేరున ఇవ్వడం, వారికి పాస్ పుస్తకం ఇవ్వడం, లేకపోతే పట్టా ఒకరి పేరుతో ఉంటే, పాస్ పుస్తకంలో మరొకరి పేరు ఉండటమనేటటువంటి అనేక అవకతవకలు జరుగుతున్నాయి. ఆ లిటిగేషన్స్ తలెత్తినప్పుడు సరిదిద్దుకునే క్రమంలో అప్లికేషన్ పెట్టుకొని నెలల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ రైతులు తిరగాల్సి వస్తోంది. లంచాలు ఇవ్వనిదే  కార్యాలయాల్లో పనులు జరగడం లేదు. అందుకోసం ఈ బిల్లులోనే కాల వ్యవధిని కూడా నిర్ణయించి, రైతులు పాస్ పుస్తకం కొరకు దరఖాస్తు చేస్తే, ఇన్ని రోజుల లోపల వారికి పాస్ పుస్తకం ఇచ్చే విధంగా, మరియు  ఒక గ్రామానికి సంబంధించిన వివరాలనన్నింటినీ కూడా గ్రామ పంచాయతీ కార్యాలయంలోనో మరో చోటనో డిస్‌ప్లే చేసే విధంగా, ఎవరి పేరుతో పాస్ పుస్తకం ఉన్నదనే వివరాలతో పాటుగా  అందులో ఎంత విస్తీర్ణంలో భూమి ఉన్నదనే వివరాలను కూడా పొందుపరచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అంటే నేను రెండు విషయాలను ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.  అందులో మొదటిది రైతులకు  పాస్ పుస్తకాల పంపిణీలో కాల వ్యవధి ఉండాలని, రెండవది గ్రామానికి సంబంధించిన పట్టా పుస్తకాలు గానీ, పహాణీ గానీ వివరాలతో కూడిన అన్ని అంశాలను  గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఉన్న  నోటీస్ బోర్డులో డిస్‌ప్లే చేయడం ద్వారా ట్రాన్స్‌ఫరెన్సీ నెలకొంటుంది. కాబట్టి ఆ రెండు అంశాలను కూడా బిల్లులో జోడిస్తే బాగుంటుందనేది నా సూచన.

డా. జయప్రకాశ్ నారాయణ్ (కూకటేపల్లి): అధ్యక్షా,  ఈ బిల్లును సమర్థిస్తున్నాను. ఇందులో రెండు అంశాలు చెప్పదలచాను. అందులో మొట్ట  మొదటిదేమిటంటే, ఈ చట్టం అమలులోకి వచ్చి నలభై సంవత్సరాలైంది. నాకు బాగా గుర్తు ఉంది. ముప్పై ఒక ఏళ్ల క్రితం, శ్రీ  జనార్ధన్ రెడ్డి గారు రెవెన్యూ మంత్రిగా ఉన్నప్పుడు చాలా త్వరలో ఒక యేడాదిలో, రెండేళ్లలో రాష్ట్రంలో ప్రతి రైతుకు పట్టాదారు పాస్ పుస్తకం ఇచ్చే

ఏర్పాటు చేస్తామని ఆయన సభలో చెబుతుంటే, నేను అక్కడ ఉన్నాను. ఆ తరువాత ఇప్పటి ముఖ్యమంత్రి గారితో సహా 13 ప్రభుత్వాలు మారినాయి. ఇప్పటికీ కూడా రాష్ట్రంలోని లక్షలాది రైతులకు గానీ, కౌలుదారులకు గానీ పట్టాదారు పాస్ పుస్తకాలు అందలేదు. ఇప్పటికైనా, 40 ఏళ్ల సంవత్సరాలైనా సరే, ఈ పాస్ పుస్తకాలను నిర్దిష్ట కాల పరిమితి లోపల ప్రతి రైతుకు అందించేందుకు ప్రభుత్వమేదైనా యుద్ధ ప్రాతిపదికన పథకాన్ని చేపడుతోందా అనేది మొదటి అంశం.

రెండవ అంశమేమిటంటే, రాష్ట్రంలో గత 15 సంవత్సరాలుగా నేను కొన్ని వేల సమావేశాల్లో ప్రతి చోట పట్టాదారు పాస్ పుస్తకం లంచం లేకుండా అందిన వాళ్లు ఎవరైనా ఉంటే చేయి ఎత్తమని నేను అడిగాను. ఇంత వరకు రెండు చేతుల్లో పది వేళ్లు సరిపోయినంత మంది కూడా చేతులెత్తలేదు. ఇప్పటి వరకు కేవలం ఆరు మంది మాత్రమే నాకు దొరికారు. పట్టాదారు పాస్ పుస్తకం లంచం లేకుండా దొరికిందని వాళ్లు చెప్పారు. కానీ పాస్ పుస్తకాల పంపిణీలో విపరీతమైన అవినీతి జరుగుతోంది. ఒక్కో సందర్భంలో రెండు, మూడు వేల రూపాయలు మరి కొన్ని సందర్భాల్లో ఐదు వేల రూపాయల వరకు పాస్ పుస్తకానికి ఖర్చు అవుతోంది. చాలా చోట్ల ఎకరం భూమికి రెండు, మూడు వేల రూపాయలను అధికారులు వసూలు చేస్తున్నారు. ఇన్ని చట్టాలు ఉండి, ఇంత ప్రయత్నం చేస్తున్నా కూడా సామాన్య రైతులకు, చిన్న రైతులకు ఇంత అన్యాయం జరుగడమనేది చాలా దారుణమైనది. ఆ అవినీతిని నిర్మూలించి చాలా సులభంగా రైతులకు పాస్ పుస్తకాలను అందించడం కోసం ఇప్పటికైనా సరే ప్రభుత్వం ఏమైనా స్పష్టమైన ఏర్పాట్లు చేస్తుందా అనే అంశంపై వివరణ కావాలి.

శ్రీ ఇ. లక్ష్మీనారాయణ (నిజామాబాద్): అధ్యక్షా, ఈ బిల్లును సమర్థిస్తునే, సులభతరం చేసే విషయంలో, సమీక్షించి సరళీకృతం చేస్తున్న పరిస్థితుల్లో పొరపాట్లు ఉద్దేశపూర్వకంగా చేసినటువంటి వారి విషయంలో దృఢతరమైనటువంటి చర్యలను తీసుకునే ప్రయత్నం చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అట్లాగే టైటిల్ డీడ్స్, పట్టాదారు పాస్ పుస్తకం వేరు వేరుగా ఇస్తున్న ఈ సందర్భంలో, రెండు కలిపి ఒకటిగానే ఇచ్చే విషయాన్ని ప్రభుత్వం ఏమైనా పరిశీలించే అవకాశం ఉంటే తప్పకుండా పరిశీలించమని కూడా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా ఎక్కడైతే మండల రెవెన్యూ అధికారులకు అధిక భారమున్నటువంటి అర్బన్ ప్రాంతాల్లో, ఉదాహరణకు నా నియోజకవర్గం మరియు నా నియోజకవర్గ పరిధి దాటి మరో మండలం రెండింటికి కలిపి ఒకే తహశీల్దార్ ఉన్నటువంటి పరిస్థితి ఉంది. ఆ విషయమై అనేక పర్యాయాలు విజ్ఞప్తి చేయడం కూడా జరిగింది.

సా.5.20

అదే విధంగా, మండల రెవెన్యూ అధికారులకు అధిక భారం ఉన్న అర్బన్ ఏరియాలలో అంటే ఉదాహరణకు నా కాన్స్టిట్యూయెన్సీ దాటి మరో మండలం రెండింటికి కలిపి ఒకే తహశీల్దార్ ఉన్నటువంటి పరిస్థితి. దీన్ని గురించి అనేక సార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ ఈ విషయంలో చర్యలు తీసుకోలేదు కనుక వీలైనంత తొందరగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జి. రామా నాయుడు (మాడుగుల)ః అధ్యక్షా, పట్టేదారు పాస్ పుస్తకాలలో ప్రధానంగా రైతుకు సంబంధించి కలెక్టర్ గారి నుండి ఆర్డీఓ గార్కి అధికారాలివ్వాలని ప్రభుత్వం ఆలోచన చేసినట్టున్నది. అయితే డివిజన్‌లను బట్టి ఆర్డీఓ కూడా జిల్లా స్థాయిలో ఒకే అధికారి ఉంటున్నారు. ఆర్డీఓల గ్రీవెన్సెస్ ఎక్కువ

చేయడమన్నది మంచిదన్నది ప్రభుత్వానికి మా సూచన. ఎందుకంటే మా ఎమ్మార్వో ఆఫీసులో గతంలో మాండలిక వ్యవస్థ వచ్చినప్పుడు ఒక ఎమ్మార్వో గారి పరిధిలో ఉండే రెవెన్యూకే చాలా వరకు ఇబ్బంది కల్గుతున్నది. ఎమ్మార్వో దగ్గరి నుంచి ఆర్డీఓ దగ్గరికెళ్లి ఆర్డీఓ దగ్గరి నుంచి తిరిగి పట్టేదారు పాస్ పుస్తకాలు రావాలంటేనే చాలా సమయం తీసుకుంటున్నది.

రెండవది, ఎమ్మార్వో ఆఫీసులో ఈ పట్టేదారు పాస్ పుస్తకాలనేవి చాలా మంది రైతాంగానికి లేవు. గతంలో కూడా ఇదే విషయం గురించి అసెంబ్లీలో మాట్లాడటం జరిగింది. ఏదైతే పట్టేదారు పాస్ పుస్తకం ఇస్తున్నారో ఎవరైతే కొనుగోలుదారుడున్నాడో ఒక ఎకరం భూమి కొంటే ఆయన దగ్గరే పట్టేదారు పాస్ పుస్తకముంటే ఆ పుస్తకంలో కొత్తగా కొనుగోలుదారుని పేరు ఇంక్లూడ్ చేయడమనేది చాలా కష్టమౌతున్నది. అంతే కాకుండా, ఎవరైతే భూమిని అమ్మేస్తున్నారో ఆయన దగ్గరున్న పట్టేదారు పాస్ పుస్తకం నుంచి అతని పేరు తొలగించకుండా అలాగే ఉంచడం వల్ల ఏదైతే గతంలో కొనుగోలు చేయబడిందో దానికి సంబంధించి పట్టేదారు పాస్ పుస్తకంలో కొనుగోలుదారునికి పట్టేదారు పాస్ పుస్తకంలో నాకు భూమి ఉన్నదని చెప్పి ఒకే భూమిని ఇద్దరు, ముగ్గురికి అమ్ముతున్నారు. దయచేసి ప్రభుత్వం దీనిని అర్థం చేసుకోవాలి. రెవెన్యూ ప్రకారంగా ఏదైతే ఎమ్మార్వో ఆఫీసు నుంచి ఆర్డీఓ గారి దగ్గరికి వచ్చేదున్నదో ఆ జవాబుదారీతనం ఏదైతే ఉన్నదో ఎమ్మార్వో గారు ఒక సీలు వేసి పట్టేదారు పాస్ పుస్తకాలిస్తున్నారు కాబట్టి అక్కడ ఆర్డీఓ గారు కాకున్నా ఎమ్మార్వో గారికే జవాబుదారీతత్వం ఇచ్చినట్లైతే రైతుకు మేలు జరుగుతుంది. ఈ విధంగా చేయడం వల్ల రైతులకు చాలా తొందరగా పట్టేదారు పాస్ పుస్తకాలు వచ్చే అవకాశముంటుందని మిమ్మల్ని కోరుతున్నాను.

అంతే కాకుండా, మా విశాఖ పట్టణంలో మూడు రెవెన్యూ డివిజన్‌లున్నాయి. దానిని నాలుగు నుంచి అయిదు వరకు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. మధుసూదన్ (గుంతకల్)ః అధ్యక్షా, పరిపాలనా సౌలభ్యం కొరకు కలెక్టర్లకున్న suo-moto రివిజన్ పవర్స్‌ను ఆర్డీఓలకివ్వడం, ఏది ఏమైనప్పటికీ పట్టేదారు పాస్ పుస్తకాల జారీలో జాప్యంతో పాటు అనేక అవకతవకలు జరుగుతున్నాయి. అక్కడున్న తహశీల్దార్ ఆ బుక్కులో ఒక మాట రాస్తే బక్క చిక్కిపోయిన రైతులను ఆ ఆఫీసు చుట్టూ తిప్పుకోవడం, వాళ్ల పేరు మీద మార్చుకోవడం చాలా ఇబ్బంది కరంగా ఉన్నది. ఇలాంటి తప్పులు జరిగినప్పుడు ఆ తప్పు చేసిన అధికారి మీద కఠినంగా శిక్ష తీసుకుంటే తప్ప ఈ రోజు పట్టేదారు పాస్ పుస్తకాలకు ఒక విలువ రాదు. పట్టేదారు పాస్ పుస్తకాలకు దాదాపు రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌లో ఇచ్చే పత్రాలతో సమానంగా దానికి వ్యాల్యూ తీసుకొని రావాలనంటే కచ్చితంగా జరుగుతున్న అవకతవకలనన్నింటిని తగ్గించేసి రెవెన్యూ అధికారులు గాని లేదంటే దానికి సంబంధించిన అధికారులెవరైతే తప్పు పట్టేదారు పాస్ పుస్తకాలిస్తున్నారో లేదంటే వేరే దురాలోచనతో పట్టేదారు పాస్ పుస్తకాన్ని మారుస్తున్నారో వారి మీద కఠిన చర్యలు తీసుకునే విధంగా ఇదే బిల్లులో ప్రవేశ పెట్టాలని నేను ప్రభుత్వానికి మనవి చేసుకుంటున్నాను.

డా. ఎన్.రఘువీరా రెడ్డిః అధ్యక్షా, ఏకగ్రీవంగా ఈ బిల్లుకు ఆమోదం తెలిపినందుకు గౌరవ సభ్యులందరికీ ధన్యవాదాలు. అదే విధంగా, బిల్లుకు సంబంధం లేకపోయినా కూడా సభ్యులు కొన్ని మంచి సూచనలు చేశారు. పట్టేదారు పాస్ పుస్తకాలు ఇంకా రాని వారున్నారు, వారందరికీ త్వరితగతిన ఇవ్వాల్సిన అవసరమున్నది. మ్యుటేషన్స్ ఇంకా చాలా జరగనివి ఉన్నాయని, అదే విధంగా పేద వారికి ఏవైతే

భూములిచ్చామో వాళ్ల పొసెషన్ లేకుండా పెద్ద వాళ్ల చేతుల్లోకి పోయాయని అనేకమైన అంశాలతో కూడిన సలహాలిచ్చారు. వీటన్నింటికి రెవెన్యూ సదస్సులు బాగా సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. గౌరవ సభ్యుల సూచనల మేరకే వచ్చే జనవరి 16వ తేదీ నుంచి ఫిబ్రవరి చివరి వరకు ప్రతి హ్యాంలెట్‌లో కూడా not Revenue village level ప్రతి హ్యాంలెట్‌కు ఒక తహశీల్దార్, డెప్యూటీ తహశీల్దార్, ఆర్.ఒ, వి.ఆర్.ఓ, సర్వేయర్‌లు ఉండటంతో పాటు ఐకెపికి సంబంధించి వాళ్లు కూడా ఈ మధ్యనే సర్వే చేశారు. బీదవారికి ఏదైతే దాదాపు 57 లక్షల ఎకరాల భూమినిచ్చామో ప్రత్యేకించి దళితులకు సంబంధించి అన్యాక్రాంతమైనవి కూడా వచ్చాయి, కొన్ని ఇబ్బందులు కూడా ఉన్నాయి, ఇటువంటి వాటన్నింటిని చూడటానికి మీ సేవ అనేటటువంటిది గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతిష్టాత్మకంగా మొదలు పెట్టారు. ఎవరైనా రైతు నేరుగా మీ సేవ సెంటర్‌కు వెళ్లి ప్రిస్క్రైబ్ చేసినటువంటి ఫీజు కట్టినట్లైతే పదిహేను నిమిషాలలో ఇచ్చే సర్టిఫికేటు, ఒక రోజులో ఇచ్చే సర్టిఫికేటు, కొన్ని స్టాచ్యుటరీ ఆబ్లిగేషన్స్ కూడా అందులో ఉంటాయి. ఏప్రిల్ మాసానికల్లా మీ సేవ ప్రోగ్రాంను రాష్ట్రమంతటా అమలు చేయాలని ప్రయత్నిస్తున్నాం. చిత్తూరు జిల్లాలో ఇప్పటికే మొదలు పెట్టాం, త్వరలోనే కృష్ణా జిల్లా మరియు ఖమ్మం జిల్లాలో మొదలు పెట్టబోతున్నాం. అటువంటి వెసులు బాటు చేయడానికి మా శాఖకు సంబంధించిన రాకార్డులన్నీ అప్‌డేట్ చేయాల్సిన అవసరమున్నది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని రెవెన్యూ సదస్సులు నలభై అయిదు రోజులు నిర్వహించాలనుకుంటున్నాం. మొత్తం ఒక టీంను పంపించి చేయబోతున్నాం. All political parties, all representativesను నేను రిక్వెస్ట్ చేస్తున్నాను మాతో సహకరించండి, ఇప్పటికే రెండు, మూడు రెవెన్యూ మీటింగులు పెట్టుకున్నాను. ఫైనల్‌గా ముఖ్యమంత్రి గారి దగ్గర కూర్చొని ఒక్కొక్క అసెంబ్లీ కాన్‌స్టిట్యూయెన్సీ నుంచి ఒక్కొక్క డెప్యూటీ కలెక్టర్ లేదంటే స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ వెళ్లి అంటే ఏదో వెళ్లాం, వచ్చామని కాకుండా లాజికల్‌గా వీలున్నంతవరకు రెవెన్యూ సమస్యలన్నీ పరిష్కారం చేయడానికి చాలా పెద్ద ఎత్తున చేపడుతున్నామని గౌరవ సభ్యులకు చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను.

అదే విధంగా, సర్వేయర్స్ కొరత అని సభ్యులు చెప్పారు. దీని గురించి ఇప్పటికే APPSC కి పోస్టులు ఫిలప్ చేయమని లెటర్ రాయడం జరిగింది. వాళ్లు ఫిలప్ చేస్తే ఆ సమస్య కూడా పరిష్కారమవుతుంది. అదే విధంగా, యూనిక్ నంబర్స్ పద్ధతిలో పట్టేదారు పాస్ పుస్తకాలివ్వాలి, చాలా బోగస్ పాస్ పుస్తకాలున్నాయని అంటున్నారు. దీనిని తగ్గించడానికి ఇప్పటికే నాలుగైదు జిల్లాలను ఎంపిక చేసి పన్నెండు సెక్యూరిటీ ఫీచర్స్‌తో కూడుకున్నటువంటిది మింట్ వారితోనే తయారు చేయబడిన ప్రింటింగ్ మిషన్‌తోనే ప్రింట్ చేయించి అయిదు జిల్లాలలో ఇవ్వబోతున్నాం. భవిష్యత్తులో బోగస్ పట్టేదారు పాస్ పుస్తకాలు ఇవ్వడానికి అవకాశం లేని పరిస్థితి వస్తున్నది.

అదే విధంగా, తహశీల్దార్ మరియు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను అనుసంధానం చేయాలని గౌరవ సభ్యులు సూచించారు. ఇప్పటికే వరంగల్, చిత్తూరు మరియు ఈస్ట్ గోదావరిలో ఈ అనుసంధానం చేసే కార్యక్రమాన్ని పైలట్ బేసిస్ కింద మొదలు పెట్టాం. దీనికి సంబంధించి కొన్ని ఇబ్బందులు కూడా ఎదురవుతున్నాయి. ఈ పద్ధతి కర్నాటకలో చాలా ఎఫెక్టివ్‌గా నడుస్తున్నది. త్వరలోనే రాష్ట్రమంతటా ఈ రెండింటినీ అనుసంధానం చేసే కార్యక్రమాన్ని కూడా టేకప్ చేస్తాం. అదే విధంగా, ఆర్డీఓ గారు టైటిల్ డీడ్ ఇచ్చే అధికారాన్ని తహశీల్దార్‌కు ఇవ్వాలంటున్నారు.

సా.5.30

అందువల్ల ఆ టైమ్ లేదా అ ఇబ్బందులను తొలగించడానికి ఏదైనా వేరే మార్గం ఉందా అన్నది చూడడం జరుగుతుంది. అర్బన్ మండలాల గురించి అడిగారు. It is under active consideration. Very shortly Finance Ministerతో, ముఖ్యమంత్రి గారితో రెవిన్యూశాఖ తరఫున కూర్చుని మాట్లాడి వాటిని కూడా సాల్వ్ చేయడానికి ప్రయత్నం చేస్తాను. సభ్యులు మంచి సూచనలు చేశారు. రెవెన్యూ శాఖలో చేపట్టాల్సిన మార్పుల గురించి ఇప్పుడే ఇనీషియేట్ చేయడం జరిగింది. రాబోయే రోజుల్లో గ్రౌడ్ లెవల్లోకి వెళతాం. కాబట్టి, మీ అందరి సహకారం ఉండాలని కోరుతున్నాను. ఈ బిల్లు వికేంద్రీకరణ దిశగా ఉంటుంది. కలెక్టర్ దగ్గర ఉన్న అధికారాన్ని బీదవారికి అందుబాటులోకి తీసుకురావడానికి ఉపయోగపడుతుంది. ఫిర్యాదు లేకపోతే రివిజన్ని ఆర్.డి.ఓ. దగ్గర చేసుకోడానికి వీలు కల్పించే విధంగా తీసుకువచ్చిన ఈ బిల్లుని అందరూ ఏకగ్రీవంగా ఒప్పుకొన్నందుకు నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Rights in Land and Patttadar Pass Books (Amendment) Bill 2011 be taken into consideration".

(PAUSE)

The Motion was adopted and the bill was considered.

<u>CLAUSE 2, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE</u>

MR.SPEAKER: Now, the question is:

"That Clause 2, Clause1, Enacting Formula and Long Title do stand part of the bill".

(PAUSE)

The Motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the bill.

SRI N. RAGHUVEERA REDDY (Minister for Revenue): I beg to move :

"That the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill 2011 be passed".

MR.SPEAKER: Motion moved. The question is:

"That the Adnhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill 2011 be passed".

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

## 3. 2011, ఆంధ్రప్రదేశ్ భూమి లైసెన్సు పొందిన వ్యవసాయదారుల బిల్లు

**(2011, సం.పు ఎల్.ఎ. బిల్లు నెం.7) (ఆమోదించబడినది)**

SRI N.RAGHUVEERA REDDY (Minister for Revenue): "That Andhra Pradesh Land Licensed Cultivators Bill, 2011 (L.A.Bill No. 7 of 2011) be taken into consideration.

MR.SPEAKER: Motion moved:

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, శ్రీమతి ఇందిరాగాంధీ గారు, పి.వి.నర్సింహారావు గారు భూ సంస్కరణల విధానాన్ని తీసుకురావాలన్న ఆలోచనకు పూనుకొన్న తరువాత ఇది మరొక ముందడుగు. ఇంతవరకు 'కౌలు రైతులు' అని అనే వారం. ఇక నుండి వారిని 'సాగు రైతులు' అంటున్నాం.

అధ్యక్షా, సారీ నేను ఈ బిల్‌ని ఇంట్రడ్యూస్ చేయలేదనుకొంటాను.

MR.SPEAKER: That is over. You have already introduced…..

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఒక కోటి 25 లక్షల మంది రైతులు ఉన్నారు. అనధికారికంగా 24 లక్షల మంది సాగు రైతులు ఉన్నారని మా దృష్టికి వచ్చింది. కొంత మంది 25 లక్షలని, మరి కొంత మంది 30 లక్షల మందని అంటుంటారు. ఆ సంఖ్యతో విభేదించాల్సిన అవసరం లేదు. భూ యజమాని ఈ రోజు సేద్యం చేయడమనేది చాలా ఇబ్బంది కరమైన విషయం. కోటి 25 లక్షల మంది రైతుల్లో కోటిమంది రైతులకు బ్యాంకుల నుండి సబ్సిడైజ్డ్ లోన్లు వచ్చినా, అప్పు వచ్చినా, పంట పోతే క్రాప్ ఇన్స్యూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీలు, సబ్సిడైజ్డ్ విత్తనాలు వారందరికీ లభించినా, సబ్సిడైజ్డ్ మెకనైజ్డ్ ఎక్విప్‌మెంట్స్ వంటివి ఇచ్చినా, లేక సబ్సిడీతో కూడుకొన్న ఎరువులు లభించినా, ఇప్పటికీ వారికి ఇబ్బందిగానే ఉంది. ఇటువంటివేవీ రాని, సాగు రైతుని ఈ రోజు సేద్యంలో కొనసాగమంటే, చాలా కష్టంగానే ఉంది. మారిన, మారుతున్న సామాజిక, ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా అనేక మంది భూ యజమానులు అటు ఉద్యోగాలకో, లేక పట్టణాలకు వ్యాపార నిమిత్తం వెళుతున్నప్పుడు ఆ భూములు తప్పని పరిస్థితుల్లో సాగు రైతులు చేయాల్సిన పరిస్థితి ఎదురౌతోంది. సాగు రైతులు వ్యవసాయం చేసుకొనే విధంగా ఒక కార్డియల్ అట్మాస్ఫియర్‌ని మనం ఈ రోజు క్రియేట్ చేయలేకపోతే, భూములు బీడుగా మారిపోయే ప్రమాదం ఉంది. ఫుడ్ సెక్యూరిటీకి ప్రమాదం వచ్చే అవకాశం ఉంది. భూమి అనేది చాలా సెన్సిటీవ్ సబ్జక్ట్. భూమికి సంబంధించి ఏమి టచ్ చేయాలన్నా ఒకటికి పది సార్లు ఆలోచించాలి. సాగు రైతులకు ఒక చట్ట భద్రత ఇవ్వాలంటే, దేశంలోని ఏ రాష్ట్రం కూడా సాహసం చేయలేకపోయింది. పెద్దలు రాజశేఖరరెడ్డి గారు, రోశయ్య గారు ముఖ్యమంత్రులుగా ఉన్నప్పటి నుండి మేం ప్రయత్నాలు చేసే, ఏ విధంగా దీన్ని చేస్తే బాగుంటుందా అని ఆలోచించాం. సాగు రైతులకు ఒక వెసులుబాటు కల్పించాలని వ్యవసాయ శాఖ మంత్రిగా నేను, ఆనాడు రెవిన్యూ మంత్రిగా ఉన్న ధర్మాన ప్రసాదరావు గారూ కలిసి, ఆనాడు ఉన్న క్యాబినెట్ సబ్ కమిటీలో చర్చించాం. న్యాయ శాఖ వారితో కూడా మేము సంప్రదించడం జరిగింది. ఆ రోజు 'రైతు మిత్ర గ్రూప్స్' లేక కొన్ని సంఘాలుగా చేసి వీరికి అప్పులు ఇప్పించే ప్రయత్నం చేశాం. బ్యాంకు వారు 'లోన్స్ తీసుకొనే వారు సాగు రైతులా ? కాదా? అని విషయం ధృవీకరించాలని, ఆ విధంగా ప్రభుత్వం నుండి ధృవీకరణ పత్రాలు తెచ్చినప్పుడే గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రిగా కిరణ్‌కుమార్ రెడ్డి గారు పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత, సాగు రైతుల్లో ఎస్.సి., ఎస్.టి. మరియు

బలహీన వర్గాల వారే ఎక్కువగా ఉన్నందున, వారికి భద్రతను కచ్చితంగా కల్పించాల్సి ఉన్నందున ఈ కార్యక్రమాన్ని చేశాం. అదే విధంగా భూ యజమానికీ ఎటువంటి ఇబ్బంది రాకుండా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. ఈ రెండూ రాజీ లేని అంశాలే. భూ యజమానికి సంబంధించిన హక్కుపై ఈగ కూడా వాలకుండా చూడడం ఒకటి, సాగు రైతులు పూర్తి రక్షణ ఇవ్వాలనేది రెండవది. ఈ రెండు అంశాలను పరిగణలోకి తీసుకొని మొదట ఒకటి డ్రాఫ్ట్ తయారు చేశాం. దీన్ని పబ్లిక్ డొమైన్‌కి పెట్టాం. రాష్ట్ర స్థాయిలో డిస్కస్ చేశాం. రెండు సందర్భాలో నా లెవల్లోనే మీటింగ్స్ పెట్టి అన్ని రాజకీయ పార్టీలతో మాట్లాడ్డం జరిగింది. జిల్లా పరిషత్, మండల పరిషత్తుల్లో రిజల్యూషన్స్ కూడా అయ్యాయి. ఆర్.డి.ఒ.లు, కలెక్టర్స్ పబ్లిక్ హియరింగ్ చేశారు. ఇవన్నీ జరిగిన తరువాత, గత ఆరు మాసాల క్రితం ఒక ఆర్డినెన్స్‌ని తీసుకురావడం జరిగింది. ప్రతి గ్రామంలో కూడా గ్రామ సభలను నిర్వహించి Loan eligibility and other benefit cards దాదాపు 5లక్షల70వేల మందికి ఇవ్వడం జరిగింది. ఈనాటికి లక్షా 20 వేల మందికి, రూ.350 కోట్ల పంట ఋణాలను బ్యాంకుల ద్వారా వారికి ఇప్పించడం జరిగింది. It is only a humble beginning. ఈ రోజు మీ అనుమతి నిమిత్తం బిల్‌ని ఈ శాసన సభ ముందుకు తీసుకురావడం జరిగింది. చాలా మంది న్యాయ కోవిదులతో ఈ బిల్ డ్రాఫ్ట్‌పై చర్చించడం జరిగింది. జస్టిస్ జీవన్‌రెడ్డి గారు వ్రాతపూర్వకంగా కూడా ఆయన కామెంట్స్ తెలిపారు. భూ యజమానికి, సాగు రైతుకి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఇరువురికి ఉపయుక్తంగా ఉండేట్లు దీన్ని తీసుకురావడం జరిగింది.

సా.5.40

అడ్వకేట్ జనరల్‌తో యివ్వడం జరిగింది. నేను ప్రజలందరినీ కోరేది యిదే విషయాన్ని జైతీఘోష్ కమిషన్ రిపోర్టులోగాని, అదే విధంగా కెఆర్ సి రిపోర్టులో గాని, ఈ చట్టం తీసుకురావాలని సూచన చేసియు న్నారు. దయచేసి నేను గౌరవ పెద్దలందరినీ కోరుతున్నాను. ఈ చట్టం చాలా అవసరం, భవిష్యత్తుకు, సాగు రైతులకు, అందరికీ చాలా అవసరం, భూ యజమానులకు అవసరం, జాతికి అవసరం . అందులో భారత దేశం ఎక్కువ భాగం మన రాష్ట్రం మీద ఆధారపడి వుంది కాబట్టి దయచేసి అందరూ కూడా ఈ బిల్లును ఏకగ్రీ వంగా ఆమోదించాలని నేను పెద్దలందరినీ కోరుతున్నాను.

శ్రీ ఎం. లింగా రెడ్డి (ప్రొద్దటూర్): అధ్యక్షా, ధన్యవాదాలండీ. దేశంలో స్వాతంత్ర్యానంతరం వ్యవ సాయం మీద ఆధారపడిన కుటుంబాలు 80 నుండి 66 శాతానికి పడిపోయాయి. వ్యవసాయదారులు, వ్యవ సాయ రైతులు పూర్తి సంక్షోభంలో వున్నారు. వందల వేల సంఖ్యలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అందులో ఈ దేశంలో రైతుల ఆత్మహత్యల విషయంలో మన రాష్ట్రమే ప్రథమ స్థానంలో వుంది. మన రాష్ట్రంలో పంటలు సరిగా రాక, పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధరలు రాక, పంట బీమా సరిగా రాక రాష్ట్రంలో రైతులు క్రాప్ హాలిడే ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా కౌలు రైతు భూమి జోలికి కూడా పోలేని పరిస్థితులు న్నాయి. ఈ రోజు ఈ కౌలు చట్టం వచ్చిన తర్వాత భూ యజమాని తమ భూములు గుత్తదారులకు పోతాయే మోనన్న అనుమానంతో ఈ రోజు భూమిని కౌలుకు యిచ్చే పరిస్థితి కూడా వుండటం లేదు. అందుచేత కౌలు రైతు వ్యవసాయ కూలీగా మారలేక , రైతుగా మనలేక మధ్యలో ఉట్టికి స్వర్గానికి ఎక్కలేని దుర్భర స్థితిలో వున్నారు.

ఈ చట్టం రైతుకు మేలుకంటే, ఎక్కువ కీడు చేసిందేమోనన్న అనుమానం కలుగుతోంది. రైతులు నేడు అప్పులు తీర్చుకోలేక,అవమానాలు పడలేక ఎక్కువగా ఆత్మహత్యలపాల్పడుతున్నట్లుంది. అప్పుల ఊబిలో కూరుకుపోయిన వారు పైకి చేరుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. నేషనల్ సర్వే ప్రకారం ఇతర రాష్ట్రా లలోఅప్పుల ఊబిలో చేరిన వారు దాదాపు 48.7 శాతం వుంటే, మన రాష్ట్రంలో 88 శాతం వున్నారంటే, యిది చాలా బాధాకరమైన విషయం. మంత్రి గారు 26 లక్షల మంది కౌలు రైతులు వున్నారని చెబుతున్నారు. కాని అధ్యక్షా, మాకు తెలిసిన సమాచారం ప్రకారం దాదాపు 5 లక్షల మంది రైతులకు మాత్రమే గుర్తింపు కార్డులు యివ్వడం జరిగింది. అయితే మంత్రి గారు చెప్పిన లెక్కల ప్రకారం అయినా యింకా 21 లక్షల మంది రైతు లకు కౌలు గుర్తింపు కార్డులు యివ్వాల్సి వుంది. ఈ రోజు మనకు తెలిసి కోనేరు రంగారావు కమిషన్, జైట్లీ కమి షన్ అంటున్నారు. మరి స్వామినాథన్ కమిషన్, హుడా కమిషన్ అవి ఏమయ్యాయి? ఆ కమిషన్స్ యిచ్చిన నివేదికలను మీరు ఎందుకు అమలు చేయలేదు. మరి ఈ చట్టం అమలు విషయమై మన ప్రభుత్వం కేంద్రం మీద ఎందుకు ఒత్తిడి తీసుకు రాలేకపోయిందని తమ ద్వారా అడుగుతున్నాను. ఇందులో చాలా యిబ్బందు లున్నాయి. కౌలుదారులు ఎక్కువమంది వున్నప్పటికీ అధికారులు ఎన్యుమరేషన్ చేయడంలో పూర్తి స్థాయిలో పనిచేయలేకుండా వున్నారు. కౌలుదారులు ఎక్కువ వున్నప్పటికీ చట్టపరంగా యిబ్బందులున్నప్పటికీ, కేవలం వ్రాతపూర్వకమైన కౌలు అగ్రిమెంటే కాకుండా, మౌఖికంగా వున్నటువంటి ఓరల్ అగ్రిమెంట్ కూడా చెల్లుతుంది కాబట్టి, అలాంటి మౌఖిక అగ్రిమెంట్ ఏ రైతులు, ఏ భూమి యజమానుల వద్ద వుంది అన్న విషయాలు తెలి యక యిబ్బందులు పడుతున్నారు. రైతులు చాలా నష్టపోతున్నారు. అంతేకాకుండా ఈ రోజు దీర్ఘ కాలిక ఋణాలు భూ యజమానులకే యివ్వాలి, కేవలం పంట ఋణాలు మాత్రమే కౌలు రైతులకు యివ్వాలని వుంది. కనీసం 5 సంవత్సరాలు, 10 సంవత్సరాలు లీజుకు తీసుకున్నటువంటి వారికి దీర్ఘ కాలిక ఋణాలు యివ్వడం గాని, ట్రాక్టర్స్ గాని యివ్వాలి. ఇన్స్యూరెన్సు, పంట నష్టం లేక ఫర్టిలైజర్స్ గాని, పెస్టిసైడ్స్ మాత్రమే యిస్తున్నారు. అవి కాకుండా కౌలు రైతులకు వ్యవసాయ పరికరాలను యిచ్చే విధంగా ఈ చట్టంలో లేదు. దానిని కూడా ఈ చట్టంలో చేర్చవలసిందిగా నేను కోరుతున్నాను. కౌలు రైతు పంట పండక నష్టపోతే, ప్రభు త్వమే కొంత భాగాన్ని కాని, లేకపోతే పూర్తి భాగాన్ని కాని ప్రభుత్వమే భరించే విధంగా ఈ చట్టంలో అంశంగా చేరిస్తే బాగుంటుందని నేను తమ ద్వారా కోరుతున్నాను. అలాగే మిగిలిన రైతులందరికీ కూడా గుర్తింపు కార్డు లను యిచ్చి వారికి వెసులుబాటు కల్పించవలసిందిగా తమ ద్వారా మంత్రి గారికి మనవి చేస్తూ. నాకు అవ కాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**(గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ (పిఠాపురం): అధ్యక్షా, ధన్యవాదాలండీ. ఈ బిల్లును నేను సమర్థిస్తు న్నాను. చాలా సంవత్సరాల నుంచి కౌలు చేసుకుంటున్న చిన్న, సన్నకారు రైతులందరికీ ప్రభుత్వం నుంచి అందరికీ అంత తేలికగా సహాయం అందక యిబ్బందులు పడుతున్నారు. అటువంటి వారికి బ్యాంకుల నుంచి గాని, ప్రభుత్వం నుంచి గాని సహాయం అందే విధంగా ఈ లైసెన్సు కార్డులను అందజేసేందుకు ఈ బిల్లు తీసుకు రావడం జరిగింది. అయితే క్షేత్ర స్థాయిలో ఈ బిల్లుపై అనేక అపోహలు, అనుమానాలను అందరూ వ్యక్తం చేయడం జరుగుతోంది. ఈ బిల్లును అర్థం చేసుకునేందుకు కొంత సమయం పడుతుంది. ఈ లైసె న్సులు యిచ్చిన తర్వాత , ఆర్డినెన్సు పాస్ చేసిన తర్వాత మాకు లైలా తుఫాను, జల తుఫాను వచ్చినప్పుడు , అక్కడ నిర్వహించబడుతున్న మీటింగులకు వచ్చిన కౌలు రైతులు అక్కడికక్కడే లైన్లలో తమ పేర్లను నమోదు చేయించుకుని ఈ లైసెన్సు కార్డులను కొందరు పొందడం జరిగింది. అంతేగాని ఎక్కడా కూడా కౌలు రైతుల

పేర్లు నమోదు చేయించుకున్నట్లు లేదు. దానితో ల్యాండు లార్డ్స్ తమ హక్కులు ఏమౌతాయోనని అనుమానప డుతున్నారు. మరి అలాంటి సందర్భంలో ల్యాండు లార్డ్స్ తమ భూములను కోల్పోరని, హక్కులకు కోల్పోరనే విధంగా నమ్మకాన్ని వారికి కల్పించాల్సిన అవసరం ఎంతైనా వుంది. అలాగే లైసెన్సు కార్డు హోల్డర్స్ అయిన కౌలు రైతులకు కూడా ఈ కార్డులు తమకు బాగా ఉపయోగపడతాయనే నమ్మకాన్ని మనం కలిగించాల్సి వుంది.

ఈ రోజున మన ఉప ముఖ్యమంత్రి గారు 2011 సంవత్సరంలో జిల్లాల వారీగా ఖరీఫ్ సీజన్‌లో రిజిష్టర్ అయిన కౌలుదారులకు, రైతులకు జారీ చేసిన కార్డులు, పంపిణీ చేసిన పంట వివరాల పట్టిక కూడా యివ్వడం జరిగింది. ఇందులో ఇంచుమించుగా 55 లక్షల85 వేల 984 మంది అప్లై చేసుకుంటే 5లక్షల 70 వేల 147 మందికి ఈ కార్డులు ఇష్యూ చేయడం జరిగింది. అయితే ఇందులో ఒక లక్షా 30 వేల 133 మందికి రూ. 2 కోట్ల 70 లక్షల ఋణాలు యిప్పటి వరకూ పంపిణీ చేయడం జరిగింది. ఈస్టు గోదావరికి సంబంధించి 66 వేల791 దీనికి అదనంగా యింకా చేరాయి సార్. మా లెక్క ప్రకారం 88 వేల వరకూ వుంది సార్. నా నియోజక వర్గంలో 8 వేల 800 మంది కౌలు రైతులు వున్నారు. అందులో కేవలం 800 మందికి మాత్రమే యిప్పటి వరకూ పదే పదే మీటింగ్స్‌లో బ్యాంకర్స్‌తో చెప్పి, జిల్లా లెవెల్ మీటింగ్స్‌లో బ్యాంకర్స్‌తో పెద్దగా ప్రస్తావించడం జరిగింది. అయినప్పటికీ కేవలం 800 మందికి మాత్రమే ఋణాలను పంపిణీ చేయడం జరిగింది. దీని వల్ల కౌలు రైతులకు ఋణాలు అందక పంటలు పండించలేక రైతులు యిబ్బంది పడే అవకాశం వుంది. రాష్ట్ర స్థాయిలో కౌలు రైతులందరికీ ఋణాలు మంజూరు చేయడంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని, ఋణాలు పంపిణీ కి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అంతేగాకుండా భూ యజమానులందరికీ నమ్మకం కలిగించేలా చేయాలన్నది నా విజ్ఞప్తి సార్. ఎందుకంటే టెనెన్సీ యాక్టుకు సంబంధించి దీనిలో కొన్ని సవరణలు చేయవలసిన అవసరం వుంది. లేకపోతే లీగల్‌గా న్యాయపరంగా చాలా యిబ్బందులు వచ్చే అవకాశం వుంది. ఇప్పటి వరకూ భూ యజమానులకు కౌలు రైతులు ఒక నమ్మకంతో పోతున్నారు. వారందరికీ ఏ విధమైన యిబ్బందీ కలుగదనే ఒక నమ్మకంతో వారంతా వ్యవసాయం చేయడం జరుగుతోంది.

సా.5.50

ఎప్పుడైతే ఇది వచ్చిందో కొంత అభద్రత వచ్చి కొంత మంది కౌలుకు ఇవ్వడం మానుకున్న పరిస్థితులున్నాయి. ఇది లేకుండా, ఏ ఉద్దేశంతోనైతే ప్రభుత్వం ఈ చట్టాన్ని ప్రవేశ పెట్టిందో ఆ ఉద్దేశం పూర్తిగా నెరవేరాలంటే రైతులకు నమ్మకం కలిగించాలి. మినిష్టర్ గారు మాజిల్లాకు వచ్చినపుడు వారు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. చాలా మంది అభిప్రాయాలను, సూచనలను వారు తీసుకోవడం జరిగింది. అక్కడ క్షేత్ర స్థాయిలో వుండే రైతులు గానీ, కౌలుదారులు గానీ వారి దృష్టికి కొన్ని విషయాలు తీసుకురావడం జరిగింది. ఈ రెవెన్యూ రికార్డులలో కొన్ని కాలమ్స్‌కు మార్పులు చేయకపోయినట్లయితే కొన్ని రకాల వివాదాలకు తావిచ్చే ఆస్కారం వుంది. ఇప్పటి వరకు లేని ఒక చట్టాన్ని చేసి లైసెన్స్డ్ హోల్డర్స్‌గా గుర్తిస్తూ అఫీషియల్‌గా ఒక కార్డును ఇస్తున్న సందర్భంలో 10-1 అడంగల్‌లో కౌలు రైతుల కాలమ్ ఉండవలసిన అవసరం వుందని నాకున్న అభిప్రాయాన్ని మీకు తెలియజేస్తున్నాను. రాబోయే రోజుల్లో రెవెన్యూ రికార్డులలో మార్పులు తీసుకురావలసిన అవసరం ఉంటుంది. టెనెన్సీ యాక్ట్‌లో మార్పులు తీసుకురావలసిన అవసరం ఉంటుంది. వీటిని చేయకపోతే చాలా ఇబ్బందులు వస్తాయి. ఏ ఉద్దేశంతో చట్టాన్ని తీసుకొచ్చామో ఆ ఉద్దేశం నెరవేరక ఇబ్బందులు, వ్యాజ్యాలు, సమస్యలు ఎక్కువ అయ్యే పరిస్థితి వుంది. ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒక మంచి చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ చట్టం యొక్క ప్రతిఫలాలు చిన్న, సన్నకారు, పేద, బడుగు

బలహీన వర్గాలకు చెందిన వ్యవసాయదారులందరికీ అందేలా, భూ యాజమాన్య హక్కులకు ఏ విధంగానూ భంగం కలగకుండా వుండేలా చూడాలని తెలియజేస్తూ ఈ బిల్లును సమర్థిస్తున్నాం . ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ కె. కన్నబాబు ః అధ్యక్షా, ఇది రాష్ట్రంలో ఒక సంచలనాత్మకమైన నిర్ణయం . కౌలుదారులందరినీ గుర్తించి వారికి హక్కులు కల్పించాలని ముఖ్యమంత్రి శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డి గారు తీసుకున్న ఈ నిర్ణయం దేశంలో మొట్టమొదటి రాష్ట్రంగా మనం నిలబడడానికి కారణమైంది. కమ్యూనిస్టు పాలిత రాష్ట్రాలలో కూడా ఇంతటి సాహసోపేతమైన నిర్ణయం చేసినట్లు కనిపించదు. గతంలో ఎప్పుడైనా సరే వరదల వల్ల, అతివృష్టి వల్ల, అనావృష్టి వల్ల పంటలు నష్టపోయినపుడు కౌలు రైతులు ఆ నష్టమంతా భరించవలసి వచ్చేది. ప్రభుత్వం నుంచి ఏదైనా కొంచెం పరిహారం వస్తే అది భూ యజమానులకే అందే పరిస్థితి వుండేది. నిజంగా సాగు చేసే రైతులకు పెట్టుబడులకు రుణాలు దొరకని పరిస్థితి వుండేది. అయితే ఈ నిర్ణయం తీసుకోవడం వల్ల ఈ రోజు కౌలు రైతులకు ఒక రక్షణ వచ్చిన పరిస్థితి వుంది. బహుశా గతంలో ఇంతటి నిర్ణయం ఎప్పుడూ చేయకపోవడానికి కారణమేమంటే – ఇలా నిర్ణయాలు తీసుకుంటే భూయాజమాన్య హక్కులకు సంబంధించిన ఇబ్బందులు వస్తాయేమోనన్నది ఒక కీలకాంశంగా ఉండేది. దీనిపై నిర్ణయం తీసుకున్నపుడు మన రెవెన్యూ మంత్రివర్యులు రఘువీరారెడ్డి గారు తూర్పు గోదావరి జిల్లాకు వచ్చి ఒక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆ సందర్భంగా మేమందరమూ కూడా మాకున్న అనుమానాలు, అభిప్రాయాలు చెప్పడం జరిగింది. భూ యజమానులలో ఇప్పటికీ కొన్ని అపోహలు తొలగిపోకుండా వున్నాయి. మా దగ్గర రెవెన్యూ రికార్డులలో కౌలుదార్ల పేర్లు రాస్తున్న పరిస్థితి ఈనాటికీ వుంది. ఈ సమస్యను మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లినపుడు ఆయన చాలా స్పష్టంగా చెప్పారు. ఎవరైనా సరే 10–1అడంగల్‌లో గానీ మరో చోట గానీ వీటిని నమోదు చేస్తే సంబంధిత ఉద్యోగుల మీద, అధికారుల మీద చర్యలు తీసుకుంటామని చెప్పారు. దీనికి సంబంధించి స్పష్టమైన ఆదేశాలేమీ రాలేద ంటూ రెవెన్యూ రికార్డులలో నమోదు చేస్తున్న పరిస్థితి క్షేత్ర స్థాయిలో ఇంకా కనిపిస్తోంది. ఈ టెనెంట్ ఫార్మర్స్‌కు –భూ యజమానులకు వివాదం వస్తే దాని పరిష్కారం ఎలా అన్నదానిపై సరైన ప్రచారం జరగడం లేదు. దీనిపై భూ యజమానులకు పూర్తి అవగాహన కల్పించవలసిన అవసరం వుంది. ఎందుకంటే తమ భూ యాజమాన్య హక్కులను కోల్పోతామనే భావన చాలా చోట్ల వుంది. ఈ చట్టం వచ్చిన తర్వాత – మీరు గనుక కౌలు రైతులుగా నమోదు చేయించుకుంటే మీకు మా భూములను కౌలుకు ఇవ్వమని పెద్ద పెద్ద భూస్వాములు అంటున్న పరిస్థితి కనిపిస్తోంది. అనవసరమైన వివాదాలలోకి వెళ్లవలసి వస్తుందేమోననే భావనతో, వాళ్ల భూమి హక్కులను వదులుకోవలసి వస్తుందేమోననే ఆందోళన కొంతమందిలో ఉంది. మీరు కౌలు రైతులుగా నమోదై వుంటే మీకు భూములు కౌలుకు ఇవ్వం, మా వివరాలు నమోదు గాకుండా ఉంటే మీకిస్తామనే పరిస్థితి ఉందంటే ఇంకా అవగాహన పెరగవలసిన అవసరం వుందనే విషయాన్ని మీదృష్టికి తీసుకొస్తున్నాను.

ఇది పూర్తిగా విజయవంతం కావాలంటే బ్యాంకుల పాత్ర చాలా ఉంది. అన్ని జిల్లాలలో దీని పట్ల బ్యాంకులు సుముఖంగా లేవనే విషయం మనకు అర్థమవుతోంది. ఇచ్చిన నోటులో చూస్తే తూర్పు గోదావరి జిల్లాలో 66791 మంది కౌలు రైతులుగా రిజిస్టరై ఉంటే ఇప్పటి వరకు ఇచ్చిన రుణాలు కేవలం రూ.12 కోట్లు . అదే ప్రక్కన వున్న పశ్చిమ గోదావరి జిల్లాలో 85809 మంది నమోదైతే వంద కోట్ల రూపాయలకు పైగా రుణాలు ఇచ్చినట్లుగా మనకు లెక్కలు చెబుతున్నాయి. పశ్చిమ గోదావరి జిల్లాలో 85 వేల మంది నమోదు చేసుకుంటే 42 వేల మందికి రుణాలు అందాయి. తూర్పు గోదావరి జిల్లాలో 66791 మంది నమోదు చేసుకుంటే కేవలం 4874 మందికి రుణాలు అందాయంటే ఎక్కడ అవగాహన లోపం వుంది, ఏ అధికారులు దీని పట్ల సుముఖంగా

లేరు, బ్యాంకులు ఎందుకు ముందుకు రావడం లేదనే విషయాన్ని ఆలోచించ వలసిన అవసరం వుందని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

మెదక్, నిజామాబాదు జిల్లాలలోని కౌలు రైతులకు రూ. 2 కోట్లు, రూ. 3కోట్లకు మించి రుణాలు అందలేదు. ఎప్పుడైతే బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి విముఖత చూపిస్తాయో అప్పుడు దీని పట్ల కౌలు రైతులకు శ్రద్ధ తగ్గుతుంది. కాబట్టి బ్యాంకులు కూడా ఈ కౌలు రైతుల పట్ల బాధ్యత వహించే విధంగా చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. భూమి హక్కులకు సంబంధించినంత వరకు ఈ వివాదాలను ఎలా పరిష్కరిస్తారు, ఎంత కాలంలో పరిష్కరించాలనే వీటన్నింటి మీద ఒక ప్రచార కార్యక్రమం లేదా అవగాహనా కార్యక్రమం పెడితే బాగుంటుందని తెలియజేస్తూ, ఇంత మంచి చట్టాన్ని తీసుకొచ్చినందుకు, దేశంలోనే మన రాష్ట్రం ఒక రోల్ మోడల్‌గా వుండేలా ఈ చట్టాన్ని తయారుచేసినందుకు ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి మా తరపున అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.యస్.యన్.ఎస్.రాజు (చోడవరం)ః అధ్యక్షా, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ చట్టాన్ని తీసుకొచ్చినా – చేసిన ప్రచారం ఎక్కువ, జరుతున్న పని మాత్రం చాలా తక్కువని చెప్పక తప్పదు. మంత్రి గారు మా జిల్లాకు వచ్చి – కౌలు రైతులందరూ సాగు రైతులై పోయారు, వారికి గుర్తింపు కార్డులు ఇస్తున్నాం, ఆ కార్డులు తీసుకొని వెళితే బ్యాంకర్స్ రుణాలు మంజూరు చేస్తారని చెప్పి పెద్దగా, అట్టహాసంగా ఒక కార్యక్రమం పెట్టారు. ప్రభుత్వం ఇచ్చిన నివేదికల ప్రకారం మా విశాఖపట్నం జిల్లాలో 15991 కార్డులు మంజూరు చేస్తే, బ్యాంకర్స్ రుణాలు మంజూరు చేసింది 2412 మందికి మాత్రమే. 13 వేల మందికి ఇంకా ఇవ్వలేదు. వీరికి రుణాలు ఇంకా మంజూరు కాలేదని వారిచ్చిన నివేదికలోనే ఉంది. కార్డులు చూపిస్తే బ్యాంకర్స్ రుణాలు మంజూరు చేస్తారని పెద్ద ఎత్తున ప్రచారం చేసినా మరి జరుగుతున్న విషయం ఈ విధంగా వుంది. కాబట్టి ప్రభుత్వానికి నేను చేసే సూచన ఏమంటే – బ్యాంకర్స్ సమావేశం పెట్టి, బ్యాంకర్స్ విల్లింగ్ తీసుకుని చేస్తే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందే తప్ప కేవలం చట్టాన్ని రూపొందించినంత మాత్రాన సాగు రైతులకు మేలు జరిగే కార్యక్రమం జరగదని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఈ చట్టం రూపొందించేటపుడు సాగు రైతులు ఎన్ని రకాలుగా ఉన్నారు, సాగు రైతులకు మేలు జరిగే కార్యక్రమం ఏమిటి తదితర విషయాలను లోతుగా అధ్యయనం చేయలేదన్నదే నా ఉద్దేశం . సాగు రైతులు కౌలుకు చేసేటపుడు సంవత్సరానికి ఒక రూ.5 వేలు, రూ.10 వేలు శిస్తు కట్టడం కోసం సాగు చేసే పరిస్థితి వున్నది. వీటన్నింటి విషయంలో చెరి సగం చేసుకోవడానికి ఆ భూయజమానితో ఒక అంగీకారానికి వచ్చి కౌలు రైతు సాగు చేసే పరిస్థితి వుంది.

కొంత మంది భూ యజమానులు వారి అవసరాల నిమిత్తం తమ భూమిని మార్ట్‌గేజ్ చేస్తే ఆ భూమిని కౌలుదారులు సాగు చేసే పరిస్థితి ఉన్నది. ఈ చట్టాన్ని రూపొందించినా దీని అమలు విషయం, బ్యాంకర్స్ సహకారం, పెస్టిసైడ్స్, సీడ్స్, పంట నష్టం తదితర వాటిని ఏ విధంగా చేస్తారనే విషయంలో స్పష్టత లోపించింది. క్షేత్ర స్థాయిలో బ్యాంకుల వ్యవహారంపై మంత్రి గారు దృష్టి సారిస్తే మంచిది. భూ యజమానులు బ్యాంకుల్లో లోన్లు తీసుకుని వుంటే, ఆ భూమిని కౌలుకు చేసే రైతు బ్యాంకుకు వెళ్లి మాకు రుణం కావాలని అడిగితే – ఆ భూ యజమాని ఆల్‌రెడీ దాని మీద రుణం పొంది వున్నారు కాబట్టి మీకు రుణం మంజూరు చేయడానికి వీలు కాదని చెప్పి బ్యాంకర్స్ అనాసక్తత వ్యక్తం చేస్తున్న విషయం యదార్థమన్నది తెలుసుకోవాలని చెబుతున్నాం.

సా.6.00

అదే విధంగా బ్యాంకర్స్ సమావేశం పెట్టి బ్యాంకర్స్‌కు రుణాలు ఇవ్వాలని చెప్పారు. వారు కౌలు రైతులకు పంట రుణాలు ఇస్తారు, భూమి గల యజమానులకు భూమి మీద ఇచ్చే రుణం ఇస్తారని చెప్పారు. క్షేత్ర స్థాయిలో అది జరగడం లేదు. కౌలు రైతులందరూ సాగురైతులయ్యారు. ఇది చాలా ప్రతిష్టాత్మకమని, చరిత్రలో జరగనిదని చెబుతున్నారు కాని అమలు జరిగే విషయంలో చాలా లోపాలున్నాయి. అవన్నీ సరిచేసి రైతాంగానికి మేలు చేసి విధంగా చిత్తశుద్ధితో చేయాలని కోరుకుంటున్నాము. పంట నష్టం కాని ఇతరత్రా ప్రభుత్వానికి వచ్చే సహాయాన్ని సాగు రైతులకు ఏ విధంగా అందచేయాలనే దానికి క్షేత్ర స్థాయిలో ఒక విధానాన్ని రూపొందించాలని కోరుకుంటూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. కిష్టారెడ్డిః అధ్యక్షా, కౌలుదారు రైతులకు లాభం చేకూర్చాలనే ఉద్దేశ్యముతో ప్రభుత్వం సాహసోపేతమైన బిల్లు ప్రవేశ పెట్టినందుకు స్వాగతిస్తున్నాను. రెవిన్యూ మంత్రిగారిని, ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. గతంలో ఈ ఆర్డినెన్సు ద్వారా చట్టం తెచ్చినప్పుడు చాలా ప్రచారం చేశారు. ఎన్నో సదస్సులు పెట్టి దీని గురించి అవగాహన కల్పించారు. భూస్వాములు, పెద్ద పెద్ద రైతులు పొలం సాగు చేయలేని పరిస్థితులలో, వేరే వృత్తులకు వెళ్లే వారు తమ భూములను కౌలుకు ఇస్తున్నారు. ప్రభుత్వం తరపు నుండి ఇచ్చే నష్ట పరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ, క్రాప్ లోన్ పంట పెట్టిన వారికి ఇచ్చే విధంగా, బ్యాంకుల నుండి క్రాప్ లోన్ వచ్చినప్పుడు ప్రయత్నం చేస్తామని చెప్పడం జరిగింది. ఆ రోజు సదస్సులో ఒక విషయం రైతులు అడిగారు. ప్రభుత్వం చేసిన దానికి సహకరిస్తాము. కాని కౌలు రైతులకు మీరు డబ్బులు ఇచ్చి నష్టపరిహారం వారికి కూడా ఇస్తే ఫరవాలేదు కాని క్రాప్ లోన్ తీసుకొని, బ్యాంకుల ద్వారా లోను తీసుకొని బ్యాంకులకు డబ్బు కట్టకుండా వదలి వేస్తే వారే బాధ్యులని ఈ చట్టంలో ఎక్కడా లేదని తెలియ చేస్తున్నాను. అటువంటి వాటి విషయంలో భూస్వామికి బాధ్యత ఉండదని తెలియ చేయాలి. ఈ విషయం తమరి దృష్టికి కూడా తెచ్చాము. ప్రభుత్వం చాలా ధైర్యంగా ముందుకు వచ్చి, ఎన్నో లక్షల మందికి భూమి మీద ఆధారపడిన వారికి తక్కువ వడ్డీకి ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్సు నుండి డబ్బు ఇప్పిస్తుంది. లైసెన్సు కల్టివేటర్సుకు వారి పేరు నమోదు చేసి ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్సు ద్వారా ఇవ్వబోతున్నారు. ఇది చాలా మంచిది. అందరూ హర్షిస్తున్నారు. ఈ చట్టంలో ఇంకా క్లారిటీ రావాలి. ల్యాండ్ మీద ల్యాండ్ ఓనర్‌కి అధికారం ఉందని అన్నారు. వారు అప్పులు తెచ్చుకోవచ్చని అన్నారు. మార్టగేజ్ చేయవచ్చని కూడా చెప్పారు. కాని కార్డ్ హోల్డర్ లోన్ తీసుకున్న తరువాత అతను కట్టకుండా వెళ్లిపోతే ఎలా అని ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్సు భయపడుతున్నాయి. యాక్ట్‌లో ఈ విషయం క్లారిఫై చేయాలి. చాలా మంచి యాక్ట్. ఈ చట్టం ద్వారా చాలా మందికి లాభం జరుగుతుంది. ఎవరైతే పంట వేసి నష్టపోతారో వారికి తప్పకుండా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి. ఈ యాక్ట్‌ను హృదయపూర్వకంగా స్వాగతిస్తూ , అందరూ ఏకగ్రీవంగా పాస్ చేయాలని కోరుతున్నాము.

శ్రీమతి బి. చంద్రావతిః అధ్యక్షా, సిపిఐ పార్టీ తరపున ఈ యాక్ట్‌ను స్వాగతిస్తున్నాము. వాస్తవ పరిస్థితులు చర్చించాలి. కౌలుదారులకు సంబంధించి అర్హత కార్డులకు సంబంధించి సదస్సులు ఏర్పాటు చేసినప్పుడు నేను కూడా ఆ సదస్సులలో స్వయంగా పాల్గొన్నాను. మిత్రులు మాట్లాడినప్పుడు మనకు ఇక్కడ ఇచ్చిన లెక్కలలో 5.85 లక్షల మంది వరకు కౌలు రైతులు ఉన్నారని అన్నారు. కాని, అనధికారికంగా 40 లక్షల మంది ఉన్నారు. ఖమ్మం జిల్లాలో 32 వేల మంది ఉంటే కేవలం 8 వేల మందికి మాత్రమే రుణాలు అందాయి. మా జిల్లాలో రైతులు రోడ్లు ఎక్కడం జరిగింది. అర్హత గల ప్రతి ఒక్క కౌలు రైతుకు ఈ రుణ అర్హత కల్పించాలి. కాని వాస్తవ పరిస్థితులు అలా లేవు. వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసి ప్రతి ఒక్క రైతుకు కార్డు అందించి

రుణ సౌకర్యం అందే విధంగా చూడాలి. ఇంతకు ముందు చాలా కొద్ది మందికి మాత్రమే అందింది. కౌలు రైతుకు ఇచ్చిన తరువాత భూ యజమానులు తమ హక్కులు కోల్పోతారేమోనని ఆందోళనతో ఉన్నారు. ప్రభుత్వం వీరికి బాసటగా నిలిచి దీనికి సంబంధించి క్లారిఫికేషన్ ఇవ్వాలి. రుణాలు పొందే కౌలు రైతులకు బ్యాంకర్సు నుండి లోన్ అందే విధంగా ప్రభుత్వం హామీ ఇవ్వాలి. బ్యాంకర్సుతో సమావేశం పెట్టి అందరికీ రుణాలు అందేలా చూడాలని కోరుతున్నాను. యజమానుల హక్కులను పరిరక్షించే విధంగా ప్రభుత్వం చట్టం చేస్తే ఇంకా మరింత మందికి న్యాయం చేకూరుతుందని కోరుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, ఇటీవల కరవు ప్రాంతాలలో నేను తిరిగినప్పుడు చాలా మంది కౌలుదారు రైతులు కలిశారు. అందరికి కార్డ్స్ ఇచ్చారు కాని ఎటువంటి లోన్ రాలేదు. మీరిచ్చిన కరవు రిపోర్టులో కొన్ని విషయాలు పొందు పరచడం జరిగింది. చాలామంది ఒరిజినల్ భూస్వాములు లోను తీసుకున్నారు. కౌలుదారులు లోనుకు సంబంధించి బ్యాంకును అప్రోచ్ అయితే, ఆ భూమి మీద తీసుకున్న లోను ముందు కట్టండి. అప్పుడే లోను ఇస్తామని అంటున్నారు. ముందుగా ఇచ్చిన లోను క్లియర్ చేయమని బ్యాంకర్స్ అంటున్నారు.

సా.6.10

కావాలని ఆ భూస్వామి దాన్ని పెంచే అవకాశం ఉంటుంది. ఎందుకంటే ప్రతి సంవత్సరమూ కార్డును రెన్యూ చేసుకోవలసిన అవసరం ఉంటుంది. ఈ సంవత్సరం కార్డు ఇస్తే వచ్చే సంవత్సరం మళ్లీ కొత్తగా కార్డు ఇవ్వవలసి ఉంటుంది, ఎందుకంటే దాన్ని ఛేంజ్ చేసుకోవచ్చు. ఈ రకంగా భూస్వాములు కౌలుదారులకు లోను రాకుండా కొంత పెండింగు పెట్టి దాన్ని కట్టకుండా ఆపుజేసే అవకాశం ఉంటుంది. దాని కారణంగా బ్యాంకులు కౌలుదారులుకు లోన్లు ఇవ్వడం లేదు. ఈ భూమి మీద ఇప్పటికే భూయజమానికి లోను ఇచ్చామని చెబుతున్నారు. కాబట్టి ఈ విషయాన్ని కూడా ప్రభుత్వం పరిగణ లోకి తీసుకుని రానున్న రోజుల్లో ఈ రకమైన సమస్యలు ఉత్పన్నం గాకుండా కౌలుదారులకు, సాగుదారులకు న్యాయం చేసే విధంగా ఈ చట్టంలో పొందుపరచాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, ఈ బిల్లును మాపార్టీ వైపు నుంచి కూడా బలపరుస్తున్నాం . అయితే రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది కౌలు రైతులుంటే 26 లక్షల మందికి గుర్తింపు కార్డులు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. కానీ ఇప్పటి వరకు 6 లక్షల మందికే కార్డులు ఇవ్వడం జరిగింది. మిగతా వాళ్లందరూ కూడా ప్రతిరోజూ అధికారుల చుట్టూ తిరగడం జరుగుతోంది. మిగతా వారికి కార్డులు ఇచ్చే విషయంలో ఎందుకు జాప్యం జరుగుతోంది? 26 లక్షల మందికి గుర్తింపు కార్డులు ఇస్తామని చెప్పి ఆరు లక్షల మందికే ఈ రోజు కార్డులు ఇవ్వడం వల్ల మెజారిటీ కౌలు రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మిగతా వారికి కూడా కార్డులు ఇవ్వడానికి తగు చర్యలు తీసుకోవాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. ఈ చట్టం గురించి చాలా మంది రైతులకు తెలియదు. ప్రచారం కూడా జరగడం లేదు. అందుకనే ఎక్కడికక్కడ పెద్ద ఎత్తున అవసరమైతే రెవెన్యూ అధికారులు గ్రామ స్థాయిలో గ్రామ సభలు నిర్వహించి ఈ చట్టం ఒకటి వచ్చింది, కౌలు రైతులు ఎవరైతే వున్నారో మీరందరూ కూడా అప్లై చేసుకుని కార్డులు తీసుకోండని వారికి అవసరమైన అవగాహన కల్పించే రకంగా చేసి అందరికీ కార్డులు ఇచ్చే ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది.

కొంతమంది పెద్ద రైతులు, భూస్వాములు తమ భూములను కౌలుకు ఇస్తున్నపుడు, కౌలుదారు నుంచి ముందుగానే కౌలు తీసుకోవడం జరుగుతోంది. అక్కడ వున్న పరిస్థితులను బట్టి ఎకరాకు రూ.10వేలు, రూ.15వేలు అడ్వాన్సుగా భూస్వాములు కౌలుదారుల నుంచి కౌలు తీసుకోవడం జరుగుతోంది. దురదృష్టవశాత్తు పంటలు పండకపోతే ఇచ్చినటువంటి కౌలు పోతుంది, పెట్టిన పెట్టుబడీ పోతుంది. కొంత మంది కౌలు రైతులు పూర్తిగా నష్టపోయి, దానికి మానసికంగా తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడడం జరుగుతోంది. అందుకే ఈ విధంగా భూస్వాములు ముందుగానే కౌలును తీసుకునే పద్ధతిని ఆపుజేయ వలసిన అవసరం వుంది. భూస్వామికి నష్టం లేకుండా, కౌలు రైతుకు నష్టం లేకుండా, పంట నష్టపోయినపుడు ఏ రకమైన పద్ధతి అవలంబించాలో నిర్దిష్టంగా ఒక ఆలోచన చేయవలసిన అవసరం వుంది. దీని విషయంలో ప్రత్యేకంగా ఆలోచించాలి.

రుణాల విషయానికి సంబంధించి ఇంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పిన దాంతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. కౌలు రైతులకు బ్యాంకులు ఎక్కడా కూడా రుణాలు ఇవ్వడం లేదు. ఎక్కడో కొంత మందికి ఇస్తున్నారే తప్ప మిగతా చోట్ల బ్యాంకర్స్ ఇబ్బంది పెట్టడం జరుగుతోంది. వాళ్లందరికీ రుణాలు అందేలా చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. గవర్నమెంటు ఏ ఉద్దేశంతోనైతే ఈ చట్టాన్ని తీసుకొచ్చిందో ఆ ఉద్దేశం నెరవేరకపోతే సదరు చట్టం చూసుకుని మురవడానికి పనికి వస్తుందే తప్ప దాని వల్ల ఉపయోగం లేదు. కాబట్టి కౌలు రైతులకు కూడా బ్యాంకు రుణాలు ఇచ్చే విధంగా తగిన ప్రయత్నం చేయవలసిన అవసరం వుంది. మంత్రి గారు మాట్లాడినపుడు – జయతీఘోష్ కమిషన్ మరియు కోనేరు రంగారావు కమిటీ సిఫారసుల మేరకే ఈ చట్టాన్ని తీసుకొచ్చామని చెప్పారు. చాలా సంతోషం, కానీ వాళ్లు చేసిన సిఫారసులు చాలానే వున్నాయి. కోనేరు రంగారావు కమిటీ భూములకు సంబంధించి నివేదిక నిచ్చినపుడు–ఈ రాష్ట్రంలో 40, 50లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు రకరకాల పేరుతో వృధాగా పడి వున్నాయి. ఆ భూములను సక్రమంగా సర్వే చేసి బయటకు తీసుకొచ్చి భూమి లేని నిరుపేదలకు ఒకటి, రెండు ఎకరాలు ఇస్తే ఉపయోగం జరుగుతుందని చెప్పారు. ఆ విషయాన్ని ఎందుకు సీరియస్‌గా పరిశీలించడం లేదని ఈ సందర్భంగా అడుగుతున్నాను. ఒక గౌరవ సభ్యుడు మాట్లాడుతూ, కమ్యూనిస్టు ప్రభుత్వాలు ఉన్న దగ్గర కూడా ఇటువంటి చట్టాలు తీసుకురాలేదన్నారు. అది అవాస్తవం . ఈ దేశంలో మొట్టమొదటగా కేరళ, పశ్చిమ బెంగాలు వామపక్ష ప్రభుత్వాలు కౌలుదారులకు హక్కులు కల్పించాయి. భూములు పెద్ద ఎత్తున పేదవారికి పంచిన చరిత్ర ఏదైనా వుందంటే అది వామపక్ష ప్రభుత్వాలున్న దగ్గరే జరిగిందే తప్ప మరొక చోట కాదు. పశ్చిమ బెంగాలు రాష్ట్రంలో 30 సంవత్సరాల పాటు వామపక్ష పార్టీ వాళ్లు అధికారంలో ఉన్నారు. అనేక మంది పేదవాళ్లు, రైతులు వామపక్ష పార్టీల వైపు వున్నారు. ఓడిపోవడానికి టెంపరరీగా అనేక కారణాలు ఉండవచ్చు. కాబట్టి దేశంలో మొట్టమొదటిసారిగా భూపంపిణీ గానీ, కౌలురైతులకు హక్కులు కల్పించిన పరిస్థితులున్నాయంటే అది వామపక్ష ప్రభుత్వాలున్న దగ్గరే జరిగాయనే విషయాన్ని ఈ సభ ద్వారా మీకు గుర్తు చేస్తున్నాను. ఈ కౌలుదారులుకు నిజంగా న్యాయం జరగాలంటే, ఏ ఉద్దేశంతోనైతే ఈ చట్టాన్ని తీసుకొస్తున్నారో ఆ ఉద్దేశం నెరవేరాలంటే ఈ చట్టానికి సంబంధించిన విషయాలు కౌలుదారులకు తెలిసేలా చర్యలు తీసుకోవాలి. రెవెన్యూ అధికారుల ద్వారా ఎక్కడికక్కడ గ్రామ సభలు పెట్టి కౌలు రైతులందరికీ ఈ చట్టంపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలి. వారందరికీ కార్డులు ఇవ్వాలి. వాళ్లకు బ్యాంకు రుణాలు ఇప్పించడంలో తగినంత శ్రద్ధ తీసుకోవాలి. ముఖ్యంగా భూయజమానులు కౌలును అడ్వాన్సుగా తీసుకునే పద్ధతి గాకుండా, పంట నష్టపోయిన కౌలు రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేలా ప్రత్యేకంగా ఆలోచించాలి.

అధ్యక్షా, తమరి ద్వారా ఒక సూచన చేస్తున్నాను. ఈ బిల్లుకు సంబంధించి ఉపయోగించిన తెలుగు భాష నాలుగు సార్లు చదివినా అర్థం కానటువంటి పరిస్థితి వుంది. ఈ తెలుగు పండితులు ఎవరో మాకు తెలియదు గానీ ఈ బిల్లు కాపీలో తెలుగు పాండిత్యం ప్రదర్శించారు. రోజూ మనం మాట్లాడుకునే భాష, పత్రికలలో చదువుకునే భాష కాకుండా ప్రత్యేకమైన భాషగా వుంది ఇది. అందుకునే ఈ బిల్లులు, చట్టాలు, జీ.ఓ. లు తీసుకొస్తున్నపుడు ఈ తెలుగు పండితులనైనా మార్చాలి లేకపోతే ఈ భాషనైనా మార్చాలి. ఎన్నిసార్లు చదువుకున్నా అర్థం కాని పరిస్థితి ఉంది. ఈ విషయాన్ని కాస్త దృష్టిలో పెట్టుకుని వచ్చే సెషన్ నాటికైనా తెలుగు సింపుల్‌గా అర్థమయ్యేలా చర్యలు తీసుకుంటే మంచిది. ఆ పండితులెవరో వారిని మార్చి అందరికీ అర్థమయ్యే పద్ధతిలో తెలుగు భాష ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు: సార్, మా మంత్రి రఘువీరారెడ్డి గారు వ్యవసాయ శాఖా మంత్రిగా పని చేసి ఇప్పుడు రెవెన్యూ మినిస్టర్‌గా వచ్చారు కనుక బహుశా ఒక రైతుగా, రెండు డిపార్టుమెంట్ల కోఆర్డినేషన్‌లో ఒక మంచి బిల్లును తీసుకొచ్చారు. అందుకు వారిని నేను అభినందిస్తున్నాను. ఈ కౌలు రైతుల విషయంపై ఏదైతే ప్రచారం చేస్తున్నామో అది వాస్తవ రూపంలో జరగడం లేదు. ప్రాక్టికాలిటీకి వచ్చే సరికి అమలు కావడం లేదు. కౌలు రైతులకు రుణాలని, రుణ మేళాలని పెద్ద ఎత్తున రైతు సదస్సులని పెట్టడం జరిగింది. వాస్తవంగా కౌలు రైతులకు బ్యాంకర్స్ రుణాలు ఇవ్వడం లేదు. ఆ విషయంలో స్టేట్ లెవెల్‌లో యస్‌యల్‌బిసి లో ఒత్తిడి తీసుకొచ్చి వచ్చే సంవత్సరమైనా కౌలు రైతులకు రుణాలు ఇచ్చేలా చర్యలు తీసుకోండి. ఇప్పటికైతే తెలంగాణా ప్రాంతంలో పూర్తిగా కరువే వుంది. వచ్చే ఖరీఫ్‌కైనా ఈ కౌలు రైతులకు రుణాలు పూర్తి స్థాయిలో అందేలా కృషి చేయాలి. తెలంగాణా ప్రాంతంలో తీవ్రమైన కరవు వచ్చింది. ఏదైతే ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తామని చెప్పామో అది ఈ సీజన్ నుంచే ఇవ్వండి. కౌలు రైతులను గుర్తించే ప్రక్రియ జరుగుతోంది, ఎన్యూమరేషన్‌లో ఈ కౌలు రైతులను యాడ్ చేసి ఈ ఖరీఫ్‌లోనే వారికి ఈ సబ్సిడీ ఇన్‌పుట్ వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలి. నిజానికి భూమి ఎవరి పేరు మీద వుంటే వారి పేరు మీదే ఇవి రాయడం జరుగుతోంది గానీ కౌలు రైతుకు మాత్రం ఆ నష్టపరిహారం రావడం లేదు. రేపు చెక్ భూయజమాని పేరు మీద వస్తుంది. కనుక ఎన్యూమరేషన్‌లోనే కౌలు రైతులను గుర్తించి వారి పేరు మీదే చెల్లింపులు జరిగేలా చూడాలి. ఈ ఖరీఫ్ నుంచి దాన్ని అమలుచేస్తే కొంతవరకు కౌలు రైతులకు న్యాయం జరిగే అవకాశం ఉంటుంది.

రెండో విషయం – రఘువీరారెడ్డి గారికి ఈ క్రాప్ ఇన్సూరెన్స్‌కు సంబంధించి బాగా అనుభవం వుంది, అనంతపురం జిల్లాలో ఏ విధంగా జరిగిందో వారికి తెలుసు . నేను రెవెన్యూ మంత్రి గారిని కోరేదేమంటే – ముఖ్యంగా మా తెలంగాణా ప్రాంతంలో ఈ క్రాప్ ఇన్సూరెన్స్ విషయానికి వచ్చేసరికి రెవెన్యూ రికార్డులు ఆదర్శ రైతులు రాసే వాటితో సరిపోక చాలా మంది రైతులు నష్టపోతున్నారు. రెవెన్యూ అధికారులు ఏమి చేస్తున్నారంటే – పంట సాగు విస్తీర్ణం చూసేటపుడు గత సంవత్సరం కంటె ఒక ఐదు శాతమో, పదిశాతమో ప్లస్ ఆర్ మైనస్ చేసి రాస్తున్నారే తప్ప ఫీల్డ్ విజిట్‌కు వెళ్లి నిజానికి ఎన్ని ఎకరాలలో వరి సాగైంది, మొక్క జొన్న సాగు ఎంతో పరిశీలించి రాయడం లేదు. ఉదాహరణకు ఒక గ్రామంలో వెయ్యి ఎకరాల వరికి క్రాప్ ఇన్సూరెన్స్ కడితే, రెవెన్యూ రికార్డులలో 500 ఎకరాలు మాత్రమే వరి సాగు చేసినట్లుంటుంది. కాబట్టి ఆ రికార్డులు సరిపోక 500 ఎకరాలకు ఇన్సూరెన్స్ కట్ అవుతోంది. మా దగ్గర ఏమి జరిగిందంటే , రెండు ఎకరాలకు క్రాప్ ఇన్సూరెన్స్ కడితే ఒక ఎకరాకి మాత్రమే రావడం, ఐదు ఎకరాలకు కట్టిన వ్యక్తికి రెండున్నర ఎకరాలకు మాత్రమే రావడం జరిగింది. ఈ క్రాప్ ఇన్సూరెన్స్‌కు సంబంధించి గ్రామాలలో గందరగోళ పరిస్థితి ఏర్పడుతోంది. సాగు విస్తీర్ణం నిర్ణయించి రెవెన్యూ రికార్డులలో రాసేటపుడు ఖచ్చితంగా వాళ్లు ఫీల్డ్ విజిట్ చేసి రాసేలా మీరు ఖచ్చిత

మైన ఆదేశాలిచ్చి చర్యలు తీసుకోండి. ఫీల్డ్ విజిట్ చేయకుండా గత సంవత్సరం వున్న రికార్డ్సు ప్లస్ ఆర్ మైనస్ చేయడం వల్ల రైతులు నష్టపోతున్నారు, ఈ విధంగా చేస్తున్నందు వల్ల ఈ మధ్య కాలంలో ఇన్‌పుట్ సబ్సిడీ, క్రాప్ ఇన్సూరెన్స్, సబ్సిడీ మీద ఎరువులు, విత్తనాలు ఇచ్చిన సందర్భంలో గ్రామాలలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. కాబట్టి ఖచ్చితంగా ఆదేశాలు జారీ చేసి, రెవెన్యూ అధికారులు వాస్తవాల ఆధారంగా సాగు చేసిన పంటలను గుర్తించి దాని రికార్డులలో రాయించాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను.

సా.6.20

డా.జయప్రకాశ్ నారాయణ్: అధ్యక్షా, మంచి ఆశయంతో ఈ బిల్లు తీసుకొచ్చారు. అందుకు మంత్రిగారిని, ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. 13వ శాసన సభ వచ్చిన దగ్గర నుంచి దాదాపు ప్రతిసారి వ్యవసాయంపై చర్చ సందర్భంలో ఈ విషయాన్ని చాలా మంది సభ్యులు కోరారు. నేను కూడా మళ్లీ మళ్లీ ప్రస్తావించాను. నా దృష్టిలో మంచి ఫలితాలు వస్తున్నాయి. ఈ రోజు కాకతాళీయంగా వచ్చిన సమాధానం చూస్తుంటే 5,85,000 మంది రికార్డు అయ్యారంటే మంచి ఫలితంగా లెక్క. ఇంకా రుణాలు లక్షా ముప్పై వేలు వచ్చాయి. ఈ లెక్కల ప్రకారం చూస్తే ప్రభుత్వం చెప్పిన రుణాలు లక్ష కోట్లకు నమోదైతే 5000 కోట్ల రూపాయలు వస్తాయి. మా అందరి అంచనాల ప్రకారం ఇంకా 40,50 లక్షల మంది ఉండవచ్చు. వారికి 10,000 కోట్ల రూపాయల రుణాలు అందే అవకాశం ఉంటుంది. కాబట్టి కౌలు రైతులకు మంచి రిలీఫ్ వస్తుంది. ఈ బిల్లు కింద ఇంత కొద్ది కాలంలో ఆరు లక్షల మంది రైతులు నమోదైతే, ఎపుడో 1956లో వచ్చిన కౌలు రైతుల చట్టం కింద రాష్ట్రం మొత్తంలో కనీసం వెయ్యి కేసులు నమోదయ్యాయి. అంటే ఈ చట్టం నిరర్థకం అయింది. గుడ్డి కన్ను మూస్తే ఎంత, తెరిస్తే ఎంత? ఊరికే ఏ రకంగానూ ప్రయోజనం కలిగించని, మేలు చేయని చట్టాలను ఉంటే వాటిని పక్కన పెట్టి, తొలగించి, మేలు చేసే ఇటువంటి చట్టాలను కౌలుదారులకు రక్షణకోసం సరిగ్గా అమలు చేసినట్లయితే ఫలితం ఉంటుంది. లేకపోతే చట్టం అంటే ప్రజలకు నమ్మకం లేకుండా పోతుంది. ఇవాళ ఆ అభిప్రాయం ఎందుకు వచ్చిందంటే, కౌలు రైతుల చట్టంలో అసాధారణమైన ప్రొవిజన్స్ ఉన్నాయి కాబట్టి దాని ప్రకారం ఇవాళ మన దేశంలో ఉన్న పరిస్థితుల్లో ఒకసారి కౌలుకు భూమిని ఇచ్చినట్లయితే తిరిగి భూమి రాకుండా రైతు హక్కులు కోల్పోయినట్టేనని అనే భావనలో ఉన్నవారిని సమాధానపరిచే పరిస్థితి లేదు కాబట్టి మనం ఇంత విన్యాసాలు చేయవలసి వస్తోంది. కాబట్టి ఈ అవసరం లేకుండా 1956 చట్టాన్ని తొలగించడానికి ఇప్పటికైనా చర్యలు తీసుకోవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. రెండోది, కౌలు రైతులకు ఆ చట్టాన్ని తొలగించిన తరవాత సొంతదారులకు ఏ రకంగానూ నష్టం కలిగించని రీతిలో ఈ చట్టాన్ని అమలుపరచేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను. ఒకసారి ఆలస్యమైనా ఈ చట్టం తీసుకొచ్చి కౌలు రైతులకు కొంతవరకు రిలీఫ్ ఇచ్చినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మంచి ఉద్దేశంతో తీసుకొచ్చిన ఈ బిల్లును అందరూ సమర్థించారు. ఈ రోజు ఈ అవసరాన్ని అందరూ గుర్తించినందుకు ధన్యవాదాలు. దీనికి అందరి సహకారం కూడా అవసరం. ఏకగ్రీవంగా ఈ వేదిక ద్వారా ఆమోదం లభించిందంటే it is not one day's exercise. చాలా ఎక్సర్‌సైజ్ చేయడం జరిగింది. మండల స్థాయిలో, రెవిన్యూ డివిజన్ స్థాయిలో, జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో పబ్లిక్ డొమైన్‌లో పెట్టి లీగల్ ల్యూమినరీస్ అభిప్రాయాలు తీసుకొని విస్తృతంగా చర్చించిన తరవాత ఈ చట్టాన్ని తీసుకొచ్చాం. దీనిలో ఇప్పటికీ కొన్ని అనుమానాలున్నాయి. కొందరు ప్రధానంగా భూయజమానికి ఇబ్బంది వస్తుందనే అభిప్రాయం వ్యక్తం

చేస్తున్నారు. భూయజమానికి ఎటువంటి ఇబ్బంది రానటువంటి పరిస్థితుల్లో చేపట్టాం. బయట ఉన్న కోటి ఇరవై లక్షల మంది భూయజమానులకు కూడా ధైర్యాన్ని కల్పించాల్సిన అవసరముంది. కేవలం సాగు రైతులకు ఆ పంటకు మాత్రమే హక్కు ఉంటుంది. అది ఆ ఒక్క సంవత్సరం మాత్రమే ఉంటుంది. రెన్యూవల్‌కు ఇద్దరూ ఒప్పుకుంటే తప్ప ఎటువంటి ఇబ్బంది లేని పరిస్థితి ఉంటుంది.

రెండోది, ఒకవేళ సాగు రైతు అప్పు తీసుకుంటే, అతను అప్పు తిరిగి కట్టకపోతే భూయజమానికి ఏమైనా ఇబ్బంది వస్తుందా అని అడుగుతున్నారు. ఎటువంటి ఇబ్బంది రాదు. ఇప్పటికే ఎటువంటి పూచీ లేకుండా అనేక సందర్భాల్లో బ్యాంకుల నుంచి అప్పులు పొందుతున్న సందర్భాలున్నాయి. ఈ రోజు ఐకెపిలో స్వయం సహాయక సంఘాలకు పది వేల కోట్ల రూపాయలు బ్యాంకులు ఎటువంటి పూచీ లేకుండా ధారాళంగా రుణాలిచ్చాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సంబంధించిన అనేక స్కీములలో ఆ విధంగానే రుణాలిచ్చాయి. రిజర్వ్ బ్యాంక్ లక్ష రూపాయల వరకు ఎటువంటి పూచీ లేకుండా అప్పులు ఇచ్చే సౌలభ్యం తీసుకొచ్చింది. అందువల్ల అప్పు కట్టకపోతే భూయజమానికి ఎటువంటి ఇబ్బంది రాదు. బ్యాంకుల వారు ఇందుకు ఒప్పుకున్నారు. బ్యాంక్ వారిని పక్కన పెట్టి చేసింది కాదు. మండల స్థాయి నుంచి అత్యున్నత స్థాయి వరకు వారిని పూర్తిగా ఇన్‌వాల్వ్ చేయడం జరిగింది. ఈ చట్టంలో ప్రతి అక్షరంలోనూ వారి భాగస్వామ్యం ఉంటుంది. బ్యాంకులు, వ్యవసాయ శాఖ, రెవిన్యూ శాఖ, న్యాయ శాఖలతో బాటు అన్ని రాజకీయ పార్టీల ఆలోచనలు, అభిప్రాయాలు తీసుకొన్నాం. నేను రెండు సార్లు సమీక్షించినపుడు రెండు విభిన్నమైన వాదనలు వచ్చాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ బిల్లును తీసుకు రావడానికి వీలులేదని చెప్పినవారున్నారు. వారికి రాజకీయమైన ఆలోచన ఏమంటే భూయజమానులకు ఇబ్బంది రాకుండా వారు గట్టిగా నిలబడాలి అన్నారు. కచ్చితంగా తీసుకురావాలని, తీసుకురాకపోతే ఇబ్బందని కొందరు చెప్పారు. ఏది ఏమైనా కూడా ఉభయులకు కూడా ఆమోదయోగ్యంగా తీసుకొచ్చాం. మొదట్లో రెసిస్టెన్స్ ఉంది, అలా రెసిస్టెన్స్ ఉంటుందని తెలుసు. రెసిస్టెన్స్ లేకుండా ఎప్పుడూ ఉండదు. మనం భూసంస్కరణలు తెచ్చినపుడు రెసిస్టెన్స్ లేదా? ఈ రోజు కూడా పెద్ద పెద్ద భూములు పేరుకు తీసుకున్నాం కానీ ఇంకా వారి ఆధీనంలో లేవా? ఆ చట్టం ఫెయిలైందని చెబుతామా?

శ్రీమతి ఇందిరా గాంధీ గారు బ్యాంకుల జాతీయాకరణ చేసినపుడు ప్రతి ఒక్కరికి అప్పులు ఇవ్వాలన్నప్పుడు కోటీ ఇరవై లక్షల మంది ఈ రాష్ట్రంలో ఉంటే కోటి మందికి మాత్రమే రుణ సౌకర్యం కల్పించాం. ఇరవై లక్షల మందికి అప్పులు రాలేదని అంటే బ్యాంకుల జాతీయాకరణ వైఫల్యం చెందిందా? రెసిస్టెన్స్ ఎప్పుడూ ఉంటుంది. దానిని మనం అర్థం చేసుకోవాలి. వారిని ఎడ్యుకేట్ చేస్తూ పోవాలి. మొన్న ఒక ప్రయత్నం చేశాం. గత అసెంబ్లీ సమావేశంలో ఈ చట్టం రావలసి ఉంది. అప్పుడు చట్టం వచ్చి ఉంటే ఫలితాలు ఖరీఫ్‌కు మరింత బాగుండేది. మార్చిలో ఆ ప్రక్రియ పూర్తి అయ్యే పరిస్థితి లేదు. ఎందుకంటే ప్రభుత్వం శాసన సభలో చర్చ లేకుండా చట్టం తీసుకరావడం భావ్యం కాదని మేం కూడా రాజీ అయి మరలా ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. అప్పుడు శాసన సభ ప్రోరోగ్ కావడానికి కొన్ని టెక్నికల్ ప్రాబ్లమ్స్ వచ్చాయి. దాదాపు రెండు నెలలు ఆలస్యం అయింది. అందువల్ల కొన్ని ప్రాక్టికల్ ఇబ్బందులు వచ్చి ఎక్కువ మందికి ఇవ్వలేకపోయాం. 5,70,000 మాత్రమే ఇచ్చాం. అందులో 1,80,000 మందికి మాత్రమే రూ.350 కోట్లు అప్పులు ఇవ్వగలిగాం. అన్నీ చేశామని చెప్పడం లేదు. కార్డు తీసుకుంటే బ్యాంకుల వద్ద రుణం లభిస్తుందనే ధైర్యాన్ని నేను ఇవ్వలేకపోతే ఎవరు ఇస్తారు? మేం ప్రభుత్వంలో ఉన్నాం కాబట్టి కార్డు ఇస్తాం ఇంట్లో పెట్టుకోమని చెప్పం, బ్యాంకుకు వెళ్లి లోన్స్ తీసుకోమని చెబుతాం. బ్యాంకుకు వెళ్లిన వారందరికీ ఈ పంట కాలానికి కాకపోతే వచ్చే

పంటకు రుణాలు ఇప్పిస్తాం. ఆ పంటకు కాకపోతే రెండేళ్లకో, మూడేళ్లకో, నాలుగేళ్లకో ఇప్పిస్తాం. మాతోనే వ్యవస్థ అంతం కాదు.

సా.6.30

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: పెద్దలు జయప్రకాశ్ నారాయణ్ గారు చెప్పినట్లు we have made a humble beginning. దీన్ని ముందుకు తీసుకుపోవాలి. ఇదేమీ ప్రచార ఆర్భాటం కోసం కాదు. ప్రచారం చేస్తున్నామంటే – ఎవరైతే ఆ నోరులేని బీదవాడు సాగు చేస్తున్నాడో, రెండు, మూడు రూపాయల వడ్డీకి అప్పులు తెచ్చుకుంటున్నాడో, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోతున్నాడో, ప్రభుత్వం నుండి సాయం కలగడం లేదో, వాళ్లకి ధైర్యమివ్వడానికి తప్పకుండా ప్రచారం చేయాలి. ఈ రోజు మిమ్మల్ని అందర్నీ కోరుతున్నాను. మీరు కూడా ప్రచారం చేయండి. రెవిన్యూ సదస్సులు చాలా పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నాం. జనవరి 16 నుండి ఫిబ్రవరి చివరి వరకు ప్రతి హామ్లెట్ not a Revenue Division or Mandal headquarters. ప్రతి హామ్లెట్‌కు పంపిస్తున్నాం. అక్కడ ఇదొక ప్రధానమైన అంశం. Loan eligibility cards and other benefit cards అనేటటువంటివి వాళ్లకివ్వడం అతి ప్రధానమైన అంశంగా వుంటుంది కాబట్టి, దయచేసి మీరు కూడా గ్రామాల్లో చెప్పండి, మీ ఫంక్షనరీస్‌కు చెప్పండి. దీన్ని అందరం కూడా సానుకూలంగా తీసుకువెళదాం. భూ యజమాని అప్పు పొందినాడు. కానీ, అతనికి మేము అప్పు ఇవ్వలేనని బ్యాంకు వాడు అంటాడు. బ్యాంకు వాడు కరెక్టు. తప్పని ఎట్లా అంటాము? We can't expect a banker to lend double loan. భూమి యజమానికి, సాగురైతుకు ఇద్దరికీ లోన్లు ఇవ్వమని నేను చెప్పలేను. మీరూ చెప్పలేరు. వ్యవస్థలో అది సాధ్యం కాదు. అందువల్ల ఎవరైతే అప్పు తీసుకున్నారో తీసుకున్నారు. ఎందుకు తీసుకున్నాడు? మనం ఇది తీసుకురావడం ఆలస్యమైంది, లేకపోతే వాడికి ఇంకో అనుమానం వుండొచ్చు. 100 శాతం ఇవ్వలేదు కాబట్టి, ఇది ఫెయిల్యూర్ అనుకోవడం సరైంది కాదు. Let's have a positive thinking. ఈ ఇబ్బంది వుంది కానీ మనకొక నమ్మకం రావాలి, విశ్వాసం రావాలి. అరే బాబూ, నీకు ఇబ్బంది లేదని మనం వెళ్లి వాళ్లకు చెప్పాలి. రాబోయే రోజుల్లో ఒక ఐదేళ్లకో, పదేళ్లకో ఇది అందుబాటులోకి రావడానికి అవకాశముంటుందని ఈ సందర్భంగా నేను గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అదే విధంగా ఈ ఎన్యుమరేషన్ విషయంలో కూడా సాగురైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలనేటటువంటి విషయమై, నేను గౌరవ సభ్యులకు మనవి చేసేదేమంటే గత 3, 4 ఏళ్ల నుండి చాలా సిన్సియర్ ఎఫర్ట్స్ పెట్టి, ఈ వ్యవస్థ లేనప్పుడు కూడా సాగురైతులకు మొట్టమొదటిసారి ఈ ఇన్‌పుట్ సబ్సిడీ ఇప్పించే ప్రయత్నం చేశాం. We try to achieve 100 per cent. ఒక్కొక్కసారి 30, 40 శాతం మాత్రమే మేము అచీవ్ అయ్యి వుండొచ్చు. But, we made a beginning. I am assuring the Hon'ble Members, through this August House that.. ఇప్పటికే మేము ఆదేశాలు ఇచ్చున్నాం – సాగు రైతులకు సంబంధించి ఎవరైతే రుణ అర్హత కార్డు పొందివున్నారో, ఎవరైతే అప్పులు తీసుకునివున్నారో, ఎవరైతే సాగు చేసుకుంటున్నారో ఎన్యుమరేషన్‌లో వాళ్ల పేర్లే నమోదుకావాలి. At the same time, మళ్లీ ఇంకొక అనుమానం కూడా వ్యక్తం చేశారు. వీళ్ల రెవిన్యూ రికార్డ్సులో వీళ్లు టెనెంట్ ఫార్మర్‌గా, సాగురైతుగా రికార్డు చేయడానికి వీల్లేదనేది చెప్పాము, అది చట్టంలో అవసరం లేదు. ఇప్పటికే క్లియర్ డైరెక్షన్స్ ఇచ్చాము. ఏ ఒక్క విఆర్ఓ అయినా, రెవిన్యూ అధికారి అయినా కూడా, అందులో ఆ కాలంలో నమోదు చేస్తే చాలా కఠినంగా చర్యలు

తీసుకోవడమనేది జరుగుతుందని చెప్పాము. Again I am reiterating అనేది ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

తరువాత అప్పీలు ఎవరికి చేసుకోవాలని అడిగారు. ఎమ్మార్వోలకు అప్పీలు చేసుకున్న తరువాత, 15 రోజుల్లో సమ్మెరీ ట్రయల్ పెట్టి ఏదున్నా దాన్ని పరిష్కారం చేయాలని ఇప్పటికే నిర్ణయం తీసుకోవడం జరిగింది. More number of cards ఇవ్వాలి. 40 లక్షలా, 60 లక్షలా అని మేము సంఖ్యతో విబేధించాల్సిన అవసరం లేదు. చివరి సాగురైతు వరకు కూడా ఈ బెనిఫిట్ రావాలి. ఒక సంవత్సరంలోనే తీసుకురావాలనే ప్రయత్నం మనమందరం చేద్దాం. ఒక సంవత్సరం కాకపోతే, రెండేళ్లా, మూడేళ్లా, ఐదేళ్లా, పదేళ్లా చేద్దాం. It's alright. కాకపోతే, ఈ ప్రయత్నం ఈ జనవరి 16 నుండే ప్రారంభమౌతుంది. అందులో మీరు కూడా భాగస్వాములు అవ్వండి. మీరు కూడా వాళ్లందరికీ కార్డులు ఇప్పించడానికి మీ సహకారం కావాలని కోరుతున్నాను. ఏదేమైనా ఇదొక మంచి ఆశయంతో తీసుకువచ్చినటువంటిది. భూ సంస్కరణల తరువాత వేసిన మరో మేలి అడుగిది. దీన్ని సాగురైతుకు ఫుడ్ సెక్యూరిటీకి సంబంధించి గాని, భూములు బీడుగా వుండకుండా వుండటానికి లేకపోతే గ్రామాల్లో నిరుపేదలకు ఉపాధి అవకాశాలు రావడానికి ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. గౌరవ సభ్యులందరూ కూడా దీన్ని ఏకగ్రీవంగా ఆమోదించి వున్నారు. వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, వారిచ్చిన సూచనలను అమలుచేయడంలో భవిష్యత్తులో తప్పకుండా అగ్రికల్చర్, రెవిన్యూ డిపార్టుమెంట్లు, బ్యాంకుల సమన్వయంతో మేము పనిచేస్తాం. అందరికీ ధన్యవాదాలు.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

MR. DEPUTY SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Land Licensed Cultivators Bill, 2011 be taken into Consideration."

(Pause)

The motion was adopted and the bill was Considered.

MR. DEPUTY SPEAKER: Now, I will put the clauses to vote.

"There are no amendments to Clauses 2 to 11 and they are before the House."

Now, the question is:

"Clauses 2 to 11 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 11 were added to the Bill.

**INCORPORATION OF CLAUSE-12 THROUGH AN OFFICIAL AMENDMENT**

MR. DEPUTY SPEAKER: There is one Official Amendment to incorporate Clause-12 in the Bill, given notice of by Sri N. Raghuveera Reddy, Minister for Revenue.

The question is:

"After Clause 11 add the following

The Andhra Pradesh Land Licensed Cultivators Ordinance 2011 is hereby repealed. "

(Pause)

The motion was adopted and the Ordinance was repealed.

MR. DEPUTY SPEAKER: Now, the question is:

"Clause-12 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause-12 was added to the Bill.

**CLAUSE-1**

MR. DEPUTY SPEAKER: One Official Amendment is there for Clause-1, given notice of by Sri N. Raghuveera Reddy, Minister for Revenue, and it is before the House.

The question is:

"That existing sub clause 3 of Clause 1, substitute with the following:

(3) It shall be deemed to have come into force with effect on and from 7th June, 2011."

(Pause)

The motion was adopted and the amendment was carried.

MR. DEPUTY SPEAKER: Now, the question is:

"Clause 1 as amended do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause-1 as amended was added to the Bill.

## ENACTING FORMULA AND LONG TITLE

MR. DEPUTY SPEAKER: There are no amendments to Enacting Formula and Long Title and they are before the House.

Now, the question is:

"That the Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Enacting Formula and Long Title were added to the Bill.

MR. DEPUTY SPEAKER: Now, I will request the Minister to move the Bill for Passing.

SRI N. RAGHUVEERA REDDY (MINISTER FOR REVENUE): Sir, I beg to move:

"That the Andhra Pradesh Land Licensed Cultivators Bill, 2011 be passed."

MR. DEPUTY SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Land Licensed Cultivators Bill, 2011 be Passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

**4. 2011, ఆంధ్రప్రదేశ్ అద్దె నియంత్రణ బిల్లు**

**(2011, సం.పు ఎల్.ఎ. బిల్లు నెం.17)**

మరియు

**5. 2011, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు**

**(2011, సం.పు ఎల్.ఎ. బిల్లు నెం.9) (ఆమోదించబడినవి)**

శ్రీ ఎం. మహీధర్ రెడ్డిః అధ్యక్షా, మొత్తం రెండు బిల్లులున్నాయి. మీరు అనుమతిస్తే ఈ రెండు బిల్లులు క్లబ్ చేసి చెప్పేదానికి అనుమతిస్తే బాగుంటుంది. వీటికి ఎక్కువ సమయం కూడా పట్టదు, దీంట్లో చర్చించవలసినంత సమస్యలు కూడా లేవు.

MR. DEPUTY SPEAKER: Ok. You can proceed.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డిః అధ్యక్షా, మీ అనుమతితో మోషన్ మూవ్ చేస్తున్నాను. Sir, I beg to move:

"That the Andhra Pradesh Rent Control Bill, 2011, be taken into Consideration.

MR. DEPUTY SPEAKER: Motion moved.

SRI M. MAHEEDHAR REDDY: Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill. 2011, be taken into Consideration."

MR. DEPUTY SPEAKER: Motion moved. Now, discussion on the two bills. Linga Reddy Garu.

SRI M. LINGAREDDY: Sir, I would like to speak on Rent Control Bill. Sir, here, in this bill, the duties and responsibilities of the land lords and the tenants ha ve been defined, with a view to avoid protracted litigation for generations together, which are now taking place in between property owners and the tenants. Sir, there is also a provision in the bill, to recover the properties of physically handicapped, widows, retired persons and senior citizens when the tenant refuses to vacate the rented accommodations. Sir, this provision is very much required. Sir, the problems mainly arise in urban areas where the population exceeds 3 lakhs. In some cases, the tenants refuse to vacate the rented accommodation and after some time, they are going to the extent of even claiming the property in a court of law. Sir, this is the problem in urban areas, especially in Corporations. The problem is from the side of the tenants. Sir, again, in municipalities, the nature of problem changes and it comes through owners. So, we have to balance both these things. Suitable provision should be made in the bill for the same.

Sir, there are some impracticable things in the Bill. For example, I will read Section-4 which says that “No person shall after the commencement of the act let or take on rent any premises except by agreement in writing and also with registration.” Sir, this is the problematic thing. I think many property owners may not come forward to enter into agreement of registration. Sir that is certainly going to be a difficult thing and also an impractical thing. Therefore, I feel that this provision should be made an optional one, instead of making it a compulsory one.

Sir, next, I would like to talk about the fixation of rent. The bill says that “standard rent shall be calculated at 6% in respect of residential property and 9% in respect of non-residential property basing on the construction value and also on the market value of the land” Sir, this calculation is irrational and the tenants certainly are not able to pay that much percentage of rent on the land. Sir, this provision should be rewritten to remove the existing anomaly.

Sir, there is also a provision for hiking up the rent, i.e., “75% per annum on the basis of inflation.” Sir, therefore, the hike should be calculated on the basis of price index. It was 75% in respect of residential houses and 100% in respect of non-residential houses. Sir, such a high rate of rent is not affordable and it should be reduced immediately.

Sir, there is a provision under Section-18, 15% of non-rental charges are being collected. I personally think that it should not be permitted. Sir, again, under Section 8(1), maintenance charges 10% are being collected, which is also at a very high level and also non-affordable.

Sir, through you, my request to the Hon’ble Minister is, I have been representing for the last two months regarding the abnormal increase in the properties of residential and non-residential areas in the Municipalities and Corporations. Sir, in municipal areas, various taxes such as water tax etc. have

been hiked by about 600% to 700%. This is most unjustifiable. So, due to implementation of Rent Control Act and hiking of Municipal Taxes, the rent has been increased, with the result, poor and middle class people are facing great hardships. Sir, there is no rationalization being followed while enacting the law. Status of the municipalities, age of the building etc. are not being taken into consideration. My constituency Proddutur itself is an example for the same.

Sir, finally, through you, my request to the Hon'ble Minister is, the percentage defined with regard to increase of rent, maintenance charges etc., are very high and need to be considerably reduced. The registration of rental agreement should also be dispensed with. The bill in its present form is anti-poor, therefore, should be rationalized immediately.

Sir, I thank you for giving me this opportunity.

సా.6.40

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, మునిసిపాలిటీకి సంబంధించిన ఆడిటింగ్ సిస్టాన్ని, జెఎన్ఎన్‌యుఆర్ఎం ద్వారా వచ్చిన ఆదేశాల ప్రకారం ఆడిటింగ్ సిస్టాన్ని మారుస్తున్నామని చెప్పడం జరిగింది. ఈరోజు పెద్ద పెద్ద మునిసిపాలిటీలలో, ఉదాహరణకు ఇటీవల హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్‌లో పని చేయకుండా చాలా పనులకు బిల్లులను రెయిజ్ చేసి పని పూర్తయినట్లు, కాంట్రాక్ట్‌కు ఇచ్చినట్లు, కాంట్రాక్టర్లు అధికారులు కుమ్మక్కై పెద్ద ఎత్తున కుంభకోణం జరిగినట్లు న్యూస్ పేపర్లో వచ్చింది. ఈ విషయంలో మా హైదరాబాదులో ఒక సామెత ఉంది. 'బల్దియ కాయపియా చెల్దియా' అంటారు. ఈ రోజు హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్‌లో జవాబుదారీతనం లేదు. అకౌంటుబిలిటీ లేదు. సరైన జమా-ఖర్చుల సిస్టం కూడా లేదు. బదిలీ అయిన అధికారుల పేర్ల మీద మంజూరు చేయించి, పనులు జరిగినట్లు, పనులు జరగకుండానే డబ్బులు డ్రా చేసిన సిస్టం ఈ రోజు హైదరాబాదులో కనిపిస్తోంది.

కాబట్టి, ఈ విషయంలో రానున్న రోజుల్లో అన్ని మున్సిపాలిటీలలో కూడా అధికారులకు సంబంధించి, పౌర సౌకర్యాలను మెరుగుపరిచే అనేక కార్యక్రమాలలో మెరుగైన ఆడిటింగ్ సిస్టం ఉండాలి. ఏదైతే ఆడిటింగ్ సిస్టాన్ని మీరిప్పుడు తీసుకొస్తున్నారో, ఈ యొక్క జమాఖర్చులే కాదు డెవలప్‌మెంటు యాక్టివిటీలలో కూడా పూర్తి స్థాయిలో ఆడిటింగ్ సిస్టం – జవాబుదారీతనంతో ఉండాలి. దాంట్లో కూడా నాణ్యమైన పనులకు బదులు చాలా నాసి రకమైన పనులు జరుగుతున్నాయి. లక్షల కోట్ల రుపాయలు ఖర్చు పెడుతున్నప్పటికీ చాలా నాసిరకమైన పనులు జరుగుతున్నాయి. కాబట్టి రానున్న రోజుల్లో అన్ని పట్టణ ప్రాంతాలలో కూడా, మున్సిపాలిటీలు కావచ్చు, కార్పోరేషన్లు కావచ్చు నాణ్యమైన పనులు జరిగే విధంగా ప్రాపర్ ఆడిటింగ్ సిస్టాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎ.సురేష్ (ఎర్రకొండపాలెం): అధ్యక్షా, ఈనాడు మన పురపాలక శాఖామాత్యులు ప్రవేశ పెట్టిన అద్దె నియంత్రణా చట్టం ఏపీ కంట్రోల్ యాక్ట్-2011 ను నేను సంపూర్ణంగా సమర్థిస్తూ బలపరుస్తున్నాను. ఈ యొక్క చట్టం ఆంధ్రప్రదేశ్ భవనముల తొలగింపు స్థానంలో అంటే ఆంధ్రప్రదేశ్ భవనముల నియంత్రణా చట్టం 1960లో లీజు, అద్దె మరియు తొలగింపుల సంబంధంతో ఏదైతే ఏర్పాటు చేయబడిందో దాని స్థానంలో ఈ రోజు ఈ యొక్క క్రొత్త చట్టాన్ని మంత్రివర్యులు ప్రవేశపెట్టడం చాలా శుభశూచకం.

సా.6.50

అద్దె నియంత్రణ చట్టం ద్వారా ఎంతో శాస్త్రీయ బద్ధంగా ఈ రోజు రెంట్ టెనెన్సీ యాక్ట్‌లో వివిధ కాంప్లికేషన్స్‌లో టెనెంట్స్ అయితేనేమీ, ల్యాండ్ లార్డ్స్ అయితేనేమీ ఇబ్బందులు పడుతున్నప్పుడు వాటన్నింటిని సరళీకృతం చేస్తూ, డిస్‌ప్యూట్స్‌ను పరిశీలించడానికి కూడా ఏ.పి రెంట్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేస్తూ, సాలీనా సంవత్సరానికి కోటి రూపాయలు దీని మీద ఖర్చు పెట్టే విధంగా వెసులుబాటు చేయడం ఆనందదాయకం. అద్దె నియంత్రణ చట్టం ద్వారా ప్రజలలో కొంత వ్యతిరేకత ఉన్న మాట వాస్తవం. దాని ద్వారా ఎన్నో ఉద్రిక్తతలకు దారి తీస్తున్న తీరును కూడా చూస్తున్నాం. ఇటువంటి వాటిని రూపుమాపడానికి ఈ చట్టం ఉపయోగపడుతుందని నేను భావిస్తున్నాను. రెంట్ కంట్రోల్ యాక్ట్ కేవలం కార్పోరేషన్‌లు, మునిసిపాలిటీలుగా ఉండి జనాభా మూడు లక్షలకు పై చిలుకు ఉంటేనే వర్తిస్తుందని చట్టంలో చెప్పడం జరిగింది. ఈ చట్టం కేవలం ఎక్కడైతే అద్దె పది వేల రూపాయలలోపు ఉంటుందో అక్కడే వర్తిస్తుందని కూడా చెప్పడం జరిగింది.

కొత్త బిల్డింగ్స్‌కు సంబంధించి పదిహేను సంవత్సరాల వరకు వర్తించవని కూడా చెప్పడం జరిగింది. దీని ద్వారా దీని పరిధి తగ్గిపోయిందని నేను భావిస్తున్నాను. మంత్రి వర్యులు మరొకసారి పరిశీలించి దీనికి వెసులుబాటు కల్పించడానికి అవకాశముంటే తప్పనిసరిగా వెసులుబాటు కల్పించాలని కోరుతున్నాను. ఈ రోజు ప్రవేశపెట్టిన రెంట్ టెనెంట్ యాక్ట్ గురించి ప్రస్తావిస్తూ, కేంద్ర ప్రభుత్వం, జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యువల్ మిషన్ కింద ఏడు సంవత్సరాలలో యాభై వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయాలని చెప్పారు. అందులో భాగంగానే రాష్ట్రంలో సుమారు పదకొండు వేల కోట్ల రూపాయలకు ప్రాజెక్టులను తీసుకురావడం జరిగింది. ఈ నిధులను మనం వినియోగించుకోవాలంటే వీటికి సంబంధించి కొన్ని సంస్కరణలు చేయాలని వారు చెప్పారని కూడా ఇందులో ప్రస్తావించారు. ఆ సంస్కరణలో భాగంగానే ఈ రోజు రెంట్ కంట్రోల్ యాక్ట్ ప్రవేశ పెట్టడం జరిగింది. దీని గురించి కొన్ని సూచనలు మీ ద్వారా తెలియజేయాలనుకుంటున్నాను. రెంట్ ట్రిబ్యునల్ ఆర్బిట్రేషన్ గురించి చట్టంలో చెప్పిందేమిటంటే ఛైర్ పర్సన్ ప్లస్ మెంబర్స్ as deemed fit by the Government అని చెప్పారు.

ఇంత లూజుగా రెంట్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేస్తే మెంబర్స్ సంఖ్య ఎంత వరకు ఉంటుందనే దాని గురించి క్లారిటీ లేదు కాబట్టి దీని మీద స్పష్టత వస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను. అలాగే, రెంట్ ట్రిబ్యునల్స్‌ను ఎన్ని చోట్ల ఏర్పాటు చేస్తారు? ఈ బెంచెస్ పరిధి ఏంటి? కంపోజిషన్ ఏమిటనే దాని గురించి కూడా విపులంగా చర్చిస్తే బాగుండేదని నేను భావిస్తున్నాను. రెంట్ ట్రిబ్యునల్‌లో రెంట్ కంట్రోలర్స్, అడిషనల్ రెంట్ కంట్రోలర్స్ పదవుల గురించి ప్రస్తావించారు. వీరికి డెలిగేషన్ ఆఫ్ పవర్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఎంత వరకు డెలిగేషన్ చేయొచ్చనే దాని గురించి కూడా స్పష్టత కావాలని నేను భావిస్తున్నాను.

రెంట్ కంట్రోల్ యాక్ట్ ద్వారా అన్ని వర్గాల వారికి, అన్ని రకాల ఇన్‌కమ్ గ్రూపుల వారికి అద్దెలకివ్వడానికి ఏ మాత్రం ఇబ్బంది లేకుండా సులువుగా అద్దె గృహాలు దొరుకుతాయని నేను భావిస్తున్నాను. దీనికి సంబంధించిన డిస్‌ప్యూట్స్ సమతుల్యంగా లేవనేది మనకందరికీ తెలిసిన విషయమే. In existing Act 'lenient more towards tenants' అని మరి కొన్ని చోట్ల 'lenient more towards landlords' అని చాలా చోట్ల అనిపిస్తుండేది. కానీ ఇప్పుడొక సమతుల్యం పాటిస్తూ ల్యాండ్ లార్డ్స్‌కు మరీ ముఖ్యంగా టెనెంట్స్‌కు వారి యొక్క హక్కులను కూడా సమతుల్యంతో ప్రస్తావించడం చాలా శుభసూచకం, సంతోషదాయకమని నేను భావిస్తున్నాను. మరొక్కసారి సంబంధిత మంత్రి వర్యులు ఈ చట్టాన్ని చాలా సైంటిఫిక్‌గా తయారు చేసినందుకు అభినందిస్తూ నేను సంపూర్ణంగా దీనిని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి: అధ్యక్షా, అద్దె నియంత్రణ బిల్లు చాలా పెద్ద బిల్లుగా భావించి చాలా పేజీలతో కూడిన బిల్లును మంత్రి గారు సభలో పెట్టడం జరిగింది. దీన్ని గురించి ప్రజల అభిప్రాయాలు తీసుకోవలసిన అవసరమున్నది. అంతే కాకుండా దీనిని సెలక్ట్ కమిటీకి కూడా పంపించి లోతుగా అధ్యయనం చేసి ఈ బిల్లును తీసుకొస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను. ఎందుకంటే ఇది ముఖ్యమైన బిల్లు కనుక అధ్యయనం చేయకుండా లోతుగా పరిశీలించకుండా, దీంట్లో ఉన్న మంచి చెడ్డలు ఏమిటనేది గమనించి ప్రజల అభిప్రాయాలు కూడా తీసుకొని సెలక్ట్ కమిటీకి పంపిస్తే ఇంకా సమగ్రంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నాను. అదే విధంగా అకౌంట్స్, బడ్జెట్, ఆస్తుల నిర్వహణ, ఆడిట్‌కు సంబంధించిన పట్టణ స్థానిక సంస్థలన్నింటిలో ఒకటే పద్ధతి తీసుకురావాలని ఆలోచన చేస్తున్నారు, అది బాగానే ఉంటుంది. దానితోపాటు పట్టణాలలో జరిగే అభివృద్ధి పనులు, వాటికి కేటాయిస్తున్న బడ్జెట్, ఆ పనులు ఏ విధంగా జరుగుతున్నాయి, ఏ రకమైన నాణ్యత ఉన్నాయి, మౌలికమైన సదుపాయాలు కల్పించే విషయంలో కూడా లోతుగా పరిశీలించాలి. పట్టణాలలో గ్రేడ్-I, గ్రేడ్-II అనే మున్సిపాలిటీలుగా చెబుతున్నారు. ఈ మధ్య కాలంలో మున్సిపాలిటీల సంఖ్యను కూడా పెంచారు. పురపాలక సంఘాలు పెరుగుతున్నాయి తప్ప వాటికి అవసరమైన నిధులు సమకూర్చే విషయంలో, వాటిని అభివృద్ధి చేసే విషయంలో గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు ఏ రకమైన తేడా లేదు. మున్సిపాలిటీలు కావడం వల్ల అదనంగా పన్నులు వేస్తున్నారే తప్ప అంతకంటే ఎక్కువ అభివృద్ధి ఏమీ కనిపించడం లేదు. కాబట్టి పట్టణాలలో మౌలికమైన సదుపాయాలు కల్పించే విషయంలో, ముఖ్యంగా స్లమ్ ఏరియాలో ఉండే పేద ప్రజలు, మధ్య తరగతి ప్రజలుండే ప్రాంతాలలో ఇప్పటికి కూడా రోడ్ల సౌకర్యం, ఎలక్ట్రిసిటీ సౌకర్యం, మంచినీటి సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. అందువల్ల పట్టణాలను మరింత సమగ్రంగా అభివృద్ధి చేయడానికి కావలసిన ఆలోచన చేయాల్సిన అవసరమున్నది. దాని విషయంలో కూడా ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని, ప్యాకేజీగా తీసుకొని పట్టణాల అభివృద్ధి కొరకు చిత్తశుద్ధితో పనిచేయాల్సిన అవసరమున్నది కనుక ఈ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపించాలని ప్రభుత్వానికి మీ ద్వారా సూచన చేస్తున్నాను.

డా. జయ ప్రకాష్ నారాయణ్: అధ్యక్షా, అకౌంటింగ్‌కు సంబంధించి అక్రూయల్ బేస్డ్ అకౌంట్‌ను పూర్తిగా సమర్థిస్తున్నాం. దీనిని మరింత మెరుగు పరచే ఫండ్ బేస్డ్ అకౌంటింగ్ సిస్టం ఉన్నది. ఈ మధ్యనే బెంగుళూరు మున్సిపల్ కార్పోరేషన్‌లో అమలు చేశారు. ఫండ్ బేస్డ్ అకౌంటింగ్ సిస్టంను మన రాష్ట్రంలో కూడా అమలు చేయడానికి చర్యలు చేపట్టాలని మంత్రి గార్కి సూచిస్తున్నాను. రెంట్ కంట్రోల్ యాక్ట్ చాలా

నిరుత్సాహాన్ని కలుగజేసింది. భారత ప్రభుత్వం రెంట్ కంట్రోల్ యాక్ట్‌ను సరళీకృతం చేసి ఆస్తి హక్కులను కాపాడమని కోరింది. ఒక వ్యక్తి జీవితమంతా పొదుపు చేసి పెట్టుబడి పెట్టి చిన్న ఇల్లు కట్టుకుంటే అది అద్దెకిచ్చిన పాపానికి వాడి జీవితం నరకం కాకుండా చేయండి లేదంటే నగరంలో కొత్త నిర్మాణాలు జరగవనే ఉద్దేశంతో పంపిస్తే అసలు సంకల్పానికి, చట్టానికి సంబంధం లేకుండా ఉన్నది. ఇదొక చాంతాడంత చట్టం, గందరగోళమైన చట్టం, ఇల్లు అద్దెకిస్తే నరకంగా మారే చట్టాన్ని చిన్న చిన్న మార్పులతో మళ్లీ తీసుకొచ్చి పెట్టారు.

జీవితమంతా కూడబెట్టిన డబ్బుతో హైదరాబాదు నగరంలో ఇల్లు కట్టుకొని అద్దెకిస్తే రిటైర్ అయిన తర్వాత ఆ ఇంట్లోకి వెళ్లలేక కన్నీళ్లు కారుస్తూ చనిపోయిన వారున్నారు. రెంట్ల విషయంలో అద్దెకు ఒకసారి ఇల్లు ఇచ్చినట్లైతే ఇల్లు పోయినట్లవుతుంది. సొంతింటిదారులు కన్నీళ్లు కారుస్తున్నారు. ఒక గౌరవ సభ్యుడు నా అన్న గారికే ఇటువంటి సంఘటన జరిగింది కానీ నేను ఏం చేయలేకపోయానని ఈ సభలోనే కనీసం మూడు సార్లు నాకు చెప్పారు.

రా. 7.00

డా.జయప్రకాశ్ నారాయణ్: ఈ నేపథ్యంలో, ఈ బిల్లు సంకల్పం మంచిదైనా కూడా, బిల్లు డ్రాఫ్టింగ్ మాత్రం మరింత గందరగోళానికి దారితీసేదిగా ఉంది. రెండవ అంశమేమిటంటే, ఇలాంటి చిన్న, చిన్న అంశాలైన పది వేల రూపాయల లోపల రెంట్ ఉన్నటువంటి అంశాలు adjudication కావాలనే ఉద్దేశంతో భారత ప్రభుత్వం స్థానిక న్యాయాలయాల చట్టాన్ని చేసింది. ఎన్నోసార్లు నేను సభలో ప్రస్తావించాను. ఇలాంటి విషయాలన్నీ కూడా స్థానిక న్యాయాలయాల ద్వారా పరిష్కరించవచ్చు. ఆ న్యాయాలయాలను ఏర్పాటు చేయండి. ప్రతి దానికి చాంతాడంత ట్రిబ్యునల్స్, గందరగోళం అక్కర్లేదని గతంలో నేను చెప్పడం కూడా జరిగింది. కానీ, ఎందుకో బధిర శంఖారావంలాగ ఉన్నది. మరో బిల్లులో కూడా కొత్తగా ట్రిబ్యునల్స్, కొత్తగా స్పెషల్ కోర్టులను ఏర్పాటు చేస్తూ, ఒక బిల్లును ఇవాళ ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టింది.

అధ్యక్షా, ఈ నేపథ్యంలో పెద్దలు, గౌరవ సభ్యులు, జూలకంటి రంగారెడ్డి గారు చేసిన ప్రతిపాదనను నేను కూడా సమర్థిస్తున్నాను. దయచేసి ప్రిస్టేజీకి ఈ బిల్లును తీసుకుపోకండి. ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపి, చర్చించి కాస్త సింప్లిఫై చేద్దాం. త్వరగా దీన్ని తేల్చేద్దాం. మీకు ఏ సంకల్పం గురించి చెప్పారో, దాన్ని సింప్లిఫై చేద్దాం. మనకు JNNURM నుంచి నిధులు వచ్చేట్టుగా, బ్యాంకుల నుంచి నిధులు వచ్చేందుకు వీలుగా ఈ బిల్లును మరింత సులభతరం చేయవచ్చు. ఇల్లు కట్టుకున్న పాపానికి, ఎందుకు ఇల్లు కట్టుకున్నానని, ఎందుకు అద్దెకు ఇంటిని ఇచ్చానని చాలా మంది ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో కన్నీళ్లు కారుస్తున్నారు. ఇల్లును అద్దెకు తీసుకున్నావాడు, యజమానిపై రుబాబు చేస్తుంటే, ఏమి చేయాలో తెలియక ఎంతో మంది స్వంత ఇంటి యజమానులు మీ దగ్గరికో, నా దగ్గరికో సమస్య పరిష్కారానికి వస్తున్నారు. లేకపోతే గుండాల దగ్గరకో, పోలీస్ అధికారుల దగ్గరకో పరిష్కారం కొరకు వెళ్లుతున్నారు. పోలీసులు పంచాయితీలు పెట్టేస్తున్నారు. ఆ విషయం మనకందరికీ తెలుసు. అనవసరంగా మనం లిటిగేషన్ పెంచి, ఇంటి స్వంతదారుల జీవితాన్ని హరించేస్తున్నాం. ఇది సరైన పద్ధతి కాదు. ఈ కారణంగా అద్దెకు ఎవరైనా ఇంటిని ఇవ్వమని యజమాని వద్దకు వస్తే, వాళ్ల బ్రతుకు తెల్లారేటట్టు చేస్తున్నారు. బలమైన ఇంటి స్వంతదారుడు ఇక లాభం లేదనుకున్నవాడు, రుబాబు చెలాయిస్తున్నాడు. ఇదే రకమైన నష్టం జరుగుతోంది. కాబట్టి ఈ చట్టం ఆ సమస్యకు పరిష్కారం కానే కాదు. దయచేసి బిల్లును సెలెక్ట్ కమిటీ ముందు ఉంచండి. భవిష్యతు తరాల వారి గురించి ఆలోచించి, ఒక మంచి

పరిష్కారం వచ్చేట్టుగా చట్టాన్ని చాలా వేగంగా తీసుకువద్దాం. మీకేమి నష్టం కల్గకుండా, మీరు ప్రతిష్టకు పోకుండా, ఆ పని చేస్తారని నేను ఆశిస్తున్నాను.

MR. DEPUTY SPEAKER: Now, the Minister for Municipal Administration and Urban Development will reply.

శ్రీ ఎం. మహీధర్‌రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా మంది ఈ రెండు బిల్లుల మీద, ముఖ్యంగా ఈ రెంట్ కంట్రోల్ బిల్లు మీద ఎక్కువ సూచనలు, సలహాలు మరియు వారి అభిప్రాయాలను వెలిబుచ్చినందుకు, మొట్ట మొదట వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, యాక్ట్ సామాన్యునికి కూడా అర్థమయ్యేటట్లుగా ఉండే విధంగా అన్ని విషయాలను కూలంకషంగా దీంట్లో పొందుపర్చడం జరిగింది. ఇందులో ఏ రకమైన కొత్త విషయాలను చేర్చ లేదు. ఉన్న వాటికే మరింత మెరుగ్గా, సరళీకృతంగా ఉండేటట్టుగా చేయడం జరిగింది. వాటిని ఎప్పుడో 1940వ సంవత్సరంలో తయారు చేసినటువంటివి. ఈ యొక్క చట్టాలు అనుగుణంగా మనమేమైతే ఈ రెంట్ కంట్రోల్ సిస్టమ్స్‌ను ఏర్పాటు చేసుకుంటున్నామో, వాటిని ఇప్పుడు ఉన్న పరిస్థితులకు అనుగుణంగా పెద్దలు, డా.జయప్రకాశ్ నారాయణ్ గారు చెప్పినట్లుగా, ఇల్లు కడితే రెంట్ ఇచ్చేందుకు బయపడే పరిస్థితులుంటే, వాటిని తొలగించడానికి చేసే ఒక చిన్న ప్రయత్నమే గానీ, ఇక్కడ ఎక్కడ కూడా వారిని మరింతగా బాధించాలనే ఆలోచన, లేకపోతే రెంట్‌ను ఇంటిని తీసుకుని, వారికి పూర్తి స్థాయి సౌకర్యాన్ని కల్పించాలనే ఆలోచనతో ఈ చట్టాన్ని తయారు చేయబడింది కాదు.

దీంట్లో ప్రధానమైన అంశాలు ఏమిటంటే , మిత్రులు లింగారెడ్డి గారు మాట్లాడేటప్పుడు, అగ్రిమెంట్‌కు రిజిస్ట్రేషన్ అవసరం లేదు అన్నారు. రిజిస్ట్రేషన్ అగ్రిమెంట్‌కు అవసరం లేదని లింగారెడ్డి గారు భావించవచ్చేమోగానీ, దీనికి మనం చట్టబద్ధత కల్పించేటప్పుడు, ఈ చట్టబద్ధతకు సంబంధించి ఒక రెంట్ కంట్రోల్‌కు సంబంధించి, మనం దీన్ని అఫీషియల్‌గా ఒక జుడీషియల్ టీమ్‌ను కూడా దీంట్లో పెట్టేటప్పుడు, ఖచ్చితంగా ఒక అగ్రిమెంట్ అనేది లేకపోతే దానికి ఏ రకంగా కూడా validity ఉండదు. ఆ విషయాన్నే గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. దీని వలన ఉభయులకు కూడా మేలే గానీ, ఎక్కడ కూడా దీని వల్ల నష్టమనేది లేదు.

రెండవ విషయమేమిటంటే, maintenance charges, price indexing, amenities charges గురించి గౌరవ సభ్యులు లేవనెత్తారు. ఎక్కడైనా సరే మౌలిక వసతులు, అదనపు వసతుల కల్పనకు ఎప్పుడైనా సరే టెనెంట్‌దారుడు అడిగినప్పుడు భవనదారుడు వాటిని కల్పించాల్సిన ఆవశ్యకత ఏర్పడినప్పుడు, లేకపోతే భవనానికి ఊహించని మరమ్మతులు చేయవల్సిన పరిస్థితులు ఏర్పడినప్పుడు ఆ పరిస్థితులు ఉభయుల యొక్క ఆమోదంతో ఆ కార్యక్రమాన్ని చేపట్టినప్పుడు మాత్రమే ఆ రకమైన పర్సంటేజీలను ఇక్కడ పొందుపర్చడం జరిగింది.

ఇంకొకటి ఏమిటంటే, Municipal taxes అంటే ఇక్కడ సంబంధం లేకపోయినా, ఈ రెంట్ కంట్రోల్ యాక్ట్‌కు సంబంధించి సభ్యులు, లింగారెడ్డి గారి యొక్క ఆవేదనను సంపూర్ణంగా అర్థం చేసుకున్నాం. ఈ పన్నుల పెంపుదల అనే అంశంపై రేపు ఉదయం సభలో ప్రశ్న ఉంది. ఆ ప్రశ్నకు సమాధానం చెప్పేటప్పుడు

లింగారెడ్డి గారికి సంపూర్ణంగా కడప జిల్లా ప్రొద్దుటూరులో పెరిగిన పన్నుల వివరాలతో కూడా తెలియపర్చడం జరుగుతుంది. అంతేగానీ వారు ఆపాదించినట్టుగా, వారు చెప్పినట్టుగా మొత్తం ప్రొద్దుటూరు పట్టణంలో ఎక్కడ కూడా 400, 600 పర్సెంట్లు పన్నులు పెరిగిన దాఖలాలు లేవు. రేపు ఉదయం వారికి ఎన్ని అసెస్‌మెంట్లు, ఏ,యే వర్గాల వారికి ఏ మేరకు పెరిగినాయనే విషయాన్ని కూడా వారికి తెలియపర్చడం జరుగుతుందని కూడా మనవి చేస్తున్నాను.

ఇంకో విషయమేమిటంటే, పెద్దలు, కిషన్ రెడ్డి గారు మాట్లాడేటప్పుడు జి.హెచ్.ఎం.సి. వర్క్సులో జరుగుతున్న అవకతవకలు, దీని వలన ప్రస్తుతం మనం తీసుకువచ్చిన ఈ అకౌంటింగ్ సిస్టమ్ వలన ఈ Double Entry Accrual Based Accounting System వలన మరింత మెరుగ్గా దానిని, ఆ యా మునిసిపాలిటీల్లో ఈ యొక్క మోసాలకు గానీ, ఆర్థికపరమైన లోపాలు గానీ ఎక్కడా జరగకుండా దీన్ని పటిష్టవంతంగా చేయమని వారు ఒక చక్కటి సూచన చేశారు. ఇవి జరగకుండా ఉండడానికి, వాస్తవానికి సంబంధించిన పూర్తి వివరాలతో వాటికి ఎక్కడ కూడా మైనర్ లూప్‌హోల్స్‌కు కూడా తావు లేకుండానే ఈ యొక్క సిస్టమ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. తప్పకుండా వారు చెప్పిన విషయాలన్నీ కూడా, దీంట్లో పొందుపరచబడి ఉన్నాయని తెలియజేసుకుంటున్నాను.

మిత్రులు, సురేష్ గారు మాట్లాడినారు. వారు మాట్లాడేటప్పుడు కొత్త భవనాలకు సంబంధించి 15 సంవత్సరాలకు పైబడిన భవనాలకు మాత్రమే ఈ యొక్క చట్టం వర్తిస్తుందని 15 సంవత్సరాల లోపల నిర్మించిన భవనాలకు ఇది వర్తించలేదని, దాన్ని కూడా పరిశీలించమని చెప్పారు. బేసిక్‌గా నేను ఒకే ఒక విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. దీని ద్వారా మన రాష్ట్రంలో కేవలం ఏడు మునిసిపల్ కార్పొరేషన్స్‌లో మాత్రమే సభ్యులు చెప్పినట్టుగా, మూడు లక్షల జనాభా దాటినవి, వీటికి సంబంధించి కేవలం ఏడు మునిసిపల్ కార్పొరేషన్స్‌కు మాత్రమే ఈ యొక్క చట్టం వర్తిస్తుంది. వీటిలో కూడా ట్రిబ్యునల్‌లో ఉండే సభ్యులు, వారికి పూర్తిగా వివరాలు, వారు ఎవరెవరనేది కూడా దాంట్లో వివరాలు పొందుపర్చలేదని అన్నారు. వారికి పూర్తి వివరాలతో పాటు ఎవరెవరు ఈ యొక్క కార్యక్రమంలో అపాయింట్ చేస్తున్నామనేది కూడా పూర్తిగా తెలియపర్చడం జరిగింది. దీనికి సంబంధించి, ఒక District Judge with 5 years experience, దీంట్లో Indian Legal Services in Grade-I Post ఒకరు, అలాగే a Secretary of Law Department of State Government with two years experience కల్గిన వారు దీంట్లో సభ్యులు. An Advocate with 10 years experience కూడా దీంట్లో సభ్యులుగా ఉంటారు. A sitting or Retired Judge of High Court, Chairpersonగా ఉండేటందుకు దీంట్లో అర్హతగా నిర్ధారించబడింది. అందుకనే దీంట్లో ఊరికే పేరుకు మాత్రమే నియమించడం గాకుండా, ఈ యొక్క Rent Control Tribunalను కూడా సమర్థవంతంగా అంటే న్యాయబద్ధతతో, న్యాయబద్ధమైన విషయాలను సంపూర్ణంగా తెలిసిన వ్యక్తులనే ఇందులో నియమించడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

మిత్రులు, రంగారెడ్డి గారు మాట్లాడేటప్పుడు, ఈ యొక్క Municipality లంటేనే పన్నులు పెంచడం తప్పితే, ఎలాంటి మౌలిక వసతులను కల్పించడంలేదని, ఈ నియంత్రణ కంటే కూడా ముందుగా ఆ కార్యక్రమాలపై దృష్టి సారించాలని చెప్పి వారు మాట్లాడం జరిగింది. తప్పకుండా రేపు ప్రశ్నకు సంబంధించి మాట్లాడేటప్పుడు ఆ యొక్క పన్నులపై పూర్తి వివరాలను మరియు ప్రభుత్వ వివరణను కూడా సభ్యులకు తెలియజేయడం జరుగుతుందని చెబుతున్నాను.

స్లమ్ డెవెలప్‌మెంట్‌కు సంబంధించి ఏ రకమైన కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టబోతున్నదనే విషయాలను, బహుశా రంగారెడ్డి గారితో ఎప్పటికప్పుడు అన్ని విషయాలు కూడా వారితో చర్చిస్తుంటాం. అది వారికి తెలుసు. Ray Programme క్రింద రాబోయే మూడు సంవత్సరాల కాలంలో ఈ రాష్ట్రంలో ఉండే అన్ని మునిసిపాలిటీల్లో కూడా స్లమ్ డెవెలప్‌మెంట్ ప్రోగ్రామ్ క్రింద రాష్ట్ర ప్రభుత్వానికి భారీ యెత్తున కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు రాబోతున్నాయనే సంగతి, దానికి సంబంధించి ముందుగా శాంపిల్ క్రింద ఈ సంవత్సరం ముందుగా హైదరాబాద్ సిటీలోని రాజేంద్రనగర్ ఏరియాను తీసుకోవడం జరిగింది. సుమారు 900 కోట్ల రూపాయల ఖర్చుతో అక్కడ ఉన్న రమారమి 98 స్లమ్స్‌ను పూర్తి స్థాయిలో డెవెలప్ చేయడానికి ప్రాజెక్ట్ సిద్ధంగా ఉందని కూడా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అలాగే పెద్దలు, డా.జయప్రకాశ్ నారాయణ్ గారు మాట్లాడుతూ ఈ యొక్క సిస్టమ్‌ను మీరు చాలా భారీగా తయారు చేశారు, అవగాహన చేసుకోవడానికి ఇది సంపూర్ణంగా లేదని, కాబట్టి ఏదో హడావిడిగా దీన్ని ప్రవేశపెట్టాలనే ఆలోచన, తపనతో మీరు చేయకుండా ఎక్కడా బేషజాలకు పోకుండా, సెలెక్ట్ కమిటీకి ఈ సవరణను పంపి తొందరగానే దీనిపై నిర్ణయాన్ని చేద్దామనే రీతిలో మాట్లాడారు.

కానీ, అధ్యక్షా, అందరూ ఊహించినట్టుగా దీంట్లో ఎక్కడ కూడా టెనెంట్‌కు ఒక్కరికే మేలు చేసే విధానం లేదు. దీంట్లో ఇంటి యజమాని ఎవరికైతే భద్రత ఇవ్వాలనో, యజమాని భద్రతను గతంలో కంటే కూడా మెరుగుపర్చి, ఈ సవరణలో ఇవ్వడం జరిగింది. గతంలో ఇంటి యజమానికి సరైన భద్రత లేదు కానీ ఇందులో క ల్పిస్తున్నాం. ఎందుకు కల్పించాల్సి వచ్చిందంటే, ఈ యొక్క పట్టణాల్లో ఈ రోజున పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా అద్దె భవనాలు, పెద్దలు, డా. జయప్రకాశ్ నారాయణ్ గారు చెప్పినట్టుగా, ఈ చట్టంలో ఉన్న విధానాల వలన ముందుకు ఎవరూ రాకపోవడం, అద్దె భవనాల నిర్మాణం కోసం కూడా ఎవరూ ప్రయత్నం చేయకపోవడం, వారు చెప్పినట్టుగా ఈ యొక్క భవనాలను నిర్మించడం వలన పూర్తిగా మరింత ఊబిలోకి కూరుకుపోవడం తప్పితే పెద్దగా ఉపయోగం లేదనే భావన వచ్చిన తరువాత, భవనాల యొక్క కొరత తీవ్రంగా ఉంది. అద్దె భవనాలకు సంబంధించి, దీనిని కూడా సమర్థవంతంగా ఎదుర్కొనేటట్టుగా సులభతరంగా, వారికెవరికి కూడా సమస్య లేకుండా ఉండేటట్టుగా ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఎక్కడ కూడా భవన యజమాని ఈ భవనాన్ని అద్దెకు ఇచ్చాను, మరల నాకు భవనం తిరిగి రాదేమోననే భావన గానీ, ఎందుకు అద్దెకు ఇచ్చానేమోననే భావన గానీ రావడానికి ఇందులో వాటికి తావు లేదండి. దీంట్లో భవన యజమానికి సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలను కూడా తీసుకోవడం జరిగింది.

రా.7.10

రెండవది, ఇక్కడ ఎక్కడా కూడా కోర్టుకు పోయి నెలల తరబడి సంవత్సరాల తరబడి న్యాయం కోసం ఎదురు చూడవలసిన అవసరం లేదు. ఏ.పీ రెంట్ కంట్రోల్ ట్రైబ్యునల్ ఏదైతే ఉందో, వారు బాగా అనుభవజ్ఞులైన వ్యక్తులు, ఇందాక నేను చదివి వినిపించిన పేర్లు. అంటే ఎవరెవరు ఆ స్థానానికి అర్హులని ఆ అర్హతలను చదివి వినిపించడం జరిగింది. వారి యొక్క సమక్షంలో, వెనువెంటనే కేసులను పరిష్కరించడం జరుగుతుంది. అందువలన దీని వలన ఎక్కడా కూడా, అద్దెకు తీసుకున్న వాడు ఎప్పుడు ఖాళీ చేయాలో, వెను వెంటనే అనే భావన లేకుండా, భవన యజమాని కూడా తనకు భవనం అవసరమైనప్పుడు తాను నిర్దేశించి

చూపించిన కారణాలతో వెనువెంటనే అద్దెదారుడు  ఖాళీ చేసే విధంగా ఈ యొక్క చట్టంలో పూర్తిగా పొందుపరచబడింది.

దీనిలో చాలా క్లియర్‌గా ఇచ్చాము. ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ భవనాన్ని నిర్మించుకొని ఎవరైనా అద్దెకిచ్చినట్లయితే,  వాళ్లు ప్రభుత్వ ఉద్యోగం నుంచి పదవీ విరమణ పొందిన వెంటనే  భవనాన్ని ఖాళీ చేయమంటే ఖాళీ చేసి ఇవ్వాలనేది.  అలాగే యుద్ధంలో ఉండి ఎవరైనా చనిపోతే, వారి కుటుంబానికి సంబంధించిన వ్యక్తులు వచ్చి మా యొక్క భవనాన్ని ఖాళీ చేయమంటే వెనువెంటనే ఖాళీ చేసేటట్లుగా ఆ రకమైన సౌకర్యాలను కల్పించాము.  అలాగే, సీనియర్ సిటిజన్స్‌గా ఉన్న వారికి సొంత ఇంట్లో ఉండాలనుకునే వారికి, అద్దె ఇంట్లో ఉండి వారిని ఖాళీ చేయమంటే ఖాళీ చేసే విధంగా ఇలాగా అన్ని రకాల సౌకర్యాలను ఈ బిల్లులో పొందుపరిచాము.

అలాగే, అద్దెదారుడికి సొంత భవనం ఉంటే, ఖచ్చితంగా ఖాళీ చేసి తన సొంత భవనంలోకి వెళ్లాలి. అంతేగానీ, సొంత భవనాన్ని అక్కడ పెట్టి  అద్దె భవనంలో  కొనసాగుతాననే దానికి ఆస్కారం లేదు. ఇన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకొని మరింత సులభతరంగా అద్దె భవనాల  సంఖ్యను పెంచాలనే ఆలోచనతో, తద్వారా అద్దె భవనాలకు కొరత లేకుండా ఉండే విధంగా ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది.  అలాగే, దీనిలో మరొకటి గమనించవలసిందేమంటే, దీనిలో ఎక్కడా కూడా అనుమానాలకు తావు లేదు. పెద్దలు చెప్పిన ప్రతీ విషయం పొందుపరిచాం.  దయచేసి మెరుగైన విధానానికి సహకరించమని తమరి ద్వారా సభ్యులందరినీ కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER: The question is:

“That the Andhra Pradesh Rent Control Bill, 2011 (L.A.Bill No. 17 of 2011) be taken into consideration.”

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR. DEPUTY SPEAKER:  I shall now put the clauses to vote.

There are no Amendments to Clauses 2 to 75, Schedules I to IV, Clause 1, Enacting Formula and Long Title.

The question is:

"That  Clauses 2 to 75, Schedules I to IV, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 75, Schedules I to IV, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

శ్రీ జయప్రకాష్ నారాయణ్ : అధ్యక్షా, ఏదో మొక్కుబడిగా ఒక చట్టం చేసేద్దామంటే పాస్ చేద్దాం నాకు అభ్యంతరం లేదు. కానీ, నేను గ్యారంటీ ఇస్తున్నాను. ఈ చట్టం ఈ రూపంలో ఉంటే రాష్ట్రం మొత్తంలో మీకు వెయ్యి రిజిస్ట్రేషన్లు కూడా కావు. చేసేది చిత్తశుద్ధితో, ఇతర హక్కుల్ని పరిరక్షించి సింపుల్‌ఫై చేస్తే బాగుంటుంది. అసలు ఈ భాష .. ఈ రెంటు కంట్రోలరూ.. ఇదంతా కూడా ఎప్పుడో 70 ఏళ్ల క్రితం భాష . నేను ఎందుకు పట్టుబడుతున్నానో మీకు అర్థం కావడం లేదు. సరళీకృతం చేయాలనే మీ సంకల్పం మంచిదే, ఇది సరళీకృతం కాలేదు. ఇది purely bureaucratic and absolutely rigid process లో పెట్టారు. రేప్పొద్దున దీని వల్ల ఏ రిజిస్ట్రేషన్ జరగదు, ఏ ప్రయోజనం ఉండదు. అందుచేత సరళీకృతం చేయాలనే కోరిక ఉన్నట్లయితే మీరొక కమిటీని వేసినట్లయితే 10 రోజుల్లో చేసేద్దాం. కొంప మునిగిపోయిందేమి లేదు. దీనిని అపాలనేది మా ఉద్దేశం కాదు. దీనిలో వేరే దురుద్దేశాలేమి ఉండవు. But let us do something positive in 2011. 2011లో 1941 రకపు బిల్లు ఏమిటండీ? రెంటు కంట్రోల్ యాక్ట్ ఈ రోజుల్లో అసలు ఈ పద్ధతిలో ఏమిటి? దయచేసి ఆలోచించండి. ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా ముఖ్యమంత్రి గారు కూడా సభలో ఉన్నారు. కాబట్టి దయచేసి ఒక క్షణం నింపాదిగా ఆలోచించండి.

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి : అధ్యక్షా, ఇక్కడేమి పంతాలకు పట్టింపులకు పోవాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదు. కాకపోతే దీనిలో ఉన్న విషయాలను కూడా, ఎక్కడైతే ఒక మిలియన్ పాపులేషన్ దాటుతుందో అక్కడ మనం అయిదు వేలు, పది వేల లోపల ఉండే రెంటల్ భవనాలకు సంబంధించిన కార్యక్రమం ఇది. ఇక్కడ ఎక్కడా కూడా వేరే రకంగా పోవాలనే ఆలోచనగానీ, భావన గానీ దీని వలన మరింత కాంప్లికేషన్ చేయాలన్న ఉద్దేశంగానీ ప్రభుత్వం పరంగా ఎక్కడా లేదు. ఈ బిల్లులో పొందుపరచిన విధానాల మీద గౌరవ సభ్యులను సూచనలివ్వమనండి. తప్పకుండా విధానాలను ఆలోచన చేస్తాం. కానీ, అసలు ఈ బిల్లు మొత్తం లావుగా కనిపిస్తుంది, కాబట్టి ఈ దస్త్రం లావు ఈ దస్త్రాన్ని మేము ఆలోచన చేయమనంటే, నేను దానికి సంబంధించి..

శ్రీ జూలకంటి రంగారెడ్డి : (మైకు లేకుండా) భాష కూడా లావుగా ఉంది, అర్థం కావడం లేదు సార్.

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి : అధ్యక్షా, దీని విషయంలో మాకేమి పంతాలకో పట్టింపులకో పోవాల్సిన అవసరమేమి లేదు. కాకపోతే దీనిలో ఉండే cumbersome ఏమిటనేది సభ్యులు వివరించి చెబితే బాగుంటుంది.

(ఈ సందర్భంలో ట్రెజరీ బెంచీల నుండి " చాలా బాగుంది సార్ " అనే మాటలు వినిపించాయి)

SRI M. MAHEEDHAR REDDY (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT): Sir, I beg to move:

"That the Andhra Pradesh Rent Control Bill, 2011 be passed."

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Rent Control Bill, 2011 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

***THE ANDHRA PRADESH MUNICIAL LAWS (AMENDMENT) BILL, 2011 (L.A.BILL NO. 9 OF 2011)***

MR. DEPUTY SPEAKER: The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2011 (L.A.Bill No. 9 of 2011) be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR. DEPUTY SPEAKER: I shall now put the clauses to vote.

There are no Amendments to Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title.

The question is:

"That Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI M. MAHEEDHAR REDDY (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT): Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2011 (L.A.Bill No. 9 of 2011) be passed."

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2011 (L.A.Bill No. 9 of 2011) be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

**6. 2011, ఆంధ్రప్రదేశ్ (తెలంగాణాప్రాంత) ఇనాముల రద్దు (సవరణ) బిల్లు**

**(2011, సం.పు ఎల్.ఎ. బిల్లు నెం.8) (ఆమోదించబడినది)**

SRI N. RAGHUVEERA REDDY (MINISTER FOR REVENUE, RELIEF, REHABILITATION AND URBAN LAND CEILING): Sir, I beg to move:

"That the Andhra Pradesh (Telangana Area) Abolition of Inam (Amendment) Bill, 2011(L.A.Bill No. 8 of 2011) be taken into consideration."

MR. అDEPUTY SPEAKER: Motion moved.

Now discussion on the Bill.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Just one submission to the Chair, స్పీకర్ గారు మాకు ఏమి చెప్పారంటే, నాలుగు బిల్స్ తెస్తారని చెప్పారు. స్పీకర్‌గారు అదే చెప్పారు. రేపు ఉదయం నుండి ఏ సమయంలో కూర్చోవాలో తెలియదు. ఎల్లుండి మరలా అదే.. మాకు రోజులివ్వరూ.. ఉన్న రోజుల్లో ఇలాగంటే.. ఎలా?

(అంతరాయం)

శ్రీ డి.శ్రీధర్ బాబు : అధ్యక్షా, మేమందరం కూడా కోపరేట్ చేస్తున్నాం. సభా సమయాన్ని ఉపయోగించుకొని బిల్లు ద్వారా కూడా వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేయవచ్చు. వద్దంటే ఎట్లా సార్..

(అంతరాయం)

We want an active Opposition to be alive all the time. That is the real intention of ours.

రా.7.20

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఇది Abolition of Inam Act 1955. తెలంగాణాకు సంబంధించి దీన్ని చేసినప్పుడు పర్మనెంట్ టెనెంట్ అనీ, ప్రొటెక్టెడ్ టెనెంట్ అనీ, నాన్ ప్రొటెక్టెడ్ టెనెంట్ అని మూడు రకాలైన టెనెంట్స్ ఉంటారు. వీరందరికీ ఆక్యుపెంట్ రైట్స్ ఇవ్వాల్సి ఉంది. ఈనాటికీ కూడా 24077 మంది ఇంకా అటువంటి సర్టిఫికెట్ పొందలేక ఉన్నారు. దీనికి కారణమేమంటే, పర్మనెంట్ టెనెంట్ క్రింద వచ్చే వారికి ఆనాడు ఉన్నటువంటి ల్యాండ్ రెవెన్యూ మీద if it is dry land 25 times of that land revenue amount Government కి కట్టాలి. If it is a wet land 9 times. Where as protected tenant కి if it is dry land 40 times of land revenue, if it is wet land 30 times of land revenue. Non protected tenant కి dry land అయితే 60 times, Wet land అయితే, 20times of land Revenue ఆ డబ్బు కట్టాల్సిన అవసరం ఉంది. ఆ కట్టే సామర్థ్యం వీరికి లేదని మేం గుర్తించాం. కోనేరు రంగారావు గారి కమిటీ కూడా దీని విషయమై సిఫార్సు చేసి ఉన్నారు. ఈ రోజు వీటన్నిటినీ కూడా మాఫీ చేయాలని, అటువంటి ఏ డబ్బూ కట్టకుండానే వారందరికీ ఆక్యుపెంట్ రైట్స్ సర్టిఫికెట్స్ ఇచ్చే విధంగా వెసులుబాటు కల్పించేందుకు ఈ అమెండ్‌మెంట్‌ని ఈ సభ ముందుకు తీసుకురావడం జరిగింది. ఇవి లేకపోవడం వల్ల బ్యాంకుల్లో వారికి అప్పులు లభించడం లేదు. ఇన్‌పుట్స్ దొరకడం లేదు. ప్రభుత్వం యొక్క సౌలభ్యం కూడా ఏమి దొరక్క అనేక రకాలైన ఇబ్బందులు పడుతున్నారు. అందుకనే ఈ అమెండ్‌మెంట్ 24077 మంది బీద రైతులకు తరతరాల

నుండి సాగుచేసుకొంటున్న వారికి ఉపయోగపడుతుంది. కాబట్టి, గౌరవ సభ్యులందరూ ఏకగ్రీవంగా దీన్ని ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ జి. కమలాకర్ (కరీంనగర్): అధ్యక్షా, ఈ చట్టం పేదవారికి ఎంతో మంచిది. ఈ Occupancy Rights Certificate (ORC) ఇవ్వాలంటే కష్టమౌతోంది. మా తెలంగాణా ప్రాంతమైన కరీంనగర్‌లో ఖైరతీ ఇనామ్ ఉంటుంది. సుమారు 40 నుండి 50 సంవత్సరాలుగా భూమిని కబ్జా చేసుకొని ఉన్నారు. వారు ఓ.ఆర్.సి. కోసం అప్లై చేసుకొంటే, అక్కడున్న ఆర్.డి.ఓ. గారు 'నేను సీమాంధ్ర ప్రాంతానికి చెందిన వాడను, ఈ తెలంగాణా ప్రాంతంలో ఉన్న ఈనామ్ రూల్స్ తెలియవు మీరేమైనా ల్యాండ్ కొన్నారా'? అని అంటూ వారిని ఇబ్బంది పెడుతున్నాడు. 1961వ సంవత్సరం నుండి కొన్నట్లుగా ల్యాండ్ పేపర్‌ని తెమ్మంటే వారు ఎక్కడ నుండి తెస్తారు. గౌరవ మంత్రి గారు కలెక్టర్ గార్కి, ఆర్.డి.ఓ. గార్కి క్లియర్ ఇన్‌స్ట్రక్షన్ ఇవ్వండి. 1961లో కొన్న డాక్యుమెంట్స్ దొరకవు. కాబట్టి, చట్టంలో సవరణ చేసి 1973 నవంబరు 1 నుండి ల్యాండ్ కబ్జాలో ఉంటేనే మీరు ఓ.ఆర్.సి. ఇస్తామని అంటున్నందున మీరు కలెక్టర్ గార్కి డైరెక్షన్ ఇవ్వండి. ఎటువంటి సేల్ డీడ్ లేకపోయినా, ఎలాంటి సాదాబ్ ఇనామ్ లేకపోయినా, 1973 నుండి ఇప్పటి వరకూ కూడా కబ్జాలో ఉంటే, వారికి ఓ.ఆర్.సి. ఇవ్వాలని కోరుతునాం.

శ్రీ పి. కిష్టారెడ్డి :అధ్యక్షా, ఈ ప్రభుత్వం ప్రత్యేకంగా 1955 ఈనామ్ అబాలిషన్ యాక్ట్ తెలంగాణాలో వచ్చిన తరువాత చిన్న, సన్నకారుల కష్టాలను గుర్తించి కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం ఈ రోజు కోనేరు రంగారావు గారి కమిటీ డెసిషన్‌ని ఆమోదిస్తూ దీన్ని తెచ్చింది. 24000 మంది చిన్న సన్నకారు రైతులు నేడు తెలంగాణాలో ఉండి, వారి కబ్జాలో భూమి ఉండి, అది నాతీఇనామైనా, ఖైరత్ ఇనామైనా ఏ ఇనామ్ అయినా వారు ఆక్యుపెన్సీ రైట్ పొందలేని విధానం ఉంది. 1955 తరువాత దీన్ని నేటికి గుర్తించారు. ఈ ప్రభుత్వం రెవెన్యూ మంత్రి గారు చెప్పినట్లు, డ్రై ల్యాండ్‌కి ప్రొటెక్టెడ్ టెనెంట్ ఉంటే, 60 టైమ్స్ అనీ, వెట్ ల్యాండ్ ఉంటే 40 టైమ్స్ అనీ, ఈ విధమైన నిబంధనలో దాంట్లో చాలా ఉన్నాయి. పెద్ద పెద్ద రైతులు సొమ్ము కట్టుకొన్నారు. కాబట్టి, తెలంగాణాలో ఓ.ఆర్.సి. లు మంజూరయ్యాయి. కానీ, చిన్న చిన్న రైతులు రెండెకరాలు, మూడెకరాలు కల 24 వేల మంది ఈనాడు ఆక్యుపెన్సీ రైట్స్‌కి నోచుకోలేదు. ఈ రోజు ఈ ప్రభుత్వం ఇంత మంచి బిల్‌ని తీసుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గతంలో జాగీర్ అబాలిషన్ చట్టం వచ్చింది. తెలంగాణా ఏరియా టెనెంట్ యాక్ట్ కూడా వచ్చింది. జాగీర్ అబాలిషన్, ఇనామ్ అబాలిషన్‌యాక్ట్ వచ్చిన తరువాత కూడా ఇటువంటి ప్రొవిజన్‌ని ఏ ప్రభుత్వం గుర్తించ లేదు. చిన్న సన్నకారు రైతుల కబ్జాలో భూమి ఉండి, వారికి ఆక్యుపెన్సీ రైట్స్ దొరక్కపోవడం వల్ల వారు ఏ బ్యాంకుల నుండి ఋణాలు పొందలేకపోతున్నారు. ఈ ప్రభుత్వం ధైర్యం చేసి వారు చెల్లించాల్సిన సొమ్ముని మాఫీ చేసి, అందరికీ ఆక్యుపెన్సీ రెట్స్ ఇప్పించేందుకు ప్రయత్నం చేసిందో దానికి అభినందిస్తున్నాను. ఈ యాక్ట్ అమల్లోకి రాగాలే రెవెన్యూ అధికారులకు, డెప్యూటీ కలెక్టర్స్‌కి ఆదేశాలు ఇచ్చి రెవెన్యూ సదస్సులను 16వ తేదీ వరకు ప్రభుత్వం పెడతానంటున్నందున ఆ లోపే యావత్ తెలంగాణాలో ఉన్న బడుగు, బలహీన వర్గాల రైతులకు, వారి కబ్జాలో ఉన్న ఇనామ్స్ వారందరికి without any payment or అని డైరెక్షన్స్ ఇవ్వాలని కోరుతూ, ప్రభుత్వానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. రాములు : అధ్యక్షా, రెవిన్యూ మంత్రి గారు ఆంధ్రప్రదేశ్ తెలంగాణా ఇనామ్‌ల రద్దు చట్టాన్ని సవరణ చేస్తూ, ఇనామ్‌దారలచ్చంపేట్లు ఎవరైతే ఉన్నారో వారందరికీ వారు కాస్తు చేస్తున్న భూములకు పట్టాలు

ఇవ్వడం నిమిత్తం దీన్ని ప్రవేశపెట్టడాన్ని అభినందిస్తున్నాను. ఈ బిల్‌లో 'పేద వ్యక్తి అయి ఉండి, రక్షించబడని కౌలుదారుడు ప్రభుత్వానికి ఏ విధమైన ప్రీమియం చెల్లించకుండా స్వాధీనదారుగా రిజిస్టర్ చేయుటకు అర్హుడు' అని ఉంది. ఈ కౌలుదారుడు పేదవాడై ఉండాలన్నది ఈ బిల్‌లో ఉందా? అన్నది వారి రిప్లైలో చెప్పాల్సి ఉంది. అది పేద, చిన్న, పెద్ద అని అనుకోకుండా ఏ కౌలుదారు అయినా సరే, అతను కాస్తు చేస్తున్న భూమికి పట్టా ఇచ్చే విధంగా చేయాలని ఈ సందర్భంగా మంత్రి గారిని కోరుతున్నాను. ఇనాం భూములు వారి తాతల తండ్రుల నుండి వారి పేర్లపైనే ఉన్నాయి. ఆర్.డి.ఓ. స్థాయిలో పట్టాలు ఇస్తున్నారు. రెవిన్యూ డివిజన్ కార్యాలయానికి వెళ్లాలంటే దాదాపు 60,70 కి.మీ.లు వెళ్లి ఆ ఇనామ్‌దారు పట్టా చేసుకోవాల్సి వస్తున్నది. అలా కాకుండా, దీన్ని ఎమ్.ఆర్.ఓ స్థాయిలోనే పట్టాలు ఇచ్చే విధంగా తగు చర్యలుగైకొనే విధంగా ఇందులో పొందుపరచాలని మంత్రిగార్కి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో చేతి వృత్తులు, కుల వృత్తులు చేసుకొనే వారి వద్ద ఈ ఇనామ్ భూములు ఉన్నాయి. మంత్రి గారు రేపు జరుపబోయే రెవిన్యూ సదస్సుల్లో తప్పనిసరిగా ఈ పేద, బడుగు బలహీన వర్గాల వారి ఇనాం భూములను పట్టాలుగా చేయడానికి ప్రత్యేకమైన ఒక కార్యాచరణ ప్రణాళికను తయారు చేసి, ఈ భూములకు పట్టాలు చేయించి వారికి పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరుతున్నాను. అలా చేస్తే వారికి క్రాప్ తదితర లోన్స్‌వచ్చే అవకాశం ఉంటుందని తెలియజేస్తూ, ఈ బిల్‌కి మేము సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నాం.

రా.7.30

అదే విధంగా ఈ నాడు చాలా మంది చేతి వృత్తుల వారు, కుల వృత్తుల వారు వున్నటువంటి ఇనాం భూములు ఈ ప్రాంతంలో చాలా వున్నాయి. క్రాప్ లోన్సు వారికి రావాలంటే, రేపు మంత్రి గారు జరుప బోయే రెవిన్యూ సదస్సులో తప్పనిసరిగా ఈ పేద, బడుగు బలహీన వర్గాల వారికి ఇనాం భూములను పట్టాలు చేయడానికి ప్రత్యేకమైన కార్యాచరణ ప్రణాళికను తయారు చేసి, భూములను పట్టాలుగా చేసి వాళ్లకు పాస్ పుస్తకాలను యివ్వాల్సిందిగా తమ ద్వారా కోరుతున్నాను. లేనట్లైతే వారు చాలా యిబ్బందులను ఎదుర్కో వలసి వుంటుందని తెలియజేస్తున్నాను. ఈ బిల్లుకు మేము సంపూర్ణంగా మద్దతునిస్తున్నామని తెలియజేస్తు న్నాను.

శ్రీ జి. మల్లేష్: అధ్యక్షా, మన తెలంగాణా గ్రామీణ ప్రాంతాలలో చాలా కాలం నుంచి అసంఖ్యాకులైన పేదల భూములు షేట్ సందీలు, సుంకరులనే వారి చేతిలో , ఇతర సామాజిక వర్గాల చేతిలో ఈ భూములు వుంటాయి అధ్యక్షా. ఇదివరకు ఈ విషయంలో చర్చలు జరిగినా ఫలించలేదు. నేను ముందుగా ఈ విషయం చెప్పాను. ఇదే శాసన సభలో కోనేరు రంగారావు సిఫారసుల వెల్లువలో ఇది కూడా వుంది. దానిని బిల్లు రూపంలో తీసుకు రావడం అభినందించవలసిన విషయమే. ఇందులో ఒక ముఖ్య విషయం వుంది. ప్రొటెక్టివ్ టెనెంట్‌కు సంబంధించి దీర్ఘ కాలంగా 38 టి.పి.టి సర్టిఫికేట్ ఒకటి వున్నవాళ్లు కూడా భూముల మీద ప్రొసిష న్ వున్నా ప్రభుత్వానికి వారు కొంత నిధి కట్టకుండా వారికి ఆ భూములపై ప్రొవిజన్ రాదు అనేటువంటి నిబంధన వుండటం మూలంగా వారికి న్యాయం జరగడం లేదు. అందులోనూ వారందరూ చాలా పేదవారు. ఒక ఎకరం, అర ఎకరం భూములు , రెండెకరాలు, మూడెకరాల భూములు వున్నటువంటి వారున్నారు. వారంతా చాలా పేదవారు. కాబట్టి వారికి పి.టి.లకు సంబంధించిన దానిని వారికి అన్వయించే విధంగా చేసి, అది ఆచరణలోకి వచ్చే విధంగా చేస్తే వారికి మేలు జరుగుతుంది అధ్యక్షా. మీరు రక్షిత కౌలు చట్టం వున్నా స్పెసిఫిక్‌గా వారికి యిచ్చే దానిలో ఎటువంటి లిటిగేషన్ లేకుండా కింది వారికి ఆదేశాలు యిచ్చినట్లైతే యిది

అమలు జరుగుతుంది. ఆ విధంగా ఆదేశాలు యివ్వవలసిందిగా కోరుతున్నాను. ఈ బిల్లు తీసుకు రావడాన్ని నేను అభినందిస్తున్నాను.

శ్రీ ఇ. లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, ఈ బిల్లును సమర్థిస్తూ, స్వాగతిస్తూ, ఒక 60 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటూ అనేక దశాబ్దాల నుంచి లోను కూడా తీసుకుంటూ, దాదాపు 460 ఎకరాల భూమి పై దాదాపు 200 మంది సన్న, చిన్న కారు రైతులు జీవిస్తున్నారు. ప్రస్తుతం ఉన్నపళంగా పట్టా పాస్ బుక్స్‌ను రద్దు చేసి, వారికి లోను పొందేందుకు అర్హత కూడా లేని పరిస్థితి యిప్పుడు ఏర్పడింది. మరి యిలాంటి పరిస్థితులను ఒక సారి సమీక్షించి, రైతులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుని వారికి న్యాయం చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగా రెడ్డి : అధ్యక్షా, ఈ బిల్లును నేను బలపరుస్తున్నాను. తెలంగాణా ప్రాంతంలో వేలాది ఎకరాల బినామీ భూములున్నాయి. చాలా మంది పేద, దళిత రైతులు ఈ భూములపై ఆధారపడి సాగు చేసుకుని జీవిస్తున్నారు. అయితే వారు ఏ విధమైన ఋణాలు పొందలేక పోయారు. ముఖ్యంగా రెవిన్యూ రికార్డులు సక్రమంగా మెయిన్టైయిన్ చేయబడటం లేదు. వాళ్లకు సంబంధించిన భూమి వివరాలను గురించి సమాచారం కొరకు రెవిన్యూ ఆఫీసుకు పోయి అడిగితే, అక్కడ అధికారులు వాటిని చూపించే పరిస్థితి కూడా నేడు లేదు. కాబట్టి నేను కోరేది రెవిన్యూ రికార్డులను సక్రమంగా మెయిన్టైయిన్ చేసి , వారికి ఆ భూములపై హక్కు కల్పించే విధంగా చేస్తే పేద రైతులకు న్యాయం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఈ బిల్లును నేను సమర్థిస్తున్నాను.

శ్రీ ఎన్. రఘు వీరా రెడ్డి : అధ్యక్షా, ఈ ఆక్యుపేషన్ రైట్స్ అందరికీ యివ్వడం జరుగుతోంది. ఇప్పటికే 24 వేల 77 మందిని ఐడింటిఫై చేశాము. వీళ్లు పేదలా? పెద్దలా అన్నది దీనిలో తెలుస్తుంది. 1955 సంవత్సరం నుంచి ఆ ల్యాండు రెవిన్యూ కంటే రూ.50 – 60 రెట్లు వారు కట్టలేని పరిస్థితుల్లో వున్నారు. కాబట్టి వారిని బీదవారు అంటున్నాం సో వియార్ ఎడ్రసింగ్ దట్. సో వారందరికీ యివ్వడం జరుగుతుంది అధ్యక్షా. కాబట్టి వారికి ఒక కాలపరిమితిలో యివ్వాలనే సూచన వచ్చింది. రెవిన్యూ సదస్సులలో దీనిని ఒక అధ్యయనంగా పెట్టి , సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చి ఆ భూములను వారికి యిప్పించే ప్రయత్నం చేస్తున్నాం. ఇది మంచి బిల్లు. తెలంగాణాలో 24 వేల మందికి ఈ బిల్లు ఉపయోగపడుతుంది. కాబట్టి ఈ బిల్లును అందరూ ఏకగ్రీవంగా ఆమోదించినందుకు అందరికీ నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

MR. DEPUTY SPEAKER: The question is:

"That the Andhra Pradesh (Telangana Area) Abolition of Inam (Amendment) Bill, 2011 be taken into consideration.

(PAUSE)

The Motion was adopted and the bill was considered.

CLAUSES 2 TO 4 CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

The question is:

"That Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the bill"

(PAUSE)

The Motion was adopted and Clause 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the bill.

SRI N. RAGHUVEERA REDDY (Minister for Revenue): I beg to move :

That the Andhra Pradesh (Telangana Area) Abolition of Inam (Amendment) Bill, 2011 be Passed.

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

That the Andhra Pradesh (Telangana Area) Abolition of Inam (Amendment) Bill, 2011 be Passed.

(PAUSE)

The motion was adopted and the bill was passed.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, నేను రిక్వెస్ట్ చేసేది ఒక విషయం. తమరు డెప్యూటీ స్పీకర్ అయిన తర్వాత ఫస్ట్ టైం ప్రొసీడింగ్స్ యిక్కడ తీసుకుంటున్నారు సార్. మీకు మా అందరి తరఫునా కూడా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను సార్. అందులో మీరు కూర్చున్న తర్వాత బిల్లులను అందరూ, అన్ని పార్టీల వారూ కూడా చాలా మంచి మూడ్‌లో వుండి, అన్ని బిల్లులనూ ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నారు. ఇదే సంప్రదాయాన్ని భవిష్యత్తులో కూడా కొనసాగిస్తారని, యిదే వాతావరణాన్ని నేను కోరుతున్నాను.

## 7. 2011, ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు

**(2011, సం.పు ఎల్.ఎ. బిల్లు నెం.15) (ఆమోదించబడినది)**

SRI ERASU PRATHAP REDDY (MINISTER FOR LAW): I beg to move:

"That the Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 2011 be taken into consideration

MR. DEPUTY SPEAKER: Motion moved:

రా.7.40

SRI T. PRABHAKARA RAO (Nandigama): Sir, every Act is made keeping in view the welfare of the common man. There is a great variation between our State and other States. In the State of Karnataka, the welfare fund stamp cost is Rs. 10/- whereas, after the death they are getting Rs.1.5 lakh from the Government. In the State of Andhra Pradesh, the cost of welfare fund was previously Rs. 20/- but later on, it is enhanced upto Rs. 30/-. When it is Rs. 30/-, the Government is giving only Rs. 2 lakh. Now, the welfare fund stamp cost is enhanced from Rs. 30/- to Rs. 50/- whereas the Government is giving Rs. 2 lakh. In Kerala, the cost of welfare fund is Rs. 15/- whereas the Advocates are getting Rs.5 lakh after their death. In the State of Tamil Nadu, the cost of a stamp is Rs.10/- whereas they are getting Rs. 2 lakh only. In Punjab and Haryana, the cost of the stamp is Rs. 8/- whereas they are getting Rs. 2 lakh. In Delhi, the cost of the stamp is Rs.10/- whereas they are getting Rs. 2 lakh. In Rajasthan, the cost of the stamp is Rs.10/- whereas they are getting Rs. 2 lakh. When we are paying Rs.50/- for the stamp, we are getting only Rs. 2 lakh. In this connection, my humble submission through you is that the Government should extend Rs.8 lakh to the bereaved families. If an Advocate dies, his family should get Rs. 8 lakh or 5 lakh because there is history for our great profession . Our founding fathers like Dr.B.R.Ambedkar, Pandit Jawaharlal Nehru and Dr.Rajendra Prasad also hailed from this profession. But, now this profession has gone down. S.C. S.T. and Minorities were in this profession and they are unable to eke out their livelihood. So my humble request to our Minister for Law is to enhance the amount from Rs. 2 lakh to Rs. 8 lakh or Rs.5 lakh.

భారతదేశంలో ఎక్కడా కూడా లేదు స్టాంపుకు రూ.50లు కట్టడమన్నది. ఇతర రాష్ట్రాలలో చూస్తే రూ.8లు, రూ.10లు, రూ.15లు కడుతున్నారు. ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే స్టాంపు విలువ క్రింద రూ.50లు కడుతున్నపుడు చనిపోయిన వారి కుటుంబాలకు ఎక్కువ మొత్తంలో డెత్ బెనిఫిట్ ఇవ్వాల్సిన అవసరం వుంది. ఎందుకంటే ఈ రోజు హైకోర్టులో చూస్తే యస్‌సి, యస్టీ, బిసి, మైనారిటీల వారు ఈ వృత్తిలో ఎక్కువ మంది వున్నారు. ఆ రోజుల్లో నెహ్రూ, గాంధీ, అంబేద్కర్ లాంటి వారు, మన రాష్ట్రంలో ఆంధ్ర కేసరి వాంటి వారు ఈ వృత్తిలో పుట్టిన వారే. నేడు ఈ వృత్తిలో వున్న వాళ్లు చాలా ఇబ్బందికరమైన పరిస్థితుల్లో వున్నారు. కనీసం వారికి ఇళ్ల స్థలాలు కూడా లేవు, అద్దె ఇళ్లల్లో వుంటున్నారు. వాళ్లు తోటి మనుష్యుల్లా బతికేలా ప్రభుత్వం వారికి ఒక మనోధైర్యం కలిగేలా చర్యలు తీసుకోవాలని నేను ఒక అడ్వకేటుగా లా మినిస్టర్ గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. ప్రభుత్వ ఉద్యోగులకు ఏవిధంగానైతే మెడికల్ రియింబర్స్‌మెంటు ఇస్తున్నారో అదే

విధంగా అడ్వకేట్స్‌కు, అడ్వకేట్ క్లర్క్స్ కూడా మెడికల్ రియింబర్స్‌మెంటు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చనిపోయిన తర్వాత వారి కుటుంబాలకు ఇచ్చే డెత్ బెనిఫిట్ మాత్రమే గాకుండా దానికి ప్రభుత్వం కూడా కొంత కలిపి ఆ కుటుంబాల వారిని ఆదుకోవాలని మంత్రి గారిని వేడుకుంటూ ఈ మాటలు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR. DEPUTY SPEAKER: Now, the Minister will reply.

శ్రీ ఏరాసు ప్రతాప్ రెడ్డిః అధ్యక్షా, ఒక అడ్వకేటుగా నేను సభ్యుల ఆవేదనను అర్థం చేసుకున్నాను. గతంలో రూ.30లు వుండేది, అందులో Rs.25/- used to go to advocates and Rs.5/- used to go to clerks. ప్రధానంగా ఈ సవరణ తీసుకరావడానికి కారణమేమంటే గతంలో ఈ రూ.30ల స్టాంపు విలువను we used to give by challans through online. దాని కోసం క్యూలో నిలబడటం, టైము వేస్ట్ కావడం, బ్యాంకులు లేని సమయంలో ఇబ్బందులు రావడం జరిగేది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఎకౌంటబిలిటీ బాగా వుండాలనే ఉద్దేశంతో ఈ రోజు రూ.50లు చేశాం . ఇందులో Rs.43/- will go to advocates and Rs.7/- will go to clerks. మొదటి నుంచీ కూడా మనం డెత్ బెనిఫిట్ క్రింద రూ.2లక్షలు, రిటైర్‌మెంటు బెనిఫిట్ క్రింద ఒక లక్ష రూపాయలు ఇస్తున్నాం . అసిస్టెంట్స్‌కు రూ.40వేలు ఇవ్వడం జరుగుతోంది. మెయిన్‌గా దీన్ని సింపుల్‌ఫై చేసి, ఎకౌంటబిలిటీ ఉండాలనే ఉద్దేశంతో ఈ బిల్లును తీసుకరావడం జరిగింది. ఎక్స్‌చెక్కర్ మీద కూడా భారం ఏమీ లేదు కాబట్టి ఈ బిల్లును ఆమోదించాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER: The question is:

"That the Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 2011 be taken into consideration"

(PAUSE)

The Motion was adopted and the bill was considered.

**Clauses 2 to 4**

MR. DEPUTY SPEAKER: The Question is :

"That Clauses 2 to 4 do stand part of the bill"

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 4 were added to the bill.

**NEW CLAUSE -5**

SRI ERASU PRATHAP REDDY (MINISTER FOR LAW): Sir I beg to move:

"That the Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Ordinance 2011 is hereby repealed".

MR. DEPUTY SPEAKER : Motion moved. The question is:

"That the Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Ordinance 2011 is repealed".

(PAUSE)

The Motion was adopted and the amendment was carried.

MR. DEPUTY SPEAKER:The question is:

"That New Clause 5 do stand part of the bill"

(PAUSE)

The motion was adopted and the New Clause 5 was added to the bill.

**CLAUSE 1**

SRI ERASU PRATHAP REDDY (MINISTER FOR LAW): Sir I beg to move:

"That the existing Sub Clause (2) of Clause 1 substitute with following "2 it shall be deemed to have come into force with effect on or from the 23rd June, 2011"

MR. DEPUTY SPEAKER : Motion moved. The question is:

"That the existing Sub Clause (2) of Clause 1 substitute with following "2 it shall be deemed to have come into force with effect on or from the 23rd June, 2011".

(PAUSE)

The Motion was adopted and the amendment was carried.

MR. DEPUTY SPEAKER: The question is:

"that Clause 1, as amended, do stand part of the bill"

(PAUSE)

The motion was adopted and Clause 1, as amended, was added to the bill.

## ENACTING FORMULA AND LONG TITLE

MR. DEPUTY SPEAKER :The question is:

“That the Enacting Formula and Long Title do stand part of the bill”

(PAUSE)

The Motion was adopted and Enacting Formula and Long Title were added to the bill.

SRI ERASU PRATHAP REDDY (MINISTER FOR LAW): Sir, I beg to move:

“That the Andhra Pradesh Advocates’ Welfare Fund (Amendment) Bill, 2011 be passed”

MR. DEPUTY SPEAKER: Motion moved: The question is:

“That the Andhra Pradesh Advocates Welfare Fund (Amendment) Bill, 2011 be passed”.

(PAUSE)

The Motion was adopted and the bill was passed.

### 8. 2011, ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ల గుమస్తాల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు

### (2011, సం.పు ఎల్.ఎ. బిల్లు నెం.16) (ఆమోదించబడినది)

SRI ERASU PRATHAP REDDY (MINISTER FOR LAW): I beg to move:

“That the Andhra Pradesh Advocates’ Clerks’ Welfare Fund (Amendment) Bill, 2011 be taken into consideration

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is :

“That the Andhra Pradesh Advocates’ Clerks’ Welfare Fund (Amendment) Bill, 2011 be taken into consideration”

(PAUSE)

The Motion was adopted and the bill was considered.

## Clauses 2 and 3

MR. DEPUTY SPEAKER: The Question is :

“That  Clauses 2 and 3 do stand part of the bill”

(PAUSE)

The Motion was adopted and Clauses 2 and 3 were added to the bill.

**NEW CLAUSE -4**

SRI ERASU PRATHAP REDDY (MINISTER FOR LAW):  Sir I beg to move:

“That the Andhra Pradesh Advocates’ Clerks’ Welfare Fund (Amendment) Ordinance 2011 is hereby repealed”.

MR. DEPUTY SPEAKER :  Motion moved.  The question is:

“That the Andhra Pradesh Advocates’ Clerks’ Welfare Fund (Amendment) Ordinance 2011 is  hereby repealed”.

(PAUSE)

The Motion was adopted  and the amendment was carried.

MR. DEPUTY SPEAKER:The question is:

“That the New Clause 4  do stand part of the bill”

(PAUSE)

The motion was adopted and New Clause 4 was added to the bill.

**CLAUSE 1**

SRI ERASU PRATHAP REDDY (MINISTER FOR LAW):  Sir I beg to move:

“That the existing Sub Clause (2) of Clause 1 substitute with following “2 it shall be deemed to have come into force with effect on or from the 23rd June, 2011”

MR. DEPUTY SPEAKER :  Motion moved.  The question is:

“That the existing Sub Clause (2) of Clause 1 substitute with following “2 it shall be deemed to have come into force with effect on or from the 23rd June, 2011”

(PAUSE)

The Motion was adopted and the amendment was carried.

MR. DEPUTY SPEAKER: The question is:

"That Clause 1 as amended do stand part of the bill"

(PAUSE)

The motion was adopted and Clause 1 as amended was added to the bill.

## ENACTING FORMULA AND LONG TITLE

MR. DEPUTY SPEAKER :The question is:

"That the Enacting Formula and Long Title do stand part of the bill"

(PAUSE)

The Motion was adopted and Enacting Formula and Long Title were added to the bill.

SRI ERASU PRATHAP REDDY (MINISTER FOR LAW): "That the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2011 be passed"

MR. DEPUTY SPEAKER: Motion moved: The question is:

"That Andhra Pradesh Advocates Welfare Fund (Amendment) Bill, 2011 be passed".

(PAUSE)

The Motion was adopted and the bill was passed.

రా.7.50

### 9. 2011, ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ (సవరణ) బిల్లు

(ఆమోదించబడినది)

SRI D. SRIDHAR BABU: I am appealing to all the Members of the Opposition Parties and seek their cooperation in passing this Bill. This is the last Bill. You have been extending your cooperation, we are happy.

I beg to move that –

"Under Rule 358 of the Rules of Procedure and Conduct of Business that Rules 97 and 98 under second Proviso, may be suspended in their application to the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2011."

(కాంగ్రెస్ పార్టీ వైపు నుండి ''ఐదు నిమిషాలు సర్'' అని కొందరు గౌ. సభ్యులు అన్నారు.)

శ్రీ పి. అశోక్ గజపతి రాజుః స్పీకర్ సర్, వారు ఐదు నిమిషాలని అంటున్నారు. నాకు చాలా బాధగా ఉంది. తమరు డిప్యూటి స్పీకర్‌గా మొదటిసారి శాసనసభలో అధ్యక్ష స్థానంలో కూర్చున్నప్పుడు చిన్న దానికి ఎక్స్‌ట్రార్డినరీ పవర్స్ తీసుకు వస్తున్నారు. ఏమిటంటే, It has got extremely big implications మన రాజ్యాంగాన్ని కాలరాస్తుంది. ఎన్నికలు లేకుండా స్థానిక సంస్థలను ఉంచడానికి ఈ చట్టం ప్రయత్నిస్తుంది. I do not want to be a party to it. If you insist, we will walk out and we do not want to be a party to this undemocratic act . As a protest, we are walking out.

( All the T.D.P. Members walked out)

MR. DEPUTY SPEAKER : Motion Moved. The question is --

"That under Rule 358 of the Rules of Procedure and Conduct of Business that Rules 97 and 98 under second Proviso, may be suspended in their application to the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2011."

( Pause )

The Motion was adopted and under Rule 358 of the Rules of Procedure and Conduct of Business, Rules 97 and 98 under second proviso are suspended in their application to the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2011.

శ్రీ కె. జానారెడ్డిః అధ్యక్షా, పంచాయితీరాజ్ (సవరణ) బిల్లు 2011ను ప్రవేశ పెట్టుటకై అనుమతి కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మోషన్ మూవ్డ్. మంత్రిగారు, దీని గురించి డీటెయిల్డ్‌గా చెప్పండి.

శ్రీ కె. జానారెడ్డిః అధ్యక్షా, ఒకటే నిమిషం . కొన్ని ఊహించని పరిస్థితులలో పంచాయితీరాజ్‌కు ఎన్నికలు జరగలేదు. కాబట్టి వాటికి స్పెషల్ ఆఫీసర్‌ను వేయడానికి ఒక ఆర్డినెన్సు జారీ చేయడం జరిగింది. ఇది ఆల్‌రెడీ గ్రామ పంచాయితీలకు ఉన్నటువంటి ప్రొవిజన్. కాని జిల్లా పరిషత్తులకు, మండల పరిషత్తులకు ఆ ప్రొవిజన్ లేదు, కాని గ్రామ పంచాయితీలకు ఉన్నది. దానిని జిల్లా పరిషత్తులకు, మండల పరిషత్తులకు కూడా వర్తింప చేయడానికి ఈ సవరణ చేసి ఆర్డినెన్సు జారీ చేశాము. సభ అధివేశములో ఉంది కాబట్టి దీనిని రీప్లేస్ చేస్తున్నాము.

డా. జయ ప్రకాష్ నారాయణ్ః అధ్యక్షా, ఈ సభకు ఈ చట్టం చేసే హక్కు లేదు. గౌరవ సభ్యులు నవ్వుతున్నారు. దానికి సంబంధించిన రాజ్యాంగ ప్రకరణ మీ ద్వారా సభకు తెలియ చేస్తున్నాను. 243 – ఇ, 73వ రాజ్యాంగ సవరణ కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో ప్రభుత్వంలో ఉండగా రాజీవ్ గాంధీ ఆశయాల

మేరకు తెచ్చామని ఎన్నోసార్లు చెప్పారు. 243- (ఇ) An election to constitute a Panchayat. రాజ్యాంగంలో పంచాయితీ అంటే గ్రామం, మధ్యస్థం అంటే మండలం, జిల్లా అన్నిటికీ వర్తిస్తుంది. It shall be completed before the expiry of the duration specified in Clause 1. In case of dissolution, before the expiry of a period of 6 months from the date of dissolution. ఎంతో జాగ్రత్తగా ప్రకరణలు పెట్టారు. అంటే ఏ కారణంగా అయినా ఒక గ్రామ పంచాయితీని రద్దు చేసినట్లయితే ఆరు నెలల లోపల తప్పకుండా ఎన్నికలు జరపాలి. మిగిలిన కాలం మాత్రమే అంటే పదవీ కాలంలో మూడు సంవత్సరాలకు రద్దు చేస్తే మిగిలిన రెండు సంవత్సరాలు మాత్రమే పదవి ఉన్నట్టు పెట్టారు. అంటే స్థానిక ప్రభుత్వాల విషయంలో ఏ రకంగా జోక్యం చేసుకునే అవకాశం లేకుండా స్వయం ప్రతిపత్తి కల్పించాలనే ఉద్దేశంతో పెట్టారు. ఈ రకంగా ప్రకరణం ద్వారా ఇప్పటికే ఆరు నెలలు పెట్టడం చాలా తప్పు. మరల ఆరు నెలలు పెడతామంటే ఎలా? భారత్, చైనా యుద్ధం లేదు. రాజ్యాంగం సస్పెండ్ కాలేదు. రాజ్యాంగాన్ని ఉల్లంఘించే అధికారం ఈ సభకు లేదు. 96-3) Provided further that where the motion is initiated on the ground that the Bill initiate legislation outside the legislative competence of the House the Speaker may provide a full discussion there on. రూల్సులో చూస్తే I am specifically saying that this House has no legislative competence to make this law. This House has no power to prolong the duration of the Special Officers. This House no power to postpone the elections of

the Panchayats. అధికారం లేనటువంటిది. రాజ్యాంగం స్పష్టంగా ప్రొహిబిట్ చేసింది. అధికారం మనం పొందుతున్నాము. ఇది చట్ట విరుద్ధమవుతుంది. సంక్షోభం ఉంది, కాబట్టి మా ఇష్టం వచ్చినట్టు మేము చేస్తాం. మీరేమి చేస్తారంటే, ఈ సమస్య కోర్టుకు వెళుతుంది. కోర్టు చీవాట్లు వేస్తుంది. తెలిసి తెలిసి రాజ్యాంగ ఉల్లంఘన ఇలా చేస్తే రోడ్ల మీద మనల్ని ప్రజలు ఎలా గౌరవిస్తారు? ఏ పార్టీ వారు ఏ మాట చెప్పినా దేశంలోని ప్రజలు పట్టించుకోవడం లేదు. ప్రభుత్వాన్ని, పార్టీలను ఎందుకు చులకనగా చూస్తున్నారు? మనకు రాజ్యాంగం అంటే లెక్క లేదు. ప్రజల హక్కులంటే లెక్క లేదు. ఎన్నికైన ప్రజల ప్రభుత్వాలంటే లెక్క లేకపోతే వాళ్లకు మనం ఎలా లెక్క ఉంటాము? మనకు ఇక్కడ కూర్చునే హక్కు ప్రజలు ఇచ్చారు. కేవలం ప్రజాస్వామ్య ప్రక్రియలో వచ్చాము కాని గొప్ప వాళ్లమై రాలేదు. మహాత్మాగాంధీలమై మనం ఇక్కడకు రాలేదు. మన మాట చెల్లుతుందంటే ఎన్నికైన ప్రభుత్వం కాబట్టి ప్రజలు ఆమోదించారు కాబట్టి ఈ రాజ్యాంగం ప్రకారం మెజారిటీ చెల్లుతుంది కాబట్టి మెజారిటీ రాజ్యాంగం కోసం వాడాలి కాని రాజ్యాంగ ఉల్లంఘన కోసం వాడి ఒక నిమిషంలో అయిపోతుందని అనడం సరైన పద్ధతి కాదు. అధికారం ఉనికిని కాపాడే ప్రయత్నం చేయకపోతే రాజ్యాంగ సవరణకు అర్థం లేదు. కాంగ్రెస్ పార్టీ విశ్వసనీయతకు తీవ్రంగా దెబ్బ తగులుతుంది. 73వ రాజ్యాంగ సవరణ తీసుకువచ్చామని చెబుతున్నారు. ఇందుకోసమా? సుప్రీంకోర్టు మీకు అధికారం లేదని ఎన్నోసార్లు చెప్పింది. చెప్పమంటే వివరాలన్నీ సభకు తెలియ చేస్తాను. ఎట్టి పరిస్థితులలో దీనికి అధికారం లేదు. There is no legislative competence to this House. Please withdraw this Bill.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఒక్క నిమిషంలో ఈ బిల్లుకు సంబంధించిన సవరణ అని చెప్పారు. కాని ఇది పెద్ద సమస్య. ఇప్పుడు ఆరు నెలల నుండి స్పెషల్ ఆఫీసర్లను నియమించడం వల్ల గ్రామ పంచాయితీలు, స్థానిక సంస్థలు మొత్తం నిర్వీర్యం అవుతాయి. ఏ పనీ జరగడం లేదు. ఊడ్చే వాళ్లు లేరు, లైటు వేసే వాళ్లు లేరు, మంచినీటి కోసం మోటర్ వేసే వారు లేరు. సర్పంచ్‌లు లేకపోవడం వల్ల శాసన సభ్యులము గ్రామాలకు వెళితే, మమ్ములను సర్పంచులుగా భావించి ప్రజలు వారి సమస్యలను అడుగుతున్నారు. ఇంకా ఆరు నెలలు ఎక్స్‌టెన్షన్ అంటే గ్రామీణ వ్యవస్థ అంతా పాడవుఉంది. ఇది సరైంది

కాదు. రాజ్యాంగం ప్రకారం ఐదు సంవత్సరాలకు ఒకసారి కంపల్సరీగా ఎన్నికలు నిర్వహించాలి. అయినప్పటికీ మీకున్న అధికారాన్ని ఉపయోగించి వాటిని అణగదొక్కే వ్యవహారం చేయడం ఏ మాత్రం సరైంది కాదు.

రా. 8.00

శ్రీ జూలకంటి రంగారెడ్డి: కాబట్టి మేము దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఇటువంటి నిర్ణయాన్ని మీరు వెనక్కి తీసుకోవాలి. రాజకీయపరంగా అనిశ్చితమైనటువంటి పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయి. ఉంటే ఉండనీయండి కానీ స్థానికంగా ఎన్నికలను నిర్వహించండి. ఎన్నికల్లో ఎవరో ఒకరు గెలుస్తారు.

(మధ్యలో గౌరవ ముఖ్యమంత్రి మైక్ లేకుండా మాట్లాడుతూ,కోర్టులో స్టేని వెకెట్ చేయించండి అని అన్నారు).

శ్రీ జూలకంటి రంగారెడ్డి: ఈఈ• కాకపోతే అది ప్రభుత్వ బాధ్యత. రాజ్యాంగం ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడమనేది ప్రభుత్వ బాధ్యత. కోర్టులో ఎవరన్నా స్టే కోసం కేసు వేస్తారనుకోండి, ఆ స్టేని వెకెట్ చేయించాల్సినది కూడా ప్రభుత్వమే. ఆ పని చేయకుండా మరో ఆరు మాసాలు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకుండా ఉండేట్టుగా కాల వ్యవధిని పెంచుకోవడమనేది, ఇంకా పొడిగించడమనేది సరైనది కాదు. దీన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తూ, నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాను. (సభ నుండి వెళ్లారు).

డా. ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, జూలకంటి రంగారెడ్డి గారు సీనియర్ సభ్యులు. కోర్టులో కేసుల పరంగా స్టేల గురించి ఆ విధంగా వ్యాఖ్యలు చేయడం సరైనది కాదు. వారు మాట్లాడుతూ, ఈఈ •వ్యాఖ్యలు వారు చేశారు. ఎందుకంటే మనం న్యాయస్థానాలను గౌరవించాల్సిన అవసరం ఉంది. దయచేసి పరిశీలించి, వాటిని రికార్డుల నుండి ఆ పదాలను తొలగించవలసిందిగా నేను కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: అవి రికార్డులోకి వెళ్లవు, మల్లేష్ గారు మాట్లాడండి.

శ్రీ గుండా మల్లేష్: అధ్యక్షా, మేము సమర్థించగలిగినటువంటి బిల్లులను సునాయాసంగా సమర్థించాం. ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టే ముందు కొంత ఆలోచన చేయాలని నేను కోరుకుంటున్నాను. ఎందుకంటే మంత్రి గారు సీనియర్ మంత్రివర్యులు. ఇప్పటి పరిస్థితులు మీకు, మాకు అందరికీ తెలిసినవే. ఒక అబ్‌నార్మల్ సిట్యువేషన్‌లో ఎన్నికలు జరిపించలేనటువంటి వాతావరణం ఉన్నది. కానీ, మనకు రూల్ అండ్ లా ప్రకారం స్పెషల్ ఆఫీసర్స్‌ను నియమించడం కోసం ఈ బిల్లును ప్రవేశపెట్టి బుల్‌డోజ్ చేయాలనేటటువంటి ప్రయత్నం చేయడం మాత్రం మంచిది కాదు. మేము తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేసేదేమిటంటే, ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపించండి. సెలెక్ట్ కమిటీలో ఆలోచించండి. అన్నింటిని ఆలోచించిన తరువాత మరోసారి బిల్లును సభకు తీసుకురండి. ఇప్పుడు ఇంత ఆఘువేఘాల మీద బిల్లును తీసుకువచ్చే ప్రయత్నాన్ని ప్రభుత్వం చేస్తున్నందుకు మా పార్టీ తరఫున నిరసన వ్యక్తం చేస్తూ, వాకౌట్ చేస్తున్నాను. (సభ నుండి వెళ్లారు).

---

• Expunged as ordered by the Chair

• Expunged as ordered by the Chair

శ్రీ ఇ. లక్ష్మినారాయణ: అధ్యక్షా, "గ్రామ స్వరాజ్యమే రామ రాజ్యం, గ్రామ స్వపరిపాలనే సుపరిపాలన" అనేటటువంటి రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా, 1959వ సంవత్సరం నుండి ఇప్పటి వరకు కూడా ఎప్పుడు గ్రామ సర్పంచ్‌లు లేకుండా ఉన్నటుటువంటి పరిస్థితి లేదు. కనీసం పర్సన్ ఇంఛార్జ్‌గానైనా వారు వ్యవహరించినటువంటి పరిస్థితి ఉండేది. అనేక స్థానిక సమస్యలు ఈ వ్యవస్థ మీద ఆధారపడినటువంటి స్థితిలో ఇవాళ ప్రభుత్వం సభలో ఈ రకమైన బిల్లును తీసుకురావడాన్ని మేము తీవ్రంగా నిరసిస్తూ వాకౌట్ చేస్తున్నాను. (సభ నుండి వెళ్లారు).

MR. DEPUTY SPEAKER: Now, the Minister for Panchayat Raj will reply.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులకు ఒక విజ్ఞప్తి ఏమిటంటే, ఈ విషయం సభ్యులందరికీ తెలిసిందే. స్థానిక సంస్థలకు ఎన్నికలను నిర్వహించాలనేటటువంటి ఆలోచన ప్రభుత్వానికి తీవ్రంగా ఉన్నప్పటికీ కూడా జరిగినటువంటి పరిణామాలు సభ్యులందరికీ తెలుసు. కోర్టు పరిధిలో దీనిపై కేసులు నమోదు కావడం, కోర్టు వారు వాటిపై స్టే చేయడమనేది జరిగింది. స్టే చేసిన తరువాత ఎన్నికలు నిర్వహించేటటువంటి పరిస్థితి ప్రభుత్వానికి వీలు కల్గలేదు. ఆ పరిస్థితుల్లో, ఇది administration సక్రమంగా జరగడానికి, అక్కడ ఉన్నటువంటి కార్యక్రమాలు నిర్వర్తించడానికి వీలుగా ఎన్నో ప్రయత్నాలను మనం చేసినట్టుగానే ఇందులో కూడా స్పెషల్ ఆఫీసర్స్‌ను నియమించడానికి మనం నిర్ణయం తీసుకున్నాం. అది కూడా గ్రామ పంచాయతీలో స్పెషల్ ఆఫీసర్స్‌ను నియమించడానికి ఇప్పటికే చట్టంలో ప్రొవిజన్ ఉన్నది. ఆ విధంగా గ్రామ పంచాయతీలకు వీలు కల్పించాం. కానీ, గ్రామ పంచాయతీలకు ఉన్న ప్రొవిజన్ మండల, జిల్లా పరిషత్‌లకు లేదు కాబట్టి, అదే పద్ధతిలో ఈ ప్రొవిజన్ ఉంచి, స్పెషల్ ఆఫీసర్స్‌ను నియమించి కోర్టులో స్టే ఎప్పుడు వెకెట్ అయితే అప్పుడు, వెకెట్ చేయించడానికి కూడా ప్రభుత్వ పరంగా ప్రయత్నం జరుగుతోంది. వెకెట్ అయిన వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం ప్రయత్నం కూడా చేస్తోంది. ఆ ప్రక్రియ పూర్తవగానే ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం తయారుగానే ఉన్నదని, ఇక్కడ సభలో ఉన్నటువంటి గౌరవ సభ్యులకు, వాకౌట్ చేసి బయటకు వెళ్లిన సభ్యులకు, అదే విధంగా రాష్ట్ర ప్రజానీకానికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా మరో విషయమేమిటంటే, ఇది ఆర్డినెన్స్ ఉండి నడుస్తున్నటువంటిదే, సభ అజమాయిషీలో ఉన్నటి కాబట్టి, సభ దృష్టికి ఇది రాకపోతే మళ్లీ ఆర్డినెన్స్ ఇవ్వాల్సిన పరిస్థితి ఉంది. అంతే గాకుండా మరోసారి కోర్టు నుండి స్టే వచ్చే వరకు ఆగాల్సిన పరిస్థితి ఉంది. కాబట్టి ఏదైనా సరే రాజ్యాంగపరంగా ఈ బిల్లు రావాల్సినటువంటి పరిస్థితి ఉండి కాబట్టే వచ్చిందని నేను తెలియజేసుకుంటున్నాను. మళ్లీ ఆర్డినెన్స్ ఇవ్వాల్సినటువంటి ఆగత్యం లేకుండా ఉండేందుకు మాత్రమే దీన్ని కంటిన్యూ చేస్తున్న విషయాన్ని సభ్యులు గమనించాలి. కానీ సభ్యుల యొక్క ఉద్దేశమేమిటంటే, కావాలనే మేము స్థానిక సంస్థలకు ఎన్నికలను నిర్వహించడం లేద ని, ఆ విధంగా ప్రజల దగ్గర మమ్మల్ని ఇరుకునపెట్టి, ప్రజలకు ఆ విధంగా తెలియజేద్దామనేటటువంటి ప్రయత్నం చేస్తున్నారని నేను భావిస్తున్నాను. అంతకంటే ఎక్కువఏమి లేదని కూడా నేను, మీ ద్వారా గౌరవ సభ్యులకు, సభ ద్వారా ప్రజలకు కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. అందుకే ఈ బిల్లును ఆమోదించవలసిందిగా గౌరవ సభ్యులకు మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

MR. DEPUTY SPEAKER: The Minister for Panchayat Raj will move the motion for taking into consideration of "The Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2011" .

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, "ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ (సవరణ) బిల్లు, 2011" ను పరిశీలనలోకి తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is –

"That the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2011 be taken into consideration."

( Pause )

The Motion was adopted and the Bill was considered.

**Clauses 2, 3 and Clause 1, Enacting Formula and Long Title.**

MR. DEPUTY SPEAKER: There are no amendments to Clauses 2, 3, Clause 1 Enacting Formula and Long Title.

The question is that –

"Clauses 2, 3, Clause 1 Enacting Formula and Long Title do stand part of the Bill."

( Pause)

The Motion was adopted and Clauses 2, 3, clause 1 Enacting Formula and Long Title were added to the Bill.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER: Motion Moved.
The question is –

"That the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2011 be passed."

(Pause)

The Motion was adopted and the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2011 was passed.

MR. DEPUTY SPEAKER: Now the House is adjourned to meet again at 9-00 a.m. tomorrow.

(Then at 8-10 p.m. the House was adjourned to meet again at 9-00 a.m. on 4th December, 2011.)